NEET - 2025
తెలుగురాష్ట్రాల్లో బెస్ట్ ర్యాంక్ నారాయణదే !
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
నిజామాబాద్
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
15-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 134 పేజీలు: 10+4 వెల: 8.00

NEET - 2025
అన్ని కేటగిరీలలో
10 లోపు 8 ర్యాంకులు
100 లోపు 64 ర్యాంకులు
1000 లోపు 229 ర్యాంకులు
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

46 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE
NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

## OPEN CATEGORY లో క్లాస్ రూమ్ ప్రోగ్రామ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో
## బెస్ట్ ర్యాంక్ నారాయణ కు మాత్రమే వచ్చింది
### ఏ ఇతర విద్యాసంస్థకి తెలుగు రాష్ట్రాల్లో ఈ ర్యాంక్ రాలేదు.



1st TELUGU STATES TOP RANK
BEST RANK
ALL INDIA OPEN CATEGORY 18th RANK
**K Jeevan Sai Kumar**
App.No: 250410773906
CLASSROOM STUDENT

AIR 1st RANK (GEN EWS) — **Kavish**, App.No: 250411147966, nPrep
AIR 2nd RANK (ST) — **Daksh Kumar**, App.No: 250410263563, Classroom Student
AIR 3rd RANK (ST) — **Pujari Hasini**, App.No: 250410476646, Classroom Student
AIR 3rd RANK (SC) — **Reddymall Sreeshanth**, App.No: 250410777199, Classroom Student
AIR 4th RANK — **Mrinal Kishore Jha**, Roll.No: 2313103182, nPrep
AIR 4th RANK — **Shaha Tejas Twinkle**, App.No: 250410552620, nPrep
AIR 7th RANK — **Keshav Mittal**, App.No: 250410409767, nPrep
AIR 10th RANK (SC) — **K Prajwal Singh Rathod**, App.No: 250410356967, nPrep

## All CATEGORY TOP RANKS

| Rank | Name | HT.No. |
|---|---|---|
| 12 | Aashi Singh | 250410681718 |
| 12 | Aditya Yadav | 250410000964 |
| 13 | M Venkata Srinivas | 250410800960 |
| 14 | Somya Sharma | 250410231562 |
| 17 | K Jeevan Sai Kumar | 250410773906 |
| 17 | Y Sameer Kumar | 250410462236 |
| 18 | B Maulik Khimji Bhai | 250410161706 |
| 19 | M Hansika Reddy | 250410813599 |
| 19 | Rupayan Pal | 250410013768 |
| 26 | Muskan Anand | 250411010560 |
| 27 | M Akhil Balaji Naik | 250410106468 |
| 31 | Manish H | 250410015065 |
| 35 | M Sesha Sai Charan | 250410000481 |
| 37 | Devashish Sharma | 250410192367 |
| 37 | Naveen mittal | 250410001085 |
| 38 | Kavin S E | 250411175470 |
| 39 | Banoth Vamshi | 250411211604 |
| 42 | T Keerthi Chawla | 250410585633 |
| 44 | Dasi Hema Sagarika | 250410435870 |
| 44 | D Kushal Sai | 250411146620 |
| 44 | Krisshank B Awaradi | 250410010799 |
| 45 | Desina Surya Charan | 250410399051 |
| 46 | Yarasi Krishna Praneeth | 250411115708 |
| 47 | Rijul jain | 250410000090 |
| 48 | Devyansh Arora | 250410034438 |
| 53 | Yashashwi Kumar | 250410007959 |
| 55 | Armaan Bery | 250410305725 |
| 57 | Diganth S | 250410003482 |
| 62 | J P Abhiinava | 250411068998 |
| 62 | Raghav Goyal | 250410002512 |
| 66 | Bidisha Majee | 250410081097 |
| 71 | Bhukya Kulas Naik | 250410497299 |
| 73 | V Sowbaranika | 250410174150 |
| 73 | Darshan Mule | 250410008978 |
| 85 | Jatin Kumar | 250410003431 |
| 93 | Siddh Vimalbhai Vora | 250410230256 |

ప్రతి ముగ్గురు నారాయణ విద్యార్థులలో
**ఒక విద్యార్థికి మెడికల్ సీట్**

## ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 100 లోపు 22 ర్యాంకులు

All Cat. 8 Students in Top 10
All Cat. 64 Students in Top 100
All Cat. 229 Students in Top 1000

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

# TOP RANKS IN ALL CAT.

| Rank | Name | Appl. No. |
|---|---|---|
| 112 | MUSKAN ANAND | 250411010560 |
| 114 | KVISHWAK AGARWAL | 250411487853 |
| 116 | DEEPIKA T M | 250411200081 |
| 124 | CHITTANOOR Y | 250410596732 |
| 126 | DASARI SRI SAI P | 250410051488 |
| 147 | R SREESHANTH | 250410777199 |
| 151 | SANSKAR SHARMA | 250410080886 |
| 160 | KATARIYA SAGAR | 250411435232 |
| 161 | KAVIN S E | 250411175470 |
| 163 | ADITYA CHAUDHARY | 250410011241 |
| 166 | BORELLI SUJITH | 250411043806 |
| 171 | HARSHIT GINOTRA | 250410492183 |
| 172 | YV VARAPRASAD | 250410382944 |
| 184 | KRISSHANK B A | 250410010799 |
| 190 | V R MATHURITHA | 250410175253 |
| 193 | ADITYA KUMAR | 250410601966 |
| 196 | ADITYA V PARMAR | 250410002804 |
| 196 | V SINDHUSRI | 250410079578 |
| 212 | HEET KUNDARIYA | 250410170682 |
| 212 | M MANVITHA REDDY | 250411304104 |
| 220 | Daksh Kumar | 250410263563 |
| 224 | RAAGHAVI BYALAL | 250410309285 |
| 231 | J P ABHIINAVA | 250411068998 |
| 237 | SIDHARTH JARUPLA | 250410809255 |
| 253 | POGULA SRIRAM | 250410171769 |
| 256 | HARISHRAJ D V | 250410005477 |
| 263 | K PRAJWAL SINGH | 250410356967 |
| 282 | ANVESHA | 250411045314 |
| 299 | PRISHA ARORA | 250411659433 |
| 301 | SABAVAT RAMU NAIK | 250410815256 |
| 320 | KEDARI GANESH | 250410737643 |
| 320 | NIRANJAN G H | 250410844974 |
| 320 | SHASHWAT MOHAN B | 250410836215 |
| 321 | SUPREETH S | 250410822890 |
| 323 | N YOGESH KARTHIK | 250410237224 |
| 327 | JATIN KUMAR | 250410003431 |
| 331 | Dishita | 250410587781 |
| 332 | RISHIK MADAN JAI | 250410001721 |
| 335 | PAGIDALA DEEPIKA | 250410200308 |
| 337 | MANDAVA JAI SIMHA | 250410265072 |
| 343 | M HANSIKA REDDY | 250410813599 |
| 344 | BHUMI SINHA | 250410829059 |
| 344 | DESHGAURAV YADAV | 250410266896 |
| 346 | RUCHITHA B S | 250410023361 |
| 350 | KAJAL DHAKARIYA | 250410287308 |
| 352 | VEMPATI LAKSHITA | 250410067812 |
| 353 | B PRASANDEEP | 250410172445 |
| 365 | NAVNEET V | 250410065265 |
| 367 | P ROHITHA REDDY | 250410331459 |
| 374 | TARPIT SHAH | 250410228799 |
| 377 | PUJARI HASINI | 250410476646 |
| 379 | ANKITA KABIRAJ | 250410585664 |
| 379 | D AKSHAY KEERTHAN | 250411055503 |
| 395 | MOODU PAVANI | 250410108100 |
| 401 | CHILAMKURI NITYA SRI | 250410101459 |
| 405 | ADYASHA ANURADHA J | 250410552241 |
| 412 | KOLLURU SRI LAKSHMI | 250411047476 |
| 413 | KARNIK KAKADIA | 250410225643 |
| 419 | V GURU PARDHIV | 250410069343 |
| 425 | HIMNISH BABARIYA | 250410970205 |
| 430 | TVSS AKSHAY KUMAR | 250411150530 |
| 431 | R GOVARDHAN | 250410303415 |
| 435 | YUVRAJ GHAI | 250410306777 |
| 447 | ANISH KHANDELWAL | 250410109642 |
| 458 | SANJHANA J KUMAR | 250410020136 |
| 459 | JAYASRI A S | 250410176371 |
| 480 | JEEVAN RAJ G | 250410025855 |
| 484 | MEKALA RENUKA | 250410045458 |
| 486 | J M RUTHVIK | 250411336062 |
| 502 | K TRIDAL VARDHAN | 250410485484 |
| 515 | BULA NAIMESHA | 250410789137 |
| 515 | M VENKATA SRINIVAS | 250410800960 |
| 517 | S SHANMUGHA | 250410000922 |
| 520 | M GERARD JOSEPH | 250411600772 |
| 532 | TERLI VISHWAK | 250411113497 |
| 534 | D NITHIN KUMAR | 250410177978 |
| 536 | K SRIRAM YADAV | 250410754927 |
| 546 | S VAISHNAV KUMAR | 250410089403 |
| 562 | M SESHA SAI CHARAN | 250410000481 |
| 563 | P LALIT SHRIHAS | 250410136773 |
| 585 | G SRUTHI HASINI | 250410300425 |
| 605 | KAKARALA NIKITA | 250411177058 |
| 607 | DHRUTI BHADUKIYA | 250410110196 |
| 609 | BOYAPATI DURGA Y | 250410071416 |
| 628 | MAYANK SAHU | 250410068044 |
| 632 | BATHULA MOUNIKA | 250410518647 |
| 638 | BK AKSHITHA | 250410576714 |
| 645 | VARSHITH H | 250410893266 |
| 646 | N YASHASWINI | 250411046815 |
| 646 | T NIKHILA | 250410428518 |
| 649 | DEON JINS | 250410008751 |
| 657 | BHAVANASI ESHANTH | 250410510738 |
| 666 | A NIKHIL KUMAR REDDY | 250410624079 |
| 670 | JATIN | 250410000624 |
| 684 | SHAIK MOHAMMAD A | 250410203250 |
| 687 | SHIVAM | 250411076678 |
| 692 | D HANUMANTHU NAIK | 250411103959 |
| 698 | ADITI VIPULKUMAR P | 250410054436 |

Due to space constraints, only a few achievers are shown.




Scan QR For Admissions

# NARAYANA

## N-VAIDYA-2026
NEET LONG TERM BATCH

**ADMISSIONS OPEN**

ATTRACTIVE FEE CONCESSIONS FOR MERITORIOUS STUDENTS

### Programme's Features

- Special focus on the critical concepts of Physics & Chemistry.
- Multiple Conceptual Tests for improvement in numerical solving abilities in Physics & Chemistry.
- A thorough and effective academic follow up on the specific grey areas of every student.
- Special motivational classes as per students' requirement.
- Regular analysis and error rectification.

### Merit concessions based on NEET-2025 Marks

| MARKS in NEET-2025 | % OF CONCESSIONS IN TUITION FEE | MARKS in NEET-2025 | % OF CONCESSIONS IN TUITION FEE |
|---|---|---|---|
| › 370 | 90% | 330-339 | 40% |
| 360-369 | 75% | 320-329 | 30% |
| 350-359 | 60% | 300-319 | 20% |
| 340-349 | 50% | | |

## NEET LONG TERM BATCH STARTS FROM 18th JUNE 2025

Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams

### 2024 లాంగ్ టర్మ్ కోచింగ్ లో నారాయణ ని నమ్మారు. 2025 NEET లో నారాయణ తో గెలిచారు

| STUDENT NAME | NEET-2024 MARKS | NEET-2025 MARKS | INCREASED MARKS | STUDENT NAME | NEET-2024 MARKS | NEET-2025 MARKS | INCREASED MARKS |
|---|---|---|---|---|---|---|---|
| SAFA SAIF QURAISHI | 277 | 585 | + 308 | PAVAN KATTAMANCHI | 168 | 422 | + 254 |
| KOTHA KAMALA RAO | 242 | 562 | + 320 | AKANKSHYA SWAIN | 155 | 415 | + 260 |
| P V SAI JITHENDRA NAATH | 258 | 543 | + 285 | SREEJA EDURU | 206 | 414 | + 208 |
| MOKATI SRINADH | 143 | 474 | + 331 | GANTA BHOOMIKA | 158 | 407 | + 249 |
| ABHILASH CHILUVERU | 267 | 469 | + 202 | RAM KARAN SINGH | 199 | 403 | + 204 |
| K V M SRI HARSHA | 183 | 461 | + 278 | KONDRATHI ARUNTEJ | 170 | 400 | + 230 |
| S NANDINI | 146 | 433 | + 287 | SIRISHA SANAPATHI | 133 | 399 | + 266 |
| GADDAM CHARAN TEJA | 122 | 431 | + 309 | WALTHATI PAWANKUMAR | 172 | 379 | + 207 |
| RENUKA MADIKI | 221 | 430 | + 209 | MARRI HIMABINDU | 171 | 373 | + 202 |

NARAYANA® EDUCATIONAL INSTITUTIONS

NEET LONG TERM BRANCHES: DAY CO-ED BRANCHES • WARANGAL - Ph: 9912349697. • NIZAMABAD - Ph: 8179921758. • KARIMNAGAR - Ph: 8179881182. HYDERABAD • SR NAGAR - Ph: 8179880514, 9989689092. • TARNAKA - Ph: 9908017009. KPHB - Ph: 9912345077, 8523042369. • DILSUKHNAGAR - Ph: 9912396620, 9912344602. • NARAYANAGUDA - Ph: 9618260708.

HYDERABAD RESIDENTIAL BRANCHES BOYS: KOTHAPET - Ph: 8179880537, 9912261878 • BOYS: MADHAPUR - Ph: 9912341118, 9912342215 • BOYS: BACHUPALLY - Ph: 9912343354 • GIRLS: PATI - Ph: 9848359069, 9963193866. • GIRLS: BANDLAGUDA - Ph: 9912343880, 9912347315. • GIRLS: BACHUPALLY - Ph: 8179946382, 7794810008. • GIRLS: MADHAPUR - Ph: 8801945584.

Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

Sri Chaitanya NEET 2025లో
ఆలిండియా ఆల్ కేటగిరీలో 100 లోపు 57 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్
: fb.com/vaartha Digital

Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH 2026
ADMISSIONS OPEN

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
15-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 134 పేజీలు: 10+4 వెల: 8.00


## NEET ను గెలవడం అనివార్యంగా మార్చే శ్రీచైతన్య శిక్షణ

ఫిజిక్స్, కెమిస్ట్రీని మేధస్సుతో ఎదుర్కొనేలా చేసే శిక్షణతో NEET 2025 లో
క్లాస్ రూమ్ కోచింగ్ ద్వారా మరో అద్భుత విజయాన్ని లిఖించిన శ్రీచైతన్య

Infinity Learn by Sri Chaitanya

ALL-INDIA 1 RANK
రాజస్థాన్ విద్యార్థి
CLASSROOM PROGRAMME
KAVISH
APPL.NO. 250411147966 (GEN-EWS)



ఆలిండియా టాప్ 11 లోపు 6 ర్యాంకులు

ఛండీఘడ్ విద్యార్థి — ALL-INDIA 5 RANK — CLASSROOM PROGRAMME — DIVYA — APPL. NO. 250410401431 (ST)
పంజాబ్ విద్యార్థి — ALL-INDIA 6 RANK — CLASSROOM PROGRAMME — MD SAMEER — APPL. NO. 250410822821 (OBC)
విజయవాడ విద్యార్థి — ALL-INDIA 8 RANK — CLASSROOM PROGRAMME — B DHEERAJ KUMAR — APPL. NO. 250410546302 (ST)
హైదరాబాద్ విద్యార్థి — ALL-INDIA 10 RANK — CLASSROOM PROGRAMME — MANGARI VARUN — APPL. NO. 250410102078 (OBC)
హైదరాబాద్ విద్యార్థి — ALL-INDIA 11 RANK — CLASSROOM PROGRAMME — YANDRAPATI SHANMUKH — APPL. NO. 250410025239 (OBC)

తెలుగు రాష్ట్రాల నుండి
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100లోపు
అత్యధిక ర్యాంకులు సాధించినది శ్రీచైతన్య విద్యార్థులు అయినందుకు గర్వపడుతున్నాం

### ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 100 లోపు 19 ర్యాంకులు

| RANK | NAME | APPL. NO. |
|---|---|---|
| 12 | AASHI SINGH | 250410681718 |
| 15 | M SINGH RAJPUROHITH | 250410788527 |
| 16 | R SINHA CHAUDHURI | 250410018626 |
| 20 | RUPAYAN PAL | 250410013768 |
| 33 | MOHAMMAD SAMEER | 250410822821 |
| 35 | KAVISH | 250411147966 |
| 37 | A SHANMUKHA NISHANTH | 250410046613 |
| 38 | TEJAS GHOTGALKAR | 250410005029 |
| 46 | MANGARI VARUN | 250410102078 |
| 48 | Y SHANMUKH | 250410025239 |
| 50 | ABHINEET NAGARAJ | 250410397164 |
| 60 | SNEHASIS DAS | 250410826940 |
| 63 | H VIJAYA RAJA K S | 250410262075 |
| 64 | PODILAPU AVINASH | 250410036374 |
| 78 | RAKESH A J | 250410146769 |
| 87 | RAGHAV | 250411402080 |
| 92 | T SIVA MANIDEEP | 250410682794 |
| 94 | SHAH TEJAS | 250410552620 |
| 100 | MUSKAN | 250410005688 |

ఆలిండియా ఓపెన్ కేటగిరి 100లోపు 19 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000లోపు 98 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరి 100లోపు 57 ర్యాంకులు

VAIDYAH-26
NEET LONGTERM PROGRAM
Admissions Open

WHILE OTHERS TEACH,
WE TRANSFORM ASPIRANTS INTO TOPPERS

Sri Chaitanya's revolutionary VAIDYAH Program for NEET Long-Term aspirants has delivered unmatched success in NEET. With a focused curriculum, expert mentorship and rigorous training, 2 out of every 3 students have achieved their dream of entering top medical colleges!

- Personalized guidance by senior faculty
- Daily practice & intensive revision
- Stress-free, student-friendly learning environment
- Proven track record of top ranks and high selection ratio

Merit concessions based on NEET-2025 Marks in Telangana

| Marks range | Concession |
|---|---|
| >370 | 90% |
| 360 to 369 | 75% |
| 350 to 359 | 60% |
| 340 to 349 | 50% |
| 330 to 339 | 40% |
| 320 to 329 | 30% |
| 300 to 319 | 20% |

Note: above concessions are applicable upto 20th June 2025

HYDERABAD: DILSUKHNAGAR ZONE: BOYS RESIDENTIAL: HERITAGE BUILDING A/C: 9177529351 | PANANIYA SEMI A/C: 8247845513 | GIRLS RESIDENTIAL: BANDLAGUDA A/C: 8247008202 | LB NAGAR SEMI A/C: 9177034563 | DSNR DAYS ZONAL: 9100114830 | NARAYANAGUDA NEW LTC CAMPUS: 9154137370 | KUKATPALLY ZONE: BOYS RESIDENTIAL: AGASTYA SRI BHAVAN-3 A/C: 9100984961 | AGASTYA SRI BHAVAN-2 SEMI A/C: 9949436457 | VYAS BHAVAN MALLAMPET: 9963964188 | GIRLS RESIDENTIAL: SAI SOUDHAM-2 A/C: 9177507382 | LAND MARK NON-A/C: 9701640765 | VIDHATHRI BHAVAN SEMI A/C: 8977002958, KPHB RAMAN BHAVAN: 9676990309 | KUKATPALLY DAY SCHOLAR: 9177111845 | MADINAGUDA: 9177016306 | SR NAGAR: AKSARA BHAVAN: 8099287694

శ్రీచైతన్య విద్యాసంస్థలు
Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net
Scan the QR code for Registration

Sri Chaitanya ACADEMY
India's Most Trusted
Result-Oriented Coaching Center!
ADMISSIONS OPEN
NEET & IIT-JEE
1 & 2 Years Courses
GUKESH DOMMARAJU
World Chess Champion



HYDERABAD: KUKATPALLY - 91778 67087 | KONDAPUR - 95151 11428 | SUCHITRA - 70931 27444 | TRIMULGHERRY - 91774 44837 | DILSUKHNAGAR - 91774 44326 | HIMAYATHNAGAR - 91774 44341 | AMEERPET - 95151 11054 | SHAIKPET - 91774 44350

Know Your Place Among Crores of Students
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...
India's largest scholarship amount
Get UPTO 100% SCHOLARSHIP*
- NASA Trips
- Gadgets
- Cash Prizes

FOR GRADES 7-12
SCORE 2025
INDIA'S LARGEST SCHOLARSHIP EXAM

For students of classes 3 to 11 (CBSE & STATE)
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
Sri Chaitanya Educational Institutions
Infinity Learn
Exam Dates » 28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025
రిజిస్ట్రేషన్లు జరుగుచున్నవి
Scan the QR code for Registration

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలన కొనసాగుతోంది. ఉమ్మడిరాష్ట్రంతో పాటు విభిజనతరువాత కూడా ఇప్పటివరకు ఒకే పార్టీఅధికారంలోఉండేది. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన, బిజెపిలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. దీనితో గతంలో మాదిరిగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకునేఅవకాశాలుచాలా వరకు తగ్గుముఖం పట్టాయి. మంత్రిమండలి కూర్పు నుంచి కార్పొరేషన్ చైర్మన్ పదవుల నియామకాల వరకు అన్నీ అంశాల్లో తూకం వేసి అందరికీ సమన్యాయం చేయాల్సి వస్తోంది. అదేవిధంగా సంక్షేమ పథకాలవిషయంలో కూడా సమతుల్యత పాటించాల్సిన పరిస్థితి ఉంది. అయితే రాజకీయాల్లో సీనియర్‌గా ఉన్న చంద్రబాబునాయుడు అన్ని పార్టీలతో, వర్గాలతో సమన్వయం చేసుకుంటూ వివాదాలు తలెత్తకుండా ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా అధికారుల బదిలీల కసరత్తు విషయంలో అనేక అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తోంది. పార్టీలపరంగాఆలోచిస్తే తెలుగుదేశం పార్టీ కేడర్ కొంత అసంతృప్తితో ఉన్నారు. కొన్ని నియోజకవర్గాల్లోతెలుగుదేశం పార్టీ విజయం సాధించినా అక్కడ ఆ పార్టీ నేతలకు తగిన ప్రాధాన్యత ఉండటం లేదు. అదేవిధంగా జనసేన అభ్యర్థులు విజయం సాధించిన నియోజకవర్గాల్లో తెలుగుదేశంపార్టీ కేడర్‌కు,తెలుగుదేశం పార్టీ ఆధీనంలో ఉన్న నియోజకవర్గాల్లో జనసేక కేడర్‌కు న్యాయం జరగడం లేదన్న ఆరోపణలున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో ద్వితీయస్థాయినేతలుపార్టీల అధిష్టానం దృష్టికి తీసు కురావడం జరిగింది. కొన్నిసందర్భాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆనాలోచితంగా చేసిన కొన్ని ప్రకటనలు పార్టీని ఇబ్బందులకు గురిచేశాయి. ముఖ్యంగా బియ్యం అక్రమ రవాణా విషయంలో పవన్ చేసిన వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీకి ఇబ్బందిగా మారాయి. హోంశాఖ విషయంలో ఆయనచేసిన ప్రకటనలు కొంత గందరగోళానికి దారితీశాయి. చంద్రబాబు చాక చక్యంగా సమస్యలు జటిలం కాకుండా చూస్తున్నారు.

# అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్

**ఎం. రఘునాథ**

చంద్రబాబు సారథ్యంలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే అభివృద్ధి సంక్షేమంకు పెద్దపీట వేసింది. గత ఐదేళ్లలో జరిగిన వైసీపీ పాలనను ఎండగట్టి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా కదులుతున్నారు. ఇప్పటికీ కొన్ని హామీలను ఆచరణలో పెట్టగా మిగిలిన వాటిని త్వరలోనే అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారుల గుంతలను పూడ్చడంతో హామీలు అమలుకు శ్రీకారం చుట్టారు. సామాజిక పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నా క్యాంటీన్లు పురాతరించడం, ఉచిత ఇసుక, మెగా డీఎస్సీ తాజాగా తల్లికి వందనం హామీలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మందికి ప్రయోజనం చేకూరింది. గతంలో ఇసుక కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఉచిత ఇసుక ద్వారా ఎంతో ఉపశమనంలభించింది. వచ్చే ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు కూడా అమలు చేయనున్నారు. అడ్డంకులను అధిగమిస్తూనే హామీలు అమలు దిశగా కదులుతున్నారు. అమరావతి పోలవరం ప్రాజెక్టులను పట్టాలు ఎక్కించారు. రాయలసీమలో ఉద్యాన పంటలలో కోస్తాలో ఆక్వాకల్చర్ ఆయిల్ ఫార్మ్స్ అభివృద్ధి చేయడంతో పాటు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుచేయనున్నారు. అలాగే కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. జిందాల్ కంపెనీ వారు స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టమన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే కరువు ప్రాంతమైన రాయలసీమలో యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ ఏడాదిలో 9.5లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. వీటి ద్వారాదాదాపు 500000 కోట్లు విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. వీటి ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఉద్యోగాలురాబోతున్నాయి. ఇప్పటివరకు కుదిరిన అన్ని ప్రాజెక్టులు పూర్తి అయితే 8.50 లక్షలు మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 470 రకాల సేవలను అందిస్తున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు వికేంద్రీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు 1000 కోట్లతో దెబ్బ తిన్న పోలవరం డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 81వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు



సాగునీరు అందించనున్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. ఇటీవల జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా చేపట్టారు. గతంలో గవర్నమెంట్ ఆర్డర్ల ద్వారా అర్హత కలిగిన ఉపాధ్యాయులకు నష్టం జరిగేది. ఈసారి ఏ ఒక్కరికి గవర్నమెంట్ ఆర్డర్లు ద్వారా బదిలీకి అవకాశం కల్పించలేదు. ఎస్జీటీ టీచర్లు కౌన్సిలింగ్‌లో కూడా ఉపాధ్యాయులు సంఘాలు డిమాండ్ మేరకు మాన్యువల్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. మంత్రి నారాలోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండటం వల్లే ఉపాధ్యాయుల బదిలీలలో న్యాయం జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తంఅవుతుంది.

విద్యారంగంలో విప్లమాత్మక మార్పులతో శ్రీకారం చుట్టారు. గడిచిన ప్రభుత్వ హయాంలో పలుమార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారుల నడ్డి విరిచారు. ముఖ్యంగా ట్రూ అప్ చార్జీలతో పాటు విద్యుత్‌శాఖ అధికారులకు అర్థంకాని రీతిలో రకరకాల చార్జీల పేరుతో పెద్ద ఎత్తున బిల్లులు వేశారు.దీంతో గతంలో వినియోగదారులు ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబం వారు విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడ్డారు. కరెంటు చార్జీల షాపుతో రాష్ట్రంలో కొన్ని పరిశ్రమలే మూతపడ్డాయి. ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యుత్ ఛార్జీలను క్రమబద్ధీకరించడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు. తాము అధికారంలో ఉన్నన్ని రోజులు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ముఖ్యమంత్రి ప్రకటించడంతో అటు పారిశ్రామిక నేతలుగృహ వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టారు మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైబడి ఉపాధ్యాయులు ఉద్యోగాలు భర్తీ చేశారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పులను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఎలాంటి అవినీతి అక్రమాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిలబెట్టారు. 11 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమకు అభివృద్ధికి ఇచ్చింది. రాష్ట్రంలో చింతలపూడి వద్ద ఉన్న బొగ్గు నిల్వలను తవ్వకుండానే గ్యాస్ వెలికి తీసే ప్రయత్నం చేయమన్నారు. విశాఖలో మెట్రో ప్రాజెక్టులు పర్యాటక రంగం అభివృద్ధి చేయనున్నారు గతంలో ఇంటింటికి రేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. ప్రస్తుతం చౌక దుకాణాల ద్వారా బియ్యం ఇతర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టారు. మహిళలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. అంతేకాక గత ప్రభుత్వహయాంలో జరిగిన భూ కుంభకోణాలను వెలికి తీసి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపుతుంది. ఇప్పటికే కొంతమంది అవినీతి కబ్జాదారులు జైలులో ఉన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఉద్యోగుల జీతాలు క్రమబద్ధీకరించడంతోపాటు వారికి రావలసిన బకాయిలు కూడా విడతల వారీగా చెల్లిస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న టిటిడిలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా అన్యమత ప్రచారానికి అడ్డుకట్ట వేయడంతో పాటు భక్తులకు ఇచ్చే ప్రసాదాలలో నాణ్యత పెంచారు. భక్తులకు ఇచ్చే లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడుతున్నారని సీఎం ప్రకటించడంతో వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే ఈ వ్యవహారంపై వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.రాష్ట్రంలో రహదారులను విస్తరింపచేయనున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి అమరావతికి రోడ్లను అనుసంధాన పనులకు శ్రీకారం చుట్టారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుతోపాటు మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి ప్రజల నమ్మకాన్ని వమ్ము కాకుండా చూసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా రాయలసీమను హైటెక్ పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దనున్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడ ఓర్వకల్లులో డ్రోన్స్ తయారీ కేంద్రం హైటెక్ పరిశ్రమలు లేపాక్షి ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఇదేకాక స్పేర్స్ సిటీ, డ్రోన్ సిటీలకు ఏర్పాటు చేస్తే ఆటో మొబైల్ రంగం అభివృద్ధి చెందుతుంది కూటమి నేతలంతా ఒకే మాటగా ముందుకు వెళుతున్నారు. ●

గుజరాత్

ఆకాశ వీధిలో హాయిగా ఎగిరేవు.. దేశ దేశాలన్ని తిరిగి చూసేవు.. కళాఖండమైన మల్లీశ్వరి చిత్రంలోని ఈ పాట వింటుంటే నిజంగానే చాలా హాయిగా ఉంటుంది విమానంలో ఆకాశ వీధిలో ఎగురుతున్నట్లుగానే. ఆకాశయానం ఎంతో ఆహ్లాదకరమైనదే.. అదే సమయంలో ఎంతో ప్రమాదకరమైనది కూడా. గతగురువారం ( 12, జూన్ ) అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంవద్ద సంభవించిన దురదృష్టకర సంఘటన తలచుకొంటేనే ఒళ్లు జలదరిస్తుంది ఎవరికైనా. అంతటి భయానక దృశ్యం అది. ఆ దారుణం ఎలా జరిగింది? అందరిలోను ఇదే అంతుపట్టని మథనం. ఎవరికి తోచింది వారు చెబుతూనే ఉంటారు. ఎవరి అవగాహన మేరకు వారు విశ్లేషిస్తూ ఉంటారు. కానీ ఎంతజాగ్రత్తగా పరిశీలించినా ఆ ఘటనలో అర్థం కాని విషయం ఒకటి ఉంది. ఎయిరిండియా బోయింగ్ విమానం ర్యాంప్ నుంచి రన్ వే పైకి వచ్చి టేకాఫ్ అయ్యే దాకా ఎలాంటి 'లోపం' లేదు. అయ్యాక విమా నమే లేదు. అంటే ఆ కొద్ది సెకన్ల టైంలో ఏం జరిగిందన్నదే చిదంబర రహస్యం. టేకాఫ్‌దశలో అవసరమైన స్పీడ్‌ను విమానం అందుకోలేకపోయిందనీ, అందుకే పైకి వెళ్లకుండా కిందకు పడిపోయిందనీ, ఏ దశలోనూ ఈలోపాన్ని ఏ నిపుణులూ గుర్తించలేకపోయారనీ అంటున్నారు. ఇది బాహ్యంగా కనిపించే కారణం. ఏ విమానానికైనా టేకాఫ్ దశ చాలా కీలకం. ఆ దశలో ఏ లోపం ఏర్పడకపోతే గమ్యస్థానానికి చేరడంలో పెద్ద ఇబ్బందులేవీ రావు. విమానంలో సుశిక్షితులైన ఇద్దరు పైలట్లు ఉన్నారు, లండన్ దాకా వెళ్లాలి గనుక ఇంధనం కూడా నిండుగానేఉంది. విమానం బయల్దేరే ముందుగాని, బయల్దేరిన తర్వాత గాని ఎలాంటి ' టెక్నికల్ స్నాగ్'ఎవరూ గుర్తించలేదు. అటువంటప్పుడు అది మరికొన్నిక్షణాలలో కూలిపోతుందని ఎవరనుకుంటారు? ఒకరోజు ముందు అదే విమానం ప్యారిస్ నుంచి ఢిల్లీ వచ్చింది. అప్పుడు దానిలో ఎటువంటి సాంకేతిక లోపం కనిపించలేదు. వివిధ దశలలో క్షుణ్ణంగా తనిఖీలు జరిపిన తర్వాతే ఏ విమానంలోనికైనా ప్రయాణికులను అనుమతిస్తారు. ప్రమాదానికి గురైన 'బోయింగ్ 7878 డ్రీమ్ లైనర్' కూడా

# ఆకాశ వీధిలో..

**ఎ.వి.వి ప్రసాద్**

ఆ రోజున యధాప్రకారం అన్ని పరీక్షల్లో పాస్ అయిన తర్వాతనే రన్ వే పైకి వచ్చింది. కానీ టేకాఫ్ దశలో '34 సెకండ్ల' లోపునే విమానం కిందకు పడిపోయింది. ప్రమా దం వెనుక ఆ 34 సెకండ్లే అతికీలకం. ఆ దశలోవిమానంలోని రెండు ఇంజిన్లలో ఏర్పడిన 'ఎమర్జెన్సీ' ఏమిటన్నదే అర్థంకాని విషయం.241 మంది బూడిదైపోయారు. కనీసం గుర్తులు కూడా చాలా మందికి మిగలలేదు. ఏ అదృష్టం వల్లనో ఒక్క ప్రయాణికుడు మాత్రం బతికి బట్టకట్టాడు. వైమానిక చరిత్రలోనేఅత్యంత ఘోర ప్రమాదం ఇది. విమానం కిందకు పడిపోయినప్పుడు ఆ సమీపంలోనే ఉన్న మెడికల్ హాస్టల్ భవనాన్ని ఢీ కొనడంతో అక్కడిక్కడ 20 మంది మెడికోలు,



కూలిపోయిన విమానం

తర్వాత గాయాలతో మరో 13మంది మరణించారు.ఇది మరింత దురదృష్టకరమైన విషయం. ఆ విమానంతో గాని, దాని లోపాలతో గాని ఏ సంబంధంలేకపోయినా ఆ విద్యార్థులంతా బలైపోయారు. సాధారణంగా విమానమంటేనే చాలా మంది విఐపిలు ప్రయా ణించే సాధనం గనుక ప్రతి సందర్భంలోనూ అటు వంటి కీలకవ్యక్తులు విమానాల్లో కనిపిస్తూనే ఉంటారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు, సినీనటులు, పారిశ్రామిక వేత్తలు తరచుగా విమానాల్లోను, ప్రత్యేక విమానాల్లోను హెలికాప్ట ర్లలోను ప్రయాణిస్తూనే ఉంటారు. అలా నిన్నటి బోయింగ్ ఎక్కిబలైపోయిన ముఖ్యుల్లోగుజరాత్ మాజీ ముఖ్యమంత్రివిజయ్ రూపానీ ఒకరు. లండన్‌లో ఉన్న తమకుటుంబ సభ్యుల దగ్గరకు వెళ్లడానికి ఆ విమానం ఎక్కి, కొద్ది క్షణాల్లోనే దానికి బలైపోయారు. విమాన ప్రమాదమ నేది ఏ దశలోను ఎవరూ ఊహించని విధంగానే జరుగుతుంది గనుక ఎంతో జాగ్రత్తగా, శ్రద్ధగా తనిఖీలు జరుపుతారు. అయినా జరిగిందంటే అనూహ్యమైన లోపమేదో తలెత్తి ఉంటుందను కోవాలి. అది ఏమిటన్నదే తదుపరి పరిశోధనలో తేలవలసి ఉంది. బ్లాక్ బాక్స్ దొరికింది గనుక, కాక్ పిట్ డేటా లభ్యమవుతుంది గనుక లోపమేమిటో బయటపడుతుందనే అనుకోవాలి. మన దేశంలో జరిగిన వివిధ ఆకాశ యాన ప్రమాదాల్లో ఇంతకు ముందు ఎందరో నేతలు, అతి ముఖ్య వ్యక్తులు అలాగే బలైపోయారు.వారు ప్రయాణించిన విమానాలు, హెలికాప్టర్లు అలా ఎందుకు పతనమయ్యాయో కారణాలు ఇప్పటికీ తెలియకుండానే ఉన్నాయి. 1980లో జరిగిన సంజయ్ గాంధీ మరణ ఉదంతం అటువంటిదే. నిజానికి అది చాలా చిన్న విమానమే. అంతకు ముందు అప్పటి కేంద్ర మంత్రి మోహన్ కుమారమంగళం 1973లో ఢిల్లీ సమీపంలోనే జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు. 2009లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అప్పటి ఉమ్మడి ఎపి సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అత్యంత విషాదకరంగా కన్నుమూశారు. దానికి ముందు 2002లో అప్పటి లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి మరణం కూడా అటువంటిదే. కాంగ్రెస్ నేత మాధవరావు సింధియా, అరుణాచల్ సిఎం దోర్జీ ఖండూ, హర్యానా మంత్రి ఒపి జిందాల్ వంటి పలువురు ముఖ్య వ్యక్తులు అటువంటి విమాన ప్రమాదాల్లో మరణించిన వారే. ఎన్నో సంవత్సరాలు గడిచినా వారి ప్రమాదాలకు గల కారణాలేమిటో ఇప్పటికీ స్పష్టంగాతెలియదు. ప్రమాదం జరిగిన కొద్ది రోజుల తర్వాత బ్లాక్‌బాక్స్ వివరాలు కూడా బయటికి ఎవరూ చెప్పరు. మళ్లీ నిర్భయంగా విమానాలు ఎక్కుతూనే ఉంటారు, ఎక్కడో ఒకచోట ఏదో ఒకటి జరగ్గానే మళ్లీ గగ్గోలు పెడుతూంటారు. వైఫల్యం వెనుక కారణం మాత్రం రహస్యం గానే మిగిలిపోతుంది. ఈ ప్రమాదాలను నివారించగలిగే పరిస్థితి రాదా? అనే ప్రశ్నకు ప్రభుత్వాల నుంచే సరైన సమాధానం లభించవలసి ఉంది. ●

ఇరాన్

దశాబ్దాలనాటి శత్రుత్వం ఒక్కసారిగా పెల్లుబికింది. ఎప్పటికైనా శత్రుదేశం నుంచి ముప్పు తప్పదనుకున్నదో ఏమో కాని తన చిరకాల మిత్రుడి వెన్నుదన్నుతో ఇజ్రాయిల్ ఇరాన్‌పై విరుచుకుపడింది. అణ్వాయుధాలను తయారు చేస్తోందని గడచిన నాలుగున్నర దశాబ్దాలుగా ఆరోపిస్తూ వస్తున్న ఇజ్రాయెల్ తన శత్రుదేశం ఇరాన్‌పై ఒక్కసారిగా వైమానిక దాడులు చేసింది. 200కి పైగా యుద్ధవిమానాలతో టార్గెట్లను ఛేదించడంతోపాటు అణుతయారీ స్థావరాలు, యురేనియం శుద్ధికేంద్రాలు అన్నింటినీ ధ్వంసం చేసింది. దాడులు ఇలాగే కొనసాగుతాయని, అణ్వాయుధ తయారీ నుంచి విరమించుకోవాలని అమెరికా చెపుతున్నట్లు దౌత్యఒప్పందానికి రాకుంటే భవిష్యత్తులో ప్రపంచ చిత్రపటంలో ఇరాన్ దేశమే కనిపించకుండా చేస్తామని అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్‌లు రెండూ కూడా హెచ్చరిస్తున్నాయి. విస్తీర్ణంలో కానీ, సాయుధ బలగాలపరంగా ఇరాన్ పెద్దదే అయినా వైమానిక రంగంలో ఇజ్రాయెల్ ఆధిపత్యంతో ఉంది. జనాభా పరంగా ఇజ్రాయెల్‌ను ఒక చిన్న దేశంగానే భావించాలి. అయితే అమెరికా సాయంతో అత్యాధునిక వ్యవస్థలన్నింటినీ సమకూర్చుకుంది. నిన్న మొన్నటి వరకూ పాలస్తీనా, గాజాలపై దాడులు చేయడం లెబనాన్, సిరియా, ఈజిప్టు, యెమెన్ దేశాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ఇప్పుడు దశాబ్దాలుగా చేస్తున్న అణు ఆరోపణలను కార్యరూపంలోకి తెచ్చింది. ఇదంతా కూడా రెండో సారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ ఆశీస్సులతోనే జరుగుతున్నాయని ప్రపంచ దేశాలకు తెలియంది కాదు. ఇజ్రాయెల్‌పై నేరుగా కాకపోయినా పరోక్ష యుద్ధం చేస్తూనే ఉన్న ఇరాన్‌కు ఒక్కసారిగా ఈ దాడులు నివ్వెరపోయేలా చేసాయి. అణుశాస్త్ర వేత్తలు, మిలిటరీ చీఫ్‌లు సాయుధ కమాండోల చీఫ్‌లు ఇలా ఒకరేమిటి సుమారు ఎనిమిదిమంది ప్రముఖుల వరకూ తాజా దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన గూఢచార సంస్థ మొస్సాద్ అంతం చేసింది. 200కిపైగా భవనాలు ధ్వంసం కావడంతో పాటు నేరుగా ఇరాన్ పెద్ద అయతుల్లా ఖమైనీ స్థావరం వద్దనే బాంబులు వేసి వణుకు పుట్టించింది. ఏతావాతా ఇరాన్‌ను ఏకాకిని చేసి దారికి

# పశ్చిమాసియాలో 'ఏకాకి' ఇరాన్ !

**గన్ని మోహన్**

తెచ్చుకోవాలన్న అమెరికా వ్యూహానికి ఇప్పుడు ఇజ్రాయెల్ దాడులు మద్దతిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. 1971 నుంచే ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందని ఇజ్రాయెల్ చేస్తున్న ఫిర్యాదులకు తోడు అంతర్జాతీయ అణు ఇంధన సొసైటీ కూడా ఇరాన్ వద్ద శుద్ధిచేసిన యురేనియం నిల్వలున్నాయని ప్రకటించడంతో ఇక రంగంలోకి అమెరికా దిగింది. ప్రత్యక్ష దాడులకు దిగకపోయినా ఇజ్రాయెల్‌ను వాడుకుంటూ ఇరాన్‌ను నిర్వీర్యంచేసే పరిస్థితిని తెచ్చింది. ఇదే జరిగితే ఇక పశ్చిమాసియా ప్రాంతంలో ఇరాన్ ఏకాకిగా మిగిలిపోయే పరిస్థితి తప్పదు.తాజాగా జరిగిన దాడులు టెహ్రాన్‌లోని మోనిరియాతోపాటు నతాంజ్‌లోని ప్రధాన



ఖొమైనీ

అణుశుద్ధి కేంద్రాల వద్ద జరిగింది. సుదీర్ఘకాలంగా ఇరాన్ సరిహద్దుల్లోకి మొత్తం యుద్ధసామగ్రి, సైనిక బలగాలు, వాయుసేన విమానాలను తరలిస్తూ వచ్చిన ఇజ్రాయెల్ సమయం కోసం కాచుకుని కూర్చుది. యుద్ధ విద్యలో ఆరితేరిన మొస్సాద్ ఒక్కసారిగా శుక్రవారం 200 విమానాలతో దాడులు చేసింది. ఇరాన్‌లోని 200కేంద్రాలు లక్ష్యంగా చేసుకుని దాడులుచేసింది. ఇరాన్‌సైనిక స్థావరాలు కూడా తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇప్పటికే ఆంక్షలతో తమ ఆయుధ సంపత్తిని ఆధునీకరించుకోలేకపోతున్న ఇరాన్ కేవలంరష్యా, చైనా వంటి దేశాలు అందిస్తున్న సహకారంతోనే నెట్టుకొస్తోంది. పదేళ్ల నాటి యుద్ధవిమానాలే ఉన్నాయి. అయితే డ్రోన్ల తయారీలో మాత్రం అందె వేసిన చేయిగా నిలిచిన ఇరాన్ తన శత్రుదేశంపైకి 100 డ్రోన్లతో దాడులు చేసి తాము కూడా సిద్ధమేఅన్న సంకేతాలు ఇచ్చింది.మొత్తంగా చూస్తే ఇరాన్‌పై దాడులు అమెరికా ఆశీస్సులు అండదండలతోనే జరిగాయన్నదినగ్నసత్యం. పైకి తమకు సంబంధంలేదని,అది రెండు దేశాల మధ్య నలుగుతున్న చిరకాల వైరం అని చెపుతున్న అమెరికా అణుఒప్పందానికి రావాలని మాత్రం పట్టుబట్టింది. లేని పక్షంలో ఇరాన్‌ను తుడిచిపెట్టేయడం ఖాయమన్న హెచ్చరికలుకూడా సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చేయడం చూస్తే ఇరాన్‌లో ఉన్న అణునిల్వలు, స్థావరాలను సమూలంగా నాశనం చేయాలన్న లక్ష్యం కనిపిస్తోంది. ఇరాన్‌కు దన్నుగా నిలిచిన హెజ్‌బొల్లా, హమాస్, హౌతీ,మిలీషియా వంటి సంస్థలు అయ్యోపాపం అన్నాయే కానీ ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేస్తామన్న ప్రకటనలు కూడా ఏమీ చేయలేదు. కారణం ఇటీవలి కాలంలో ఈ సంస్థలను నిర్వీర్యం చేయడంలో ఇజ్రాయెల్ సత్ఫలితాలు సాధించింది. అందువల్లనే ఇప్పుడు ఇరాన్ మిత్రదేశాలు కూడా అమెరికాను చూసి జంకుతున్నాయి. ఏది ఎలా ఉన్నా 8.8కోట్ల జనాభా ఉన్న ఇరాన్ విస్తీర్ణం పరంగా కూడా 16లక్షల చదరపు కిలోమీటర్లు ఉంది. అదే ఇజ్రాయెల్ మొత్తం జనాభా 90 లక్షలే. 22వేల చదరపు కిలోమీటరు వైశాల్యం పరంగా కూడా చిన్నదే ఇరాన్‌కంటే బలహీనంగా ఉన్నా మిత్రుని ఆశీస్సులతో అత్యాధునిక వ్యవస్థలను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఆరంభం అయిన అప్రకటిత యుద్ధంలో ఇరాన్‌కు మహా అయితే రష్యా ఒక్కటే కనిపిస్తోంది. గల్ఫ్‌దేశాల మిత్ర మండలి ఇప్పటివరకూ నోరుమెదపలేదు. ఇక రష్యా, సిరియాలతోపాటు ఇతర చిన్న దేశాలు మద్దతు ఉన్నా రంగంలోకి వచ్చే పరిస్థితిలేదు. కేవలం రష్యా పైనే ఇప్పుడు ఇరాన్ ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. అణ్వాయుధ ఒప్పందం తమ దేశ భద్రతకు భంగం కలుగకుండా చూసుకుంటూ ఇంధన తయారీకి మాత్రమేనని చెప్పగలిగితే ప్రస్తుతానికి ఇజ్రాయెల్‌ను కట్టడి చేసుకునే పరిస్థితిఉంటుంది.అలా కాకుంటే ఈ అణువిధ్వంసంతో ఇరాన్ పశ్చి మాసియాలో ఏకాకిగా మిగిలిపోయే ప్రమాదం సమీపిస్తోందని ఆ దేశ పాలకులు, అగ్రనేతలు గ్రహించాలి. ●

# పాకిస్థాన్‌కు తీవ్రవాద వ్యతిరేక కమిటీ నాయకత్వం ఎలా ఇస్తారు?

**యేచన్ చంద్ర శేఖర్**

ఒక పక్క 22 ఏప్రిల్ 2025న కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది అమాయక పర్యాటకుల ప్రాణాలను పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న నేపథ్యంలో ఆ దేశం తీవ్రవాదులకు వెన్నుదన్నుగా నిలుస్తూ ఏ విధంగా తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదో ప్రపంచానికి తెలియచెప్పేందుకు భారతదేశం తీవ్రంగా కృషిచేస్తున్న సమయంలో, పాకిస్థాన్ ఏకంగా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యుఎన్‌ఎస్‌సి) ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌కు వైస్ చైర్‌పర్సన్‌గా ఎంపికైంది. గయానా, రష్యాలు కూడా ఈ కమిటీకి వైస్‌చైర్‌పర్సన్‌లుగా వ్యవహరిస్తాయి. దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ శిక్షణనిచ్చి, సహాయం అందించిందని భారతదేశం పేర్కొంది. కాగా, పాకిస్థాన్ అధ్యక్షత వహించనున్న 1988ఆంక్షల కమిటీ, 31 డిసెంబర్ 2025 వరకు తాలిబాన్‌లపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆంక్షలను పర్యవేక్షిస్తుంది. అయితే, ప్రస్తుత సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం ఆధారంగా భద్రతా మండలి ఈ నియామకాలను చేస్తుంది. 1988 ఆంక్షల కమిటీ ఉగ్రవాద నిరోధక కమిటీ రెండూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అనుబంధ సంస్థలు. భద్రతా మండలిలోని శాశ్వత శాశ్వతేతర సభ్యులు వార్షిక ప్రాతిపదికన సభ్యులుగా ఎంపికకాబడే క్రమంలో పాకిస్థాన్ జనవరి 1, 2025 నుండి డిసెంబర్ 31, 2026 వరకు ఐకాస భద్రతా మండలిలో శాశ్వతేతర స్థానానికి ఎన్నికైంది. పాకిస్థాన్ భద్రతా మండలి తాలిబాన్ ఆంక్షల కమిటీకి అధ్యక్షత వహించడమే కాకుండా, డాక్యుమెంటేషన్ ఇతర విధానపరమైన ప్రశ్నలు,సాధారణ భద్రతా మండలి ఆంక్షల సమస్యలపై అనధికారిక వర్కింగ్ గ్రూపులకు సహఅధ్యక్షుడిగా కూడా ఉంటుంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 25 మంది పర్యాటకులు ఒక కాశ్మీరీ స్థానికుడు మరణించిన దాదాపు నెలన్నర రోజుల తర్వాత ఈ ఐకాస భద్రతా మండలి అనుబంధ సంస్థలకు పాకిస్థాన్ నియామకం జరగడం గమనార్హం. కాశ్మీర్ ఇతర ప్రాంతాలలో ఉగ్రవాద గ్రూపులకు శిక్షణ, ఆయుధాలు మద్దతు అందించడంలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని చారిత్రక వాదనలను ఉటంకిస్తూ, భారతదేశం పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా అభివర్ణిస్తుంది. లష్కరే తోయిబా, జైషేఏమొహమ్మద్‌తో పాటు ఇతర ప్రాంతాలలో చురుకుగా ఉన్న గ్రూపులతోసహా వివిధ ఉగ్రవాద గ్రూపులకు పాకిస్థాన్ నిరంతర మద్దతు అందిస్తున్నదని భారతదేశం ఆరోపణ.ఇది పాకిస్థాన్ ప్రత్యక్షంగా పాల్గొనే ప్రాక్సీయుద్ధం అని పేర్కొంది.పాకిస్థాన్ సైన్యంఐఎస్ఐ ఉగ్రవాదులకు రహస్యంగా శిక్షణ, నిధులు లాజిస్టికల్ మద్దతు అందిస్తుందని భారతదేశం ఆరోపిస్తోంది. కేవలం ఆరోపణలే కాదు, అమెరికా సీల్స్ అంతమొందించే వరకు ఒసామా బిన్‌లాడెన్ పాకిస్థాన్‌లోని అబోటాబాద్‌లో సుదీర్ఘకాలం పాటు తలదాచుకోవడం భారతదేశ వాదనకు మద్దతుగా నిలుస్తున్నది. 1993ముంబాయి పేలుళ్ళ సూత్రధారి, అంతర్జాతీయ నేరగాడుఅండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంకు పాకిస్థాన్ ఆశ్రయం కల్పించిందని భారత్ చాలా కాలంగా కొన్ని ఆధారాలతో సహా ఆరోపిస్తుండగా పాకిస్థాన్ మాత్రం అతనికి ఆశ్రయం కల్పించిన విషయాన్ని అధికారికంగా తిరస్కరిస్తూ వస్తోంది. అల్‌ఖైదా నాయకుడుఒసామా బిన్ లాడెన్ పాకిస్తాన్‌లోని అబోటాబాద్‌లో సంవత్సరాల తరబడి తలదాచుకున్నాడు. దుర్భేధ్యమైన రహస్య స్థావరంలో తిష్టవేసిన ఈ అంతర్జాతీయ తీవ్రవాదిని ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి మే 2011లో అమెరికా నేవీ సీల్స్ అంతమొందించింది. డిసెంబర్ 24, 1999 మధ్యాహ్నం నేపాల్‌లోని ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 179 మంది ప్రయాణికులు 11 మంది సిబ్బందితో న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణిస్తున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐదుగురు సాయుధ ఉగ్రవాదులు హైజాక్ చేసి ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్‌కు మళ్లించి బందీలుగా ఉన్న ప్రయాణీకుల విడుదలకు బదులుగా ముగ్గురు పేరుమోసిన ఉగ్రవాదులను విడిపించుకుపోవడం వెనుక ప్రధాన సూత్రధారి జమాత్‌ఉద్‌దవా నాయకుడు మసూద్ అజార్‌కు కూడా పాకిస్థాన్ ఆశ్రయం కల్పించింది. 22 ఏప్రిల్ 2025 నాటి పహల్గామ్



ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7, 2025న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌సహా పాకిస్థాన్‌లోని తొమ్మిది తీవ్రవాద శిక్షణా కేంద్రాలపై భారత వైమానిక దళం దాడి జరుపగా బహవల్‌పూర్‌లో అజార్ మరణించాడు. ఇంత జరుగుతున్నా, పాకిస్థాన్ మాత్రం భారత్ ఆరోపణలను ఖండిస్తూ దొంగ తానే దొంగ, దొంగ" అని అరిచినట్లు, తానే ఉగ్రవాద బాధితురాలని దొంగ ఏడుపులు ఏడుస్తోంది. అయితే భారతదేశం మాత్రం పాకిస్థాన్ తన స్వీయ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని కప్పిపుచ్చుకునేందుకు, తన అమాయకత్వాన్ని ప్రపంచం ముందు చాటుకునేందుకు చేస్తున్న కుటీల పన్నాగమని పేర్కొంటోంది. పహల్గామ్ దాడి తర్వాత భారతదేశం పాకిస్థాన్‌పై, ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్యుల ముందు తన దౌత్యపరమైన వాదనను వినిపిస్తోంది. ఉగ్రదాడి తర్వాత భారత విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ సంబంధిత సభ్య దేశాలలోని (పాకిస్థాన్, చైనాసోమాలియా మినహా) తన సహచరులతో మాట్లాడంతోపాటు భారతదేశం వాదనను సమర్పించారు. అలాగే, ప్రభుత్వం పార్లమెంటు సభ్యుల నేతృత్వంలోని ఏడు అఖిలపక్ష ప్రతినిధులను పాకిస్థాన్ చైనా మినహా అన్ని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్య దేశాల రాజధానులకు పంపింది. 2026,2027 మధ్య రెండేళ్ల కాలానికి జూన్ 3న శాశ్వతం కాని స్థానాలను భర్తీ చేసేందుకు ఎన్నికైన ఐదు దేశాలు బహ్రెయిన్, కొలంబియా, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, లాట్వియా లైబీరియాలను కూడా అఖిలపక్ష ప్రతినిధుల బృందం సందర్శించింది. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రతినిధుల బృందం తాము పర్యటించిన దేశాలలో పాకిస్థాన్ నిజ స్వరూపాన్ని బట్టబయలు చేయడంలో ఎలాంటి అవకాశాన్ని వదలడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఐక్యరాజ్య సమితి నిషేధించిన ఉగ్రవాదులు సంస్థలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుందని భారతదేశం అంతర్జాతీయ సమాజానికి నిరంతరం గుర్తుచేస్తూనే ఉంది. పాకిస్థాన్ మద్దతుతో నడుస్తున్న ఉగ్రవాదం వల్ల భారతదేశం ఎదుర్కొంటున్న ముప్పు ఉగ్రవాదంపై భారతదేశం దృఢ సంకల్పం గురించి వివరించడానికి అమెరికాకు తరలివెళ్ళిన అఖిలపక్ష పార్లమెంటరీప్రతినిధి బృందానికి థరూర్ నాయకత్వం వహిస్తున్నారు. అమెరికాలోని రాయబార కార్యాలయంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందం థింక్ ట్యాంకర్లు యువనిపుణులతో జరిపిన సంభాషణ సందర్భంగా, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి రెండు ఆంక్షల కమిటీలకు పాకిస్థాన్ అధ్యక్షత వహించడం గురించి థరూర్‌ను అడిగారు. అందుకు ప్రతిస్పందిస్తూ"ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం బలమైన వైఖరిని ప్రస్తావిస్తూ, ఐక్యరాజ్యసమితి కమిటీలలో పాకిస్థాన్ పాత్ర ఆచరణాత్మకంగా పరిమితమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది" అని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. సాధారణంగాఐక్యరాజ్య సమితి భద్రతా మండలి కమిటీలన్నీ ఏకాభిప్రాయంతో పని చేస్తాయి కాబట్టి ఇతరదేశాలు వ్యతిరేకించే లేదా ఇతర దేశాలు అనుకూలంగా లేని ఏదైనా తీర్మానాన్ని కమిటీ ఛైర్మన్ ఏకపక్షంగా ఆమోదించడం నిజంగా సాధ్యం కాదు అని ఆయన ఈ సంభాషణ సందర్భంగా అన్నారు. కీలకమైన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌లకు పాకిస్థాన్ ఎంపిక కావడంతో, ఆదేశం భారతదేశాన్ని, ముఖ్యంగా బలూచిస్తాన్‌లో ఉగ్రవాదానికి మూలంగా చిత్రీకరించే ప్రమాదం పొంచిఉంది. అంతేకాదు, బలూచిస్తాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలపై ఉగ్రవాద నిరోధకకమిటీ భారతదేశాన్ని నివేదికలను కోరేఅవకాశం కూడా లేకపోలేదు. భారతదేశానికి ఇది ఆందోళన కలిగించే విషయమే అయినప్పటికీ, అల్జీరియా కమిటీకి అధ్యక్షత వహించడం, ఫ్రాన్స్ రష్యా కూడా పాకిస్థాన్‌తో పాటు వైస్‌చైర్‌పర్సన్‌లుగా ఉండడంతో పాకిస్థాన్ కదలికలను అదుపులో ఉంచడానికి ఈ రెండు మిత్రదేశాల ద్వారా మనకు కొంత ఊరట లభించవచ్చు.తాలిబాన్ ఆంక్షల కమిటీలో కూడా మన మిత్ర దేశాలైన గయానా రష్యా వైస్‌చైర్‌పర్సన్‌లుగా ఉన్నాయి. ఆంక్షలపై వర్కింగ్ గ్రూప్‌లో గ్రీస్ సహచైర్‌పర్సన్‌గా ఉంది.పాకిస్థాన్‌కు చెందిన అనేక మంది ఉగ్రవాదులను శిక్షించేందు కు భారతదేశం కృషిచేస్తుండగా, బీజింగ్ ఇస్లామాబాద్ అటువంటి చర్యలను అడ్డుకుంటున్నందున ఇది చాలా ముఖ్యం. అయితే, భారత్ పై పాకిస్థాన్ వ్యతిరేక ప్రచారాన్ని అదుపులో ఉంచడానికి సహచైర్‌పర్సన్‌లు, వైస్‌చైర్‌పర్సన్‌లుతనిఖీ, సమతుల్య వ్యవస్థగా కలిసివస్తాయని భారత్ ఆశిస్తోంది. ●

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్
fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
15-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 134 పేజీలు: 10+4 వెల: 8.00

ఉచిత ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు 9
అసోంలో ఉద్రిక్తత: కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు

## సినీ పరిశ్రమను గౌరవిస్తాం

### తెలంగాణ గద్దర్ అవార్డ్ ప్రదాన కార్యక్రమంలో సిఎం రేవంత్



శనివారం హైదరాబాద్‌లో ఉత్తమ నటుడు అవార్డు అల్లు అర్జున్, ఎన్టీఆర్ అవార్డు బాలకృష్ణకు అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్

**పరిశ్రమ సంప్రదిస్తే అన్ని వసతులు కల్పిస్తాం: ముఖ్యమంత్రి**

**ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డును అందుకున్న 'పద్మ భూషణ్' బాలకృష్ణ**

**ఉత్తమ నటుడుగా అల్లు అర్జున్, నటిగా నివేదా థామస్**

**పలువురు ప్రముఖ దర్శకులు, నటీనటులకు అవార్డులు ప్రదానం చేసిన సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి**

**హైటెక్స్‌లో రాజకీయ, సినీ ప్రముఖుల సందడితో సాగిన వేడుక**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ / సైబరాబాద్, జూన్14:** ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం ఉంటుందని ప్రకటించారు. 2047 నాటికి రాష్ట్ర ఏకానమీని 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం హైటెక్స్ వేదికగా జరిగిన తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుక సినీ తారల తళుకు బెళుకులతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పాల్గొని సినీ ప్రముఖులకు గద్దర్ ఫిల్మ్ అవార్డులను అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి 1964 లో నంది అవార్డులు ఇవ్వాలని ఆనాడు నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. ఆ ఆనవాయితీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత ఇవాళ గద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నామని చెప్పారు. భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ, తెలుగు సినీ పరిశ్రమకు హైదరాబాద్ వేదికని మీరు నిరూపించినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది(సినీ పరిశ్రమ) మీ అభివృద్ధి కోసమే, మీకు ఏం కావాలో నాకు చెప్పండి రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని చెప్పారు. 2047 అంటే మరో 22 ఏండ్లు క్రియాశీల రాజకీయాల్లో నేనుంటా, ఏ హోదాలో ఉన్నా సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్స్ ఎకనామీగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఈ లక్ష్యంలో సినీ పరిశ్రమ కూడా ఎదగాలని కోరారు. తెలంగాణ పోటీ అంతా ప్రపంచ దేశాలతో అని, బాలీవుడ్, హాలీవుడ్ హైదరాబాద్‌కు వచ్చేలా సినీ ప్రముఖులంతా కృషి చేయాలని, అందుకు కావాల్సిన ప్రణాళికను రూపొందించాలని, ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. సినీ పెద్దలకు ఏం కావాలో నాకు చెప్పండీ, మీకు అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తానని, సినీ పరిశ్రమను గౌరవించాలన్నదే నా ఉద్దేశం అని చెప్పారు. గద్దర్ పేరు మీద

>>6

## నీట్‌లో మెరిసిన తెలుగు సత్తా

### టాప్-100లో 11 ర్యాంకులు కైవసం

**తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయి కుమార్‌కు 18వ ర్యాంకు**

**ఎపికి చెందిన దర్బా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంకు**

**రాజస్థాన్‌కు చెందిన మహేశ్‌కుమార్ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్**

**ఫలితాలను వెల్లడించిన ఎన్‌టిఎ**


మహేశ్‌కుమార్ అలిండియా ఫస్ట్ ర్యాంక్ (రాజస్థాన్)


జీవన్ సాయికుమార్ అలిండియా 18వ ర్యాంక్ (తెలంగాణ)

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాత వార్త:** ఎంబిబిఎస్, బిడిఎస్ వంటి వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యుజి-2025లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. అయితే టాప్-10లో ఎవరూ లేకపోయినప్పటికీ 18వ ర్యాంక్‌ను తెలంగాణ విద్యార్థి, 19వ ర్యాంక్‌ను ఏపీ విద్యార్థి సాధించడమే కాకుండా.. టాప్-100లో 11 ర్యాంకులను తెలుగు విద్యార్థులు సొంతం చేసుకున్నారు. రాజస్థాన్‌కి చెందిన మహేష్ కుమార్ ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించగా.. మధ్యప్రదేశ్‌కిచెందిన ఉత్కర్ష్ 2వ ర్యాంక్‌ను, మహారాష్ట్రకి చెందిన కృషంగ్ జోషి 3వ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. నీట్(యుజి)-2025 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) శనివారం ప్రకటించింది. మొదటి ఫైనల్ కీని విడుదల చేసిన ఎన్‌టిఏ.. అనంతరం తుది ఫలితాలను విడుదల చేసింది. తుది ఫలితాల్లో రాజస్థాన్‌కి చెందిన మహేష్

>>6



## గోదావరి-బనకచర్లను కేంద్రం అడ్డుకోవాలి

**సిడబ్ల్యుసికి ఎపి డిపిఆర్ ఇవ్వాలనడం అభ్యంతరకరం**

**అది జిడబ్ల్యుడిటి అవార్డుకు ఉల్లంఘన**

**కేంద్రజల శక్తి శాఖకు మంత్రి ఉత్తమ్ లేఖ**

**హైదరాబాద్,జూన్ 14,ప్రభాతవార్త:** గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ అవార్డుకు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంను ఉలంఘిస్తూ ఆంధ్రప్రదేశ్ నిర్మించబోతున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ను కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ అడ్డుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రూపొందించిన ముందస్తు సాధ్యత నివేదిక (ప్రీఫీజుబిలిటిరిపోర్టు) జూన్2న ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ అధికారులతో జరిగిన సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి అదనపు కార్యదర్శి సజ్జన్‌యాదవ్,జలశక్తి మంత్రిత్వశాఖ సీనియర్ జాయింట్ కమీషనర్ అమిత్‌కుమార్ ఝాలు ముందుస్తు సాధ్య నివేదికను పరిశీలించి సిడబ్ల్యుసికి డిపిఆర్ సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ అధికారులకు తెలిపారని ఇది చాలా అభ్యంతర కరమైన సంఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రజల శక్తి మంత్రి సిఆర్‌పాటిల్‌కు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం లేఖ రాసి బనకచర్ల ప్రాజెక్టు పై అభ్యంతరాలు వ్యక్తపరిచారు. కేంద్ర ఆర్థిక మంత్రి అదనపు కార్యదర్శి సజ్జన్ యాదవ్ జూన్ నెలాఖరులోగా డిపిఆర్‌ను సెంట్రల్ వాటర్ కమీషన్‌కు అందజేయాలని సూచించడం తెలంగాణకు గోదావరిపై ఉండే హక్కులను కాలరాయడమే అని అభివర్ణించారు. తెలంగాణకు గోదావరి నది మాత్రమే జీవధార అని ఆయన సూచించారు. ఏలాంటి నదిజలాలు గోదావరి జలాల వివాదాల ట్రిబ్యునల్ కేటాయింపులు చేయని ప్రాజెక్టుకు ఎలా నీటిని తరలించేందుకు అనుమతి ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఏదైనా రాష్ట్రం కొత్త ప్రాజెక్టు నిర్మిస్తే కేంద్ర జలసంఘంకు మాత్రమే డిపిఆర్ ప్రీ ఫీజిబుల్ రిపోర్టు ను అందజేస్తారు. కాని అత్యున్నత వేదికలనుంచి సిడబ్ల్యుసికి సిఫార్సు రూపంలో నివేదికలు పంపించడం పూర్తిగా తెలంగాణ ప్రయోజనాలకు భిన్నంగా కేంద్రం వ్యవహారిస్తున్నదని స్పష్టమవుతోందని ఆయన ఆవేదన చెందారు. పిఎఫ్ఆర్ చూసి డిపిఆర్ సమ్మతి తెలపడమేనా అని

>>6



### బనకచర్ల పేరుతో ఎపి జల దోపిడి

**మౌనం వహిస్తున్న కాంగ్రెస్: హరీష్‌రావు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్14:** కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలాంటిదేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో

>>6

## దర్యాప్తు ప్రశ్నలకు మౌనమే జవాబు?

**మూడవ దఫా విచారణలోనూ పెదవి విప్పని ప్రభాకర్ రావు**

**తొమ్మిదిగంటలు ప్రశ్నించినా సహకరించని ఎస్ఐబి మాజీ బాస్**

**17న మళ్లీ విచారణ.. నేటి నుంచి బాధితుల వాంగ్మూలం నమోదు**



**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు మూడవ దఫా విచారణ శనివారం ముగిసింది. అమెరికా నుంచి భారత్‌కు వచ్చిన ప్రభాకర్ రావును గత సోమవారం నాడు జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లోని ఎసి పి కార్యాలయంలో మొదటి దఫాగా ఎనిమిది గంటల పాటు బుధవారం నాడు రెండవ దఫాగా తొమ్మిది గంటల పాటు విచారించడం తెలిసిందే. ఈ కేసులో రెండు రోజుల విరా మం ఇచ్చిన సిట్ అధికారులుశనివారం ప్రభాకర్‌రావును మూడవసారి తొమ్మిదిగంటల పాటు విచారించారు. ఇదే కేసులో శుక్రవా రం నాడు ఎస్ఐబి మాజీ డిఎస్‌పి, అప్పట్లో ఇక్కడ ఏర్పాటైన ఫోన్ ట్యాపింగ్ యూనిట్‌కు బాస్‌గా పనిచేసిన దుగ్యాల ప్రణీత్‌రావు ఆరు గంటల పాటు విచారి ంచి సేకరించిన వాంగ్మూలం ఆధారంగా శనివారం నాడు ప్రభాకర్ రావును సిట్ అధికారులు భిన్న కోణాల్లో విచారించారు. ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాల మేర కు జరిగింది...? ఈ ఆదేశాలు ఇచ్చిన ఉన్నతాధికారులు ఎవరు..? ఎంతకాలం పాటు ఈ ట్యాపింగ్ సాగింది. ఇందులో చట్టపరంగా సాగిన ఫోన్‌లు ఎన్ని.. .? చట్ట వ్యతిరేకంగా సాగినవి ఎన్ని...? ట్యాపింగ్ ఆధారంగా కొందరు ప్రముఖులను బ్లాక్ మెయిల్ చేసి కోట్లాది రూపాయలు డబ్బులు వసూలు చేసినట్లు వచ్చిన ఆరోపణలపై మీ సమాధానం ఏమిటీ...? అని సిట్ అధికారులు ప్రభాకర్‌రావును గుచ్చిగుచ్చి ప్రశ్నించినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి న ఎస్ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావును మరోసారి విచారించగా అతను మీ ఆదేశాల మేరకే ట్యాపింగ్ జరిగిందని లిఖిత పూర్వకంగా వాంగ్మూలం ఇచ్చారు..? ఇందులో నాప్రమేయం లేదని మీరు ఎలా అంటారు..? అని సిట్ అధికారులు ప్రభాకర్ రావును ప్రశ్నించగా ఆయన నీళ్ల నమిలినట్లు తెలిసింది. ఇదే కేసులో అరెస్టయిన ప్రణీత్ రావు సహా ఇతర నిందితులు వాంగ్మూలంతో నాకుసంబంధం లేదని మీరు చెప్పగా ఇదంతా అబద్ధం...ఆయన ఆదేశాలు లేనిదే మేము ఏపని చేయలేదు అని ప్రణీత్ రావు తాజాగా చెప్పిన విషయాన్ని

>>6



## జి-7 సదస్సుకు ప్రధాని మోడీ

**నేటి నుంచి మూడు దేశాల పర్యటన**

**న్యూఢిల్లీ,జూన్ 14:** ప్రధాని నరేంద్రమోడీ ఆదివారంనుంచి మూడుదేశాల్లో పర్యటనకు బయలుదేరుతున్నారు. సైప్రస్, కెనడా, క్రోయేషియాదేశాల్లో ప్రధాని పర్యటిస్తారు. కెనడాలో జరిగే జి7 దేశాల కూటమి సదస్సుకు హాజరయ్యే మోడీ ఇండోక్రోయేషియా సంబంధాలను మరింత పెంపొందింపచేసేందుకు క్రోయేషియాలోకూడా పర్యటిస్తారు. మోడీ పరనయటన 15వ తేదీ సైప్రస్‌తో ప్రారంభం అవుతుంది. 15,16 తేదీల్లో జరిగే ఈపర్యటనలో సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడ్స్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన సాగుతుంది. మద్యప్రాచ్యదేశంలో గడచిన రెండుదశాబ్దాల్లో భారత ప్రధాని జరుపుతున్న మొట్టమొదటి పర్యటన అని విదేశాంగ శాఖ ప్రకటించింది. రాజధాని నికోసియాలో మోడీ

>>6




### 210 ప్రభుత్వ బడుల్లో ప్రి-ప్రైమరీ తరగతులు

**విద్యావలంటీర్‌కు రూ.8వేలు, ఆయాకు రూ.6వేలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్13:** ప్రభుత్వ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈ అకాడమిక్ ఇయర్ నుంచి కొత్తగా ప్రారంభిస్తున్న ప్రీ ప్రైమరీ తరగతుల కోసం నియమించుకోనున్న విద్యా వాలంటీరుకు నెలకు రూ.8 వేలు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఆయాకు రూ.6 వేల చొప్పున గౌరవవేతనంగా ఇవ్వాలని కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా 210 ప్రాథమిక పాఠశాలల్లో ప్రైమరీ తరగతులు (పూర్వ ప్రాథమిక విద్య)

>>6

## అమ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఐదుగురు సభ్యుల కమిటీ

**మూడు నెలల్లో దర్యాప్తు నివేదిక**

**బ్లాక్‌బాక్స్ విశ్లేషణతో అన్ని విషయాలు వెలుగులోకి: కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**



శనివారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు. చిత్రంలో ఉన్నతాధికారులు తదితరులు

**న్యూఢిల్లీ,జూన్ 14:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైతే మరి కొంతమంది సభ్యులనూ చేరుస్తామన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్లాక్‌బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మరో కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ రంగాల నిపుణులతో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ 3నెలల్లో నివేదిక ఇస్తుందని వెల్లడించారు. భారత విమాన సముదాయంలో ఉన్న బోయింగ్ డ్రీమ్ లైనర్ 787 సిరీస్ విమానాల పరిశీలనను పొడిగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉత్తర్వులు జారీ చేసిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. దాదాపు ఎనిమిది బోయింగ్ 787 సిరీస్ విమానాలను ఇప్పటికే పరిశీలించి, తక్షణ అత్యవసరంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు. విమాన ప్రమాదం జరిగిన తర్వాత బోయింగ్ 787 సిరీస్ విమానాలను విస్తృతంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని మేము భావించామన్నారు. బోయింగ్ 787విమానాలకోసం విస్తృత నిఘా చేయాలని డీజీసీఏ కూడా ఆదేశించింది. ఈ రోజు మన భారతీయ విమాన సముదాయంలో 34 బోయింగ్ 787 విమానాలు ఉన్నాయి. వాటిలో 8 విమానాలను ఇప్పటికే తనిఖీ చేశాం. మిగతా వాటిని త్వరలో తనిఖీ చేస్తాం. విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతుంది. త్వరలో నివేదిక వస్తుంది. అప్పుడు బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడానికి అవసరమైన ప్రతిదాన్ని ఎటువంటి సంకోచం లేకుండా మెరుగుపరుస్తామని కేంద్రమంత్రి అన్నారు. విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేసే ప్రక్రియను సులభతరం

>>6

## రైతు భరోసా నిధులు 16న విడుదల

**లబ్ధిదారుల జాబితాలు రెడీ**

**నగదు జమకు ఆర్థిక శాఖ ఏర్పాట్లు**

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** ప్రస్తుతం వానాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతు భరోసా చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 16న రైతు భరోసా సొమ్ము విడుదల చేయాలని తెలంగాణ సర్కార్ సూత్రప్రాయంగా నిర్ణయించింది. అందుకు అవసరమైన నిధులను ఆర్థిక శాఖ సిద్ధం చేస్తోంది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు కసరత్తు చేపట్టింది. ఇటీవల జరిగిన వ్యవసాయ శాఖ సమీక్ష, మంత్రి మండలి సమావేశాల్లో రైతు భరోసా సాయంపై చర్చకు వచ్చింది. దీనికి సంబంధించి ఆర్థిక శాఖ అంచనాలను రూపొందించి సీఎంకు నివేదించగా, నిధుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో ఇప్పుడు రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేసేందుకు లబ్ధిదారుల జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తోంది. ఈ నెల 16న మంత్రులతో సీఎం సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. అదే రోజు సీఎం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి రైతు నేస్తం కార్యక్రమం కింద వివిధ జిల్లాల రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ప్రతి మంగళవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతు నేస్తం కింద రైతు వేదికల్లో



>>6

అంతరిక్ష శక్తిగా ఎదిగిన భారత్: ఎపి సింగ్ 8



న్యూఢిల్లీలో శనివారం 'యోగా కనెక్ట్ 2025' కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, ప్రతాప్‌రావ్ జాదవ్ తదితరులు

# బనకచర్ల పేరుతో ఎపి జల దోపిడి

>> ఏపీ సర్కారు ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, ఇరిగేషన్ శాఖ మంత్రి ఏం చేస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ చేస్తున్న జల దోపిడి కాంగ్రెస్ మోనం' అన్న అంశంపై శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన పలు విమర్శలు గుప్పించారు. ఏపీ సర్కారు ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోందని విమర్శలు గుప్పించారు. నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతు న్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద తెలంగాణకు గుండు సున్నా అని వివరించారు. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే తెలంగాణకు సున్నా ఇదీ దిల్లీ పాలకుల వైఖరని ధ్వజమెత్తారు. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి బనకచర్లను అడ్డుకోవాలని కోరారు. తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా.. చంద్రబాబు ప్రభుత్వమా? అని ప్రశ్నించారు. బనకచర్ల ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఎపి నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ బిజెపి నేతలు ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయబద్ధంగా రెండు రాష్ట్రాలకు కేంద్రం నీళ్లు పంచాలని.. కానీ ఎపికి బిజెపి మద్దతు తెలుపుతుందని చెప్పారు. పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే నియంత్రించాల్సిన కేంద్రం.. నిధులిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డికి, బండి సంజయ్.. ప్రధాన మంత్రితో మాట్లాడి ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని బిఆర్‌ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎపి జల దోపిడిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం నిర్వహించి బనకచర్లను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని.. లేకపోతే, బిఆర్‌ఎస్ ప్రజా పోరాటానికి, న్యాయ పోరాటానికి శ్రీకారం చుడుతుందని హరీష్‌రావు అన్నారు. కృష్ణా జలాల్లో జల దోపిడి జరిగినట్లుగా గోదావరి జలాలను బనకచర్ల ద్వారా ఏపీ దోపిడీ చేస్తుందని.. సీఎం రేవంత్, ఉత్తం కుమార్‌రెడ్డి మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఇరిటేషన్ తప్ప.. ఇరిగేషన్‌పై దృష్టి లేదని.. రాష్ట్ర ప్రయోజనాలను పదవుల కోసం తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. గోదావరి బనకచర్లకు టెండర్లు పిలుస్తుంటే ఎందుకు నోరు మెదపడం లేదని.. కృష్ణా నీళ్ల తాత్కాలిక ఒప్పందానికి మించి ఏపీ తీసుకుపోతుంటే ఎందుకు మాట్లాడరని నిలదీశారు.

# జి-7 సదస్సుకు ప్రధాని మోడీ

>> అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చలుజరుపుతారు. లిమాస్సాల్ లో వాణిజ్యపారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతారని విదేశాంగ శాఖ వెల్లడించింది. భారత్ సైప్రస్‌దేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతంచేసేందుకు మోడీ పర్యటన దోహదం చేస్తుందని, యూరోపియన్‌యూనియన్, మధ్యప్రాచ్యంలో భారత్ సంబంధాల పెరుగుదలకు సైప్రస్ పర్యటన తోడవుతుందని ప్రకటించింది. తర్వాత ఈనెల 16,17 తేదీల్లోజరిగే జి7 సదస్సుకు హాజరయ్యేందుకు కెనడాలోని కననాస్కిస్‌కు వెళతారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానంమేరకు ఈ పర్యటన జరుగుతున్నది. జి7 సదస్సులో ప్రధాని పాల్గొనడం వరుసగా ఏడు జి7 సమావేశాల్లో పాల్గొన్నట్లవుతుంది. ఇంధన భద్రత, కృత్రిమ మేధ, క్వాంటమ్ టెక్నాలజీలకు సంబంధించి మోడీ ప్రసంగాలుచేస్తారు. వీటితోపాటే ప్రస్తుతం ప్రపంచదేశాల్లో సంభవించిన భౌగోళిక ఘర్షణలపైనా ప్రస్తావనకు వస్తుంది. కెనడాభారత్‌లమధ్య సంబంధాలు ఇటీవలికాలంలో దెబ్బతిన్న సంగతి తెలిసిందే. కొత్తగా ప్రధాని ఎన్నికజరిగి మార్క్‌ఆర్నీ ఎన్నికయిన తర్వాతభారత్‌తోసంబంధాల పునరుద్ధరణకు ఆసక్తిచూపించారు. హర్‌దీప్‌సింగ్‌నిజ్జర్ హత్యకేసుకు సంబంధించి భారత్‌పై ఆనాటి ప్రధాని జస్టిన్‌ట్రూడోచేసిన వ్యాఖ్యలతోనే రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. కెనడా సదస్సు అనంతరం 18వ తేదీ ప్రధాని క్రోయేషియాలో పర్యటిస్తారు. అక్కడప్రధాని ఆండ్రెజ్ ప్లెకోవిక్ తో ద్వైపాక్షిక భేటీ అవుతారు. ఆ తర్వాత ఆదేశ అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు. యూరోపియన్ యూనియన్ భాగస్వామ్య దేశాలతో భారత్ సంబంధాల పటిష్ఠతకు క్రోయేషియా పర్యటన నిలువుటద్దంగా నిలుస్తుందని విదేశాంగ ప్రతినిధి రణదీప్‌జైస్వాల్ పేర్కొన్నారు.

# 16న విడుదల

>> వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తోంది. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు, సూచనలు అందించి సందేహాలను నివృత్తి చేయనున్నారు. సీఎం పాల్గొనే ముఖాముఖి కార్యక్రమం 16న మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 1500 రైతు వేదికల్లో ఇది ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ సందర్భంగానే సీఎం రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుండగా, ఇందుకోసం 15 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు అవసరం అవుతుందని అధికారులు అధికారులు అంచనా వేశారు. మరోపక్క రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యం కాని ఈ భూములు అటు ఇటుగా రెండున్నర లక్షల ఎకరాలని వ్యవసాయ శాఖ అధికారులు లెక్క తేల్చారు. దీంతో ఈ భూములు రైతు భరోసాకు అర్హత లేకుండా పోయింది. క్షేత్రస్థాయిలో వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా జరిపిన సర్వేలో 2.10 లక్షల ఎకరాలు సాగు యోగ్యం కానివిగా గుర్తించగా, గతంలో నిర్వహించిన గ్రామ సభల్లో వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదుల అనంతరం వాటి విస్తీర్ణం 2.50 లక్షల ఎకరాలకు పెరిగింది. అయితే ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే ఇంత మొత్తంలో ఒకేసారి నిధులు సమకూర్చడం ప్రభుత్వానికి భారంగా మారుతుంది. ఈ పరిస్థితుల్లో ఎకరాల ఆధారంగా విడుతల వారీగా రైతు భరోసా నిధులు విడుదల చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

# నీట్‌లో మెరిసిన తెలుగు సత్తా

>> కుమార్ 99.9999 పర్సంటైల్‌తో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించాడు. నీట్-2025 పరీక్ష మే 4న దేశవ్యాప్తంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌కు చెందిన మహేశ్‌కుమార్ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించగా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష్ రెండో ర్యాంక్, మహారాష్ట్రకు చెందిన కృషంగ్ జోషి మూడో ర్యాంక్‌ను సాధించారు. దిల్లీకి చెందిన అవికా అగర్వాల్ మహిళల విభాగంలో ఆలిండియా మొదటి ర్యాంకును దక్కించుకుంది. నీట్-2025 ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు కూడా తమ సత్తాచాటారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయి కుమార్ 18వ ర్యాంకు సాధించగా.. ఏపీకి చెందిన దర్బా కార్తీక్‌రామ్ 19వ ర్యాంకు సొంతం చేసుకున్నాడు. తెలంగాణకు చెందిన షణ్ముఖ్ నిషాంత్ 37వ ర్యాంక్, మంగారి వరుణ్ 46వ ర్యాంక్, యంద్రపాటి షణ్ముక్ 48వ ర్యాంకు సాధించాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంకు, దేసిన సూర్యచరణ్ 59వ ర్యాంక్, పొదిలపు అవినాశ్ 64వ ర్యాంకు, యర్రా సమీర్‌కుమార్ 70వ ర్యాంకు, తుమ్మూరి శివ మణిదీప్ 92వ ర్యాంకు దక్కించుకున్నారు. తెలంగాణకు చెందిన బిదీష మాఝి 95వ ర్యాంక్ సాధించింది. విద్యార్థుల ఈమెయిల్స్‌కు స్కోర్‌కార్డులను ఎన్‌టిఏ పంపుతోంది. విద్యార్థులు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా కూడా ఫలితాలు తెలుసుకునే అవకాశం కల్పించారు. నీట్-2025 యూజీ పరీక్షను మే 4న దేశ వ్యాప్తంగా 566 నగరాల్లో 13 భాషల్లో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 5468 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు దేశ వ్యాప్తంగా 22,76,069 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 9,65,996 మంది బాలురు ఉండగా.. 13,10,062 మంది బాలికలు ఉంటే 11 మంది థర్డ్ జండర్ వారున్నారు. పరీక్షలకి 22,09,318 మంది హాజరు కాగా.. వారిలో 12,36,531 మంది అర్హత సాధించినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. అందులో తెలంగాణ నుంచి 72,094 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 70,259 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 41,584 మంది అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 59,219 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 57,934 మంది పరీక్షలకి హాజరయ్యారు. అందులో 36,776 మంది అర్హత సాధించినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 15-06-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
చవితి మ.3.48
శ్రవణ రా.12.58
వర్జ్యం తె.5.00-ఉ.6.37
దు.సా.4.53.5.45
శుభసమయం :ఉ.7.30-8.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం** : కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆస్తి వివాదాలు తీరి ఊరటచెందుతారు.

**వృషభం**: కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. రుణబాధలు తీరి ఊరటచెందుతారు.

**మిథునం**:పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కర్కాటకం** : కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పరిశోధనాత్మక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**సింహం**:పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. భూ వివాదాలు కొంతవరకు చికాకు కలిగిస్తాయి.

**కన్య** : రుణ వత్తిడుల నుండి బయటపడతారు. బంధువులనుండి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల** : భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**వృశ్చికం**:చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు**: అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం**: విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం**: దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మీనం** : దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శనివారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్ నుంచి గద్దర్ అవార్డులు అందుకున్న విజయ్ దేవరకొండ, మణిరత్నం, కీరవాణి, చంద్రబోస్

# సినీ పరిశ్రమను గౌరవిస్తాం

>> అవార్డు సినీ అవార్డులను ఏర్పాటు చేసుకోవడం సంతోషించ దగ్గ విషయమని, గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క అని చెప్పారు. గద్దరన్న మాకు ఒక స్ఫూర్తి, ఆ స్ఫూర్తితోనే తెలంగాణ కోసం మేం పోరాటాలు చేశామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నా, తెలంగాణ అభివృద్ధిలో గద్దరన్న స్ఫూర్తి ఉంటుందని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రసంగానికి ముందు తెలంగాణ గద్దర్ అవార్డుల ఉత్సవాన్ని డిప్యూటీ సిఎం జ్యోతి ప్రజ్వలనతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ దిల్‌రాజ్, ఎండీ డాక్టర్ హరీశ్ ప్రారంభించారు. ఆ తర్వాత గద్దర్ అవార్డులపై ప్రత్యేక సావనీర్‌ను ఆవిష్కరించారు. సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఎన్‌టిఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును నందమూరి బాలకృష్ణ, పైడీ జయరాజ్ ఫిల్మ్ అవార్డును మణిరత్నం(ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ), బిఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డు సుకుమార్(డైరెక్టర్), నాగిరెడ్డి, చక్రపాణి ఫిల్మ్ అవార్డు అట్లూరి పూర్ణచందర్‌రావు, కాంతారావు ఫిల్మ్ అవార్డు విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్యఅవార్డును యండమూరి వీరేంద్రనాథ్ అందుకున్నారు.

**సిఎం రేవంత్‌రెడ్డి అనుమతితో పుష్ప డైలాగ్ చెప్పిన అల్లు అర్జున్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతితో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప2 సినిమాలోని డైలాగ్‌ను చెప్పారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఖిపుష్ప 2: ది రూల్‌ఖి చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా పురస్కారాన్ని అందుకున్నారు. నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ నేషనల్ అవార్డును స్వీకరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందజేశారు. అవార్డు స్వీకరించిన అనంతరం అల్లు అర్జున్ మాట్లాడుతూ, ఉత్తమ నటుడిగా గద్దర్ ఫిల్మ్ అవార్డును అందుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని తన అభిమానులకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. గద్దర్ అవార్డు వేడుకను నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, నిర్మాత దిల్‌రాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు నాకు దక్కడానికి ముఖ్య కారణం దర్శకుడు సుకుమార్. ఆయన వల్లే ఇది సాధ్యమైంది. పుష్ప 2 టీమ్ మొత్తానికి థాంక్స్ అని తెలిపారు. పుష్ప 1 చిత్రాన్ని హిందీలో విడుదల చేయమని దర్శకుడు రాజమౌళి చెప్పకపోయి ఉంటే ఇంతటి ఆదరణ దక్కేది కాదు. ఈ సందర్భంగా ఆయనకు నా ప్రత్యేక ధన్యవాదాలు. పుష్ప 2 చిత్రానికి నేను అందుకుంటున్న తొలి అవార్డు ఇది, అందుకే ఇది నాకు చాలా ప్రత్యేకం అని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ వేడుక ప్రతి ఏటా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇంకా మాట్లాడుతూ, ఇది సినిమా అవార్డు వేడుక కాబట్టి సినిమాలో నుంచి ఒక డైలాగ్ చెబుతానంటూ, ముఖ్యమంత్రి, ఇతర పెద్దల అనుమతి కోసం వారి వైపు చూశారు. అందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి "గో ఎహెడ్" అంటూ వెంటనే అంగీకరించారు. దీంతో అల్లు అర్జున్ "నా బిడ్డ మీద ఒక్క గీటు పడ్డా..." అనే డైలాగ్ చెప్పారు. చివరలో జై తెలంగాణ, జై హింద్ అంటూ ముగించారు. ఈ వేడుకలో పలు విభాగాల్లో అవార్డులను ప్రకటించారు. ఉత్తమ నటిగా నివేదా థామస్ ఎంపికయ్యారు. 2024 సంవత్సరానికి గాను కల్కి చిత్రానికి దర్శకత్వం వహించిన నాగ్ అశ్విన్ ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందుకున్నారు. చారిత్రక కథాంశంతో తెరకెక్కిన రజాకార్ చిత్రం ఉత్తమ చారిత్రాత్మక చిత్రంగా నిలవగా, కమిటీ కుర్రోళ్లు ఉత్తమ తొలి చిత్రంగా అవార్డును దక్కించుకుంది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేతులు మీదుగా పలువురు అవార్డులు అందుకున్నారు. 2014 నుంచి 2024 వరకు ప్రభుత్వం ఇటీవల అవార్డులు ప్రకటించింది. ఒక్కో ఏడాదికిగానూ మూడు చొప్పున సినిమాలను విజేతలుగా ఎంపిక చేశారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు పుష్ప 2 కుగాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. ఇక ఎన్టీఆర్ అవార్డ్‌ను నందమూరి బాలకృష్ణకు దక్కింది. అవార్డ్‌తోపాటు క్యాష్ ప్రైజ్, ప్రశంస పత్రం కూడా ప్రభుత్వం ఇచ్చింది. ఈ అవార్డుల కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ హాజరయ్యారు. బాలయ్య సంప్రదాయ దుస్తుల్లో రాగా, బన్నీ బ్లాక్ అండ్ బ్లాక్ స్యూట్‌లో మెరిశారు. ఉత్తమ నటుడిగా బన్నీ, ఎన్టీఆర్ అవార్డ్ పురస్కారాన్ని బాలయ్యకు ఈ కార్యక్రమంలో పురస్కారం అందుకున్నారు.

కళలకు చావులేదు: బాలకృష్ణ

కళలకు చావులేదు తెలంగాణ ముద్దుబిడ్డ గద్దర్ పేరుమీద ఒక దళిత కుటుంబంలో పుట్టి ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన గద్దర్ పేరుమీద, 96లో ఎన్‌టిఆర్ నేషనల్ అవార్డును ప్రారంభించగా ఎంతోమంది అందుకున్నారని గుర్తుచేశారు. రాష్ట్రాలు వేరైనా మన అంతరంగాలు ఒకటేనని, యాసలు వేరైనా మన భాష తెలుగు భాష అని పేర్కొన్నారు. మొట్టమొదటిసారిగా అవార్డు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లు మంజూరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్13:** ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలోచనలు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గానూ గద్దర్ ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఫౌండేషన్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తామని గతంలో జరిగిన గద్దర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ హామీ ఇచ్చారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఉద్యమం, సాంస్కృతిక రంగంపై తనదైన ముద్ర వేసిన గద్దర్ సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతోంది. ఇక ముందు గద్దర్ జయంతి వేడుకల కార్యక్రమాల నిర్వహణలోనూ గద్దర్ ఫౌండేషన్‌కు భాగస్వామ్యం కల్పిస్తూ మరో ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది.

# కేంద్రం అడ్డుకోవాలి

>> ఇది అని ఆయన జలశక్తి మంత్రిత్వశాఖను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిలదీశారు. 1980 లో గోదావరి జలాల ఒప్పందాన్నీ ఉల్లంఘించినట్లు అవుతుందని, గోదావరి జల వివాద ట్రిబ్యునల్ ను పరిగణనలోకి తీసుకోవడం తో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణా కు దక్కాల్సిన గోదావరి నది వాటా హక్కును ప్రత్యక్షంగా దిక్కరించడమే అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖా అదనపు కార్యదర్శి సజ్జన్ యాదవ్ చేసిన సూచన ఇందుకు అద్దం పడుతోందన్నారు. అప్పటికే పి ఎఫ్ ఆర్ ఆమోదించినట్లు భావించాల్సి వచ్చిందన్నారు ఇందుకు సంబంధించిన డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పించడం అంటే కేంద్ర జల వనరుల సంఘం ఆమోదించి నట్లు అవుతుందా అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబాటు తనాన్ని అడ్డ పెట్టుకుని ప్రాజెక్ట్ కోసం కేంద్రాన్ని నిధుల కోసం వత్తిడి చేసిన అంశాన్ని 22జనవరి2025 న కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్ తో పాటు ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ కు లేక రాసిన సందర్భాన్నీ ఆయన ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు కోసం 2024, నవంబర్ 15 న, డిసెంబర్ 29 న కేంద్రప్రభుత్వాన్ని ఆశ్రయించారన్నారు. మొత్తం ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయం 80,113 కోట్లు కాగా గోదావరి నుండి కృష్ణా వరకు 13,511 కోట్లు అవుతుందని, క్రిష్ణా నుండి బొల్లపల్లి రిజర్వాయర్ కు 28,560 కోట్లు ఖర్చు అవుతుందని ఆయన ఆ లేఖలో వివరించారుఅదే విధంగా బోళ్లపల్లి నుండి బనకచర్ల హెడ్ రెగ్యులెటరీకే 38,041 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. కేంద్ర జలవనరుల కమిషన్ తో పాటు గోదావరికృష్ణా నది బోర్డులు 9ఏపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఈ ప్రాజెక్టు ప్రక్రియ ముందుకు సాగిందని ఆయన మండిపడ్డారు. గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం చూసినా 1,486 టి.యం.సి లలో 968 టి.యం.సి లు తెలంగాణా కు కేటాయించ బడ్డాయని, ఈ నీటి వాటలలో తెలంగాణా కేటాయింపులకై కేంద్ర జల వనరుల సంఘం, గోదావరి నది మేనేజ్మెంట్ బోర్డు ఆమోదం కోసంవేచి చూస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టుల ను ఎలా ప్రతిపాదిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు .నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు నిర్మించే నైతికత ఆంధ్రప్రదేశ్ కు ఎక్కడిదని ఆయన నిలదీశారు. వాస్తవానికి గోదావరి నది జలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ ప్రకారం వరద నీరు అనే ప్రస్తావన లేనే లేదని ఉంటే గింటే నది సరిహద్దుల్లో ఉండే రాష్ట్రాలకు సరి సమాన హక్కు ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ ఇచ్చిన లేఖలో సైతం ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన పూర్తి స్థాయి ప్రతిపాదనలు మాకు అందలేదు అని రాసిన లేఖను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఉటంకించారు.



శనివారం అహ్మదాబాద్ విమాన శకాలలను తొలగిస్తున్న ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది

# ఐదుగురు సభ్యుల కమిటీ

>> చేయాలని ఎయిర్ ఇండియాకు సూచించామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. డీఎన్ఏ పరీక్ష తర్వాత మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని ఆశిస్తున్నామన్నారు. ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కథనాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కూలిన ఘటనలో 241 మంది మృతి చెందడం యావత్ దేశాన్ని కుదిపేసింది. గత రెండు రోజులు చాలా కష్టంగా గడిచాయి. ఈ దుర్ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. నేను కూడా వ్యక్తిగతంగా నా తండ్రిని రోడ్డు ప్రమాదంలో కోల్పోయాను. కాబట్టి కొంతవరకు విమాన ప్రమాద మృతుల కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న బాధ, వేదనను నేను అర్థం చేసుకోగలను. సంఘటన గురించి తెలిసిన వెంటనే షాకయ్యాను. వెంటనే వ్యక్తిగతంగా ఘటనాస్థలికి చేరుకున్నాను. అప్పటికే గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేస్తోంది. విమాన ప్రమాదాలను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఏర్పడిన ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేపడుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు.
ఏఏఐబీ ద్వారా జరుగుతున్న సాంకేతిక దర్యాప్తు నుంచి ఒక ముఖ్యమైన పురోగతి ఏంటంటే, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు బ్లాక్ బాక్స్ ను ఘటనాస్థలి నుంచి స్వాధీనం చేసుకోవడమేనన్నారు. బ్లాక్ బాక్స్ ను డీకోడ్ చేసిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుం దన్నారు. బ్లాక్ బాక్స్ లో ఏముందో తెలుసుకునేందుకు తామూ ఆతృతగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు పౌరవిమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం 1.39 గంటలకు పైలట్ అహ్మదాబాద్ ఏటీసీకి మేడే కాల్ ఇచ్చారు. అంటే పూర్తి అత్యవసర పరిస్థితి అని తెలియజేశారు.

# 210 ప్రభుత్వ బడుల్లో ప్రి-ప్రైమరీ తరగతులు

>> ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. వీటిలో భాగంగా ఒక వాలంటీరు, ఒక ఆయాను నియమించనున్నారు. చిన్నారులకు అవసరమైనటువంటి కుర్చీలు తదితర వాటికి ఒక్కో పాఠశాలకు రూ.లక్షన్నర వ్యయం చేయనున్నారు. 210 ప్రీ ప్రైమరీ తరగతులకు కేంద్ర విద్యాశాఖలోని సమగ్ర శిక్షా ప్రాజెక్టు ఆమోదిత మండలి అనుమతి తెలిపినందున ఆ ప్రాజెక్టు కింద రాష్ట్రానికి కేటాయించిన రూ.1,486 కోట్ల నుంచే వినియోగించుకోవాల్సి ఉంటుంది. సమగ్ర శిక్షాలో కొన్ని కార్యక్రమాలకు కేటాయించినటువంటి నిధుల్లో కోత విధించారు. ఆ మొత్తాన్ని ప్రీ ప్రైమరీ తరగతులకు వినియోగించనున్నట్లుగా సమాచారం.

# దర్యాప్తు ప్రశ్నలకు మౌనమే జవాబు?

>> సిట్ అధికారులు ప్రభాకర్ రావు ముందుంచగా దీనికి కూడా ఆయన సరైన సమాధానం ఇవ్వలేదని తెలిసింది. అప్పట్లో మీ పై అధికారులు మీకు ఎలాంటి ఆదేశాలు ఇచ్చారు...? దీనికి సంబంధించిన పత్రాలు కానీ ఆధారాలు కానీ మీ వద్ద వున్నా యా...? అని సిట్ అధికారులు ప్రభాకర్ రావును పదే పదే ప్రశ్నించగా వీటికి కూడా ఆయన సమాధానం ఇవ్వలేక మౌనం వహించారని తెలిసింది. మీడియా అధినేత శ్రవణ్ రావుతో ఎస్ఐబికి వున్న సంబంధం గురించి కూడా సిట్ అధికారులు ప్రభాకర్ రావును మరోమారు అనేక అంశాలపై ప్రశ్నించినట్లు తెలిసింది. ఇ దే విషయమై ప్రణీత్ రావు వెల్లడించిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు తెలిసింది. శ్రవణ్ రావుకు ఫోన్ ట్యాపింగ్‌కు ఏమిటీ సంబంధం ...? అతని పాత్ర ఇందులో ఏమిటీ...? జడ్జిలు, రాజకీయ నేతలు, సెలబ్రటీల ఫోన్‌లను ట్యాపింగ్ చేయమని శ్రవణ్ రావు మీకు చెప్పేవారా...? ఆయనకు అ ప్పటి అధికార పార్టీలోని ఎవరైనా ముఖ్యులు ఈ ఆదేశాలు ఇవ్వమని చెప్పేవారా...? అని సిట్ అధికారులు ప్రభాకర్ రావును ప్రశ్నించగా వీటికి కూడా ఆయన సమాధానాలు దాటవేసినట్లు తెలిసింది. శని వారం నాటి విచారణలో సిట్ అధికారులు మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు వాంగ్మూలంతో పాటు ప్రభాకర్ రావు నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లలో లభించిన స మాచారం ఆధారంగా విచారించినట్లు తెలిసింది. దీంతో పాటు ఈ కేసుకు సంబంధించి ఎఫ్‌ఎస్‌ఎల్ నుంచి అందిన నివేదిక ఆధారంగా కొన్ని ప్రశ్నలను సిట్ అ ధికారులు ప్రభాకర్ రావును సంధించినట్లు తెలిసింది. హార్డ్ డిస్కులను ఎందుకు ధ్వంసం చేయాల్సి వచ్చింది...? దీనివల్ల పోలీసు శాఖకు కలిగిన నష్టాలకు ఎవరు బాధ్యులు...? అని సిట్ అధికారులు ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు సమాచారం. విచారణలో భాగంగా ప్రభాకర్ రావు నుంచి కొన్ని ప్రశ్నలకు సిట్ అధికా రులు రాతపూర్వక సమాధానాలు తీసుకున్నారని తెలిసింది. మొత్తం మీద సిట్ అధికారుల విచారణకు ప్రభాకర్ రావు సహకరించలేదని తెలిసింది. ఇదే విషయా న్ని పోలీసు అధికారులు కోర్టుకు వెల్లడించి, దీనికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌కు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభాకర్ రావును ఆగస్టు మూడవ తేదీ వరకు అరెస్టు చేయవద్దని సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన వ్యవహారశైలి గురించి కోర్టుకు వెల్లడించేందుకు పోలీసు అధికారులు నిర్ణయిం చారు. కాగా ఈ కేసులో బాధితుల వాంగ్మూలాన్ని ఆదివారం నుంచి నమోదు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయి ప్రభాకర్ రావును మూడుసార్లు విచారించిన తరువాత వెలుగుచూసిన సమాచారం ఆధారంగా ఇదే కేసుకు సంబంధించి అప్పట్లో పోలీసు శాఖలో కీలక హోదాలో వున్న కొందరిని విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించారని సమాచారం. వీరితో పాటు ఫో న్ ట్యాపింగ్‌కు సంబంధించి నిర్ణయం తీసుకునేందుకు ఏర్పాటైన రివ్యూ కమిటీలో నాటి సభ్యులను కూడా విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించినట్లు తెలి సింది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో ఆదేశాలు వెలువడే వీలుంది.



## సామాజిక న్యాయం దిశలోనే మంత్రిమండలి కూర్పు

### మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** సామాజికన్యాయం దిశగా మంత్రిమండలి కూర్పు జరిగిందని, సమాజంలో ఎవరివాటా వారి దక్కాల్సిందనే మూల సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీ ఆచరిస్తున్నదని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్‌గౌడ్‌ను మంత్రి వాకిటి శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి మంత్రి సన్మానించారు. ఈ సం దర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ బిసి బిడ్డ శ్రీహరికి మంత్రి పదవి రావడం హర్షణీయ మన్నారు. అన్ని పదవు లలో బిసిలకు, సామాజిక న్యాయా నికి ప్రాధాన్యత కల్పిస్తామని మహేష్‌కుమార్‌గౌడ్ వివరించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో మంత్రి పదవి ఇచ్చినందుకు బాధ్యతగా నిర్వహిస్తానని హామి ఇచ్చారు. మంత్రిగా అవకాశం ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఖర్గే, సిఎం రేవంత్‌రెడ్డికి, పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

## ఎఐజి ఆస్పత్రికి మాజీ సిఎం కెసిఆర్

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జూన్ 14, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రెగ్యులర్ మెడికల్ చెకప్ కోసం శనివారం గచ్చి బౌలిలోని ఎఐజి ఆస్పత్రికి వచ్చారు. కెసిఆర్‌తోపాటు కెటిఆర్, హరీశ్‌రావు వచ్చారు. కొన్ని రోజుల నుంచి ఆయన జలుబుతో బాధపడుతున్నారు. శుక్ర వారం కొన్నిటెస్టుల తర్వాత, శనివారం మరోసారి ఆస్పత్రికి వచ్చారు. వైద్య పరీక్షలు పూర్తయ్యాక నందినగర్ నివాసానికి వెళ్లారు. మరో ఐదురోజులపాటు బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసం లోనే కేసీఆర్ ఉండనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోని బాత్‌రూమ్‌లో కాలు జారిపడటంతో యశోద ఆస్పత్రిలో కొన్ని రోజులపాటు చికిత్స పొం దారు. ఆ తర్వాత ఫామ్‌హౌస్‌లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు?

### మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడిచినా, ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత లేదని మాజీ ఎంపి డా. బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాల యంలో నిర్వహించిన మీడి యా సమావేశంలో మాట్లా డారు. రాష్ట్రంలో 12,769 మంది సర్పంచుల పదవీ కాలం 2024 జనవరి 31న ముగిసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,717 మంది ఎంపిటిసిల పదవీ కాలం 2024 మే నెలలో ముగి సిందని, ఇప్పటికీ ఈ స్థానాల్లో ఎన్నికలు జరగలేదన్నారు. 538 మంది జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, జెడ్పీ చైర్ పర్సన్ల పదవీకాలం కూడా పూర్తయ్యి సంవత్సరం దాటిపోయింది.



రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలలో 128 మున్సిపాలిటీల పదవీకాలం పూర్తయి ఆరు నెలలు గడిచింది. అయినా ఇప్పటికీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్య కావడం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి రావలసిన రూ. 1514 కోట్లు నిధులు ఎన్నికలు జరగకపోవడం వల్ల నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రజలు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తుందని ఆయన అన్నారు.

## లోక్‌అదాలత్ ద్వారా బాధితులకు రూ.935 కోట్లు నష్టపరిహారం

**హైదరాబాద్,జూన్ 14,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో బాధితులకు రూ.935కోట్లు నష్టపరిహారం కింద అవార్డుచేస్తూ వివాదాలను పరిష్కరించినదని తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సిహెచ్ పంచాక్షరి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్,తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటి జస్టిస్ అభినందన్ కుమార్ శివాలి నాయకత్వంలో 12,48049 కేసులు పరిష్కరించారు. ఇందులో 4,63,038 ప్రీలిటిగేషన్ కేసులు 7,85011పెండిగ్ కేసులు పరిష్కరించబడిన కేసుల్లో ఉన్నాయని మెంబర్ సెక్రటరీ తెలిపారు.

# రాష్ట్రంలో భారీ నుండి అతి భారీవర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచన

**హైదరబాద్,జూన్ 14,ప్రభాతవార్త:** ఉపరితల ఆవర్తనం కర్ణాటక దానిని ఆనుకుని ఉన్న తెలంగాణ, రాయలసీమ మీదుగా సముద్ర మట్టానికి 5.8 కి.మీ. ఎత్తు వరకు విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. పశ్చిమ మధ్య అరేబియన్ సముద్ర ప్రాంతం నుంచి పైన పేర్కొన్న ఉపరితల ఆవర్తనం మీదుగా దక్షిణ ఒడిస్సా తీరం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కి మీ ఎత్తులో ద్రోణి ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. ద్రోణి ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాలకు వాతావరణ శాఖ వర్షా సూచన చేసింది. ద్రోణి ఇప్పుడు పశ్చిమమధ్య అరేబియా సముద్రం నుండి దక్షిణ ఒడిశా తీరం వరకు కొనసాగుతుంది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఈ నెల 15వ తేదీ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే 16, 17 తేదీల్లో అదిలాబాద్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే 18వ తేదీన మంచిర్యాల, ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కాగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చెదురు మదురు నుండి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి.

గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాష్ట్రంలోని నాగర్ కర్నూల్‌లో 4.5 మిల్లీ మీటర్లు, ఆదిలాబాద్‌లో 4 మిల్లీ మీటర్లు, నల్లగొండలో 5.8 మిల్లీ మీటర్లు, మెదక్‌లో 5.1 మిల్లీ మీటర్లు, సిద్దిపేట్‌లో 7.1 మిల్లీ మీటర్లు, జనగామలో 4.6 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్ జిల్లాలో 5.6 మిల్లీ మీటర్ల వర్ష పాతం రికార్డయింది.

# పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలి

### కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త, జూన్ 14:** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, ప్రజలపై భారం మోపే కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలని అన్నారు. దాని నిర్వహణ కోసం ఏటా వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దు అని సూచించారు. శనివారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు.

కేసీఆర్ అంటే కాళేశ్వరం... కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు నేడు నోరు మూసుకున్నారని, తన మెదడును కరిగించి డిజైన్ చేశానని, కాళేశ్వరం కు అన్నీ నేనే అన్న కేసీఆర్ ఇప్పుడు నాకు సంబంధం లేదం టున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ బాధ్యత ఇంజనీర్ లదే అని నేడు తప్పించుకుం టున్నారని, ఇది అన్యాయమని అన్నారు.



తుమ్మిడి హెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మహారాష్ట్ర అనుమతి ఇవ్వలేదని, అందుకే కాళేశ్వరం కు మార్చామని, హరీరావు అంటున్నారని, అలా అని జనాలను ముంచే ప్రాజెక్టు కడతారా అని ప్రశ్నించారు. 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలని మేము డిమాండ్ చేశామని, అక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే అన్ని జిల్లాలకు సాగునీరు అందేదని చెప్పారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఇవ్వలేదని, నేడుపంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని చెప్పారు.

# మొదటి రోజు ఇసెట్-2025 కౌన్సెలింగ్‌కి 3293 దరఖాస్తు

### 17 నుంచి 19 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 21 వరకు వెబ్‌ఆప్షన్లు.. 25న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించిన టిజి ఈ సెట్-2025 కౌన్సెలింగ్ శనివారం నుంచి ప్రారంభమైంది. మొదటి రోజు కౌన్సెలింగ్‌కి 3293 మంది దరఖాస్తు చేసుకున్నారు. శనివారం నుంచి స్లాట్‌బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఈ నెల 17 నుంచి 19 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించ నున్నారు. ఈ నెల 17 నుంచి 21 వరకు అభ్యర్థులకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 25న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

ఈ సెట్-2025లో 93.87 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సెట్-2025 పరీక్ష మే 12న 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించగా.. ఫలితాలను మే 24న విడుదల చేశారు. ఈసెట్ ఫలితాల్లో 93.87 శాతం ఉత్తీర్ణత సాధించగా.. మెటలార్జికల్ ఇంజినీరింగ్, బీఎస్సీ మ్యాథ్స్, ఫార్మసీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సెట్-2025కి 19,672 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 18,928 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 17,768 మంది ఉత్తీర్ణత సాధించారు.

# నీట్-2025 ఫలితాల్లో ఆలిండియాలో శ్రీచైతన్య అగ్రస్థానం




### ఆలిండియా ఫస్ట్ ర్యాంకు శ్రీచైతన్య క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్ విద్యార్థిదే

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన నీట్-2025 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసు కెళ్లింది. ఆలిండియా 1వ ర్యాంక్ కవిష్ (జనరల్-ఇడబ్ల్యుఎస్) 5వ ర్యాంక్ దివ్య(ఎస్సీ) 6వ ర్యాంక్ మహమ్మద్ సమీర్(ఒబిసి), 8వ ర్యాంక్ బి.ధీరజ్ కుమార్(ఎస్టీ), 10వ ర్యాంక్ మంగరి వరుణ్ (ఒబిసి-ఎన్‌సిఎల్) ఆలిండియా టాప్-10లోపు 5 ర్యాంకులు శ్రీచైతన్య క్లాస్ రూమ్ ప్రోగ్రామ్ విద్యార్థులే. నీట్‌లో ఎప్పటికీ శ్రీచైతన్యదే అగ్రస్థానం అని మరోసారి నిరూపిం చింది. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణను అందిస్తూ.. అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. నీట్-2025 ప్రశ్నపత్రం కష్టంగా ఉన్నా కూడా సీటు సాధించే విద్యార్థుల సంఖ్య గత యేడాది కంటే 15 శాతం పెరగడం అనేది మా కోచింగ్ సామర్థ్యానికి నిదర్శ నంగా భావిస్తున్నాం. తెలుగు రాష్ట్రాల నుండి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫినిటీ లెర్న్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ శిక్షణ వల్ల మా లాంగ్‌టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. నీట్-2026కి సరికొత్త ఎఐ టెక్నాలజీతో నీట్ వైద్య లాంగ్‌టర్మ్ శిక్షణ ఇస్తు న్నట్లు, అందువల్లే నీట్ ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటు న్నారని వివరించారు. ఇటీవల విడుదలైన ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లోనూ శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటుకుంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఆమె అభినందించారు.

## దివ్యాంగులను వివాహం చేసుకుంటే రూ. లక్ష ఆర్థిక సహాయం

### సిఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** దివ్యాంగులు వివాహం చేసుకుంటే లక్ష రూపాయల ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి రేవంత్ ఉత్తర్వులు జారీ చేయ డంతో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో శనివారం సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. దివ్యాంగులు వివాహం చేసుకుంటే లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం జిఒ ఇచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తంచేస్తూ రేవంత్‌రెడ్డి ఫొటోకు పాలభిషేకం చేశారు.పాలాభిషే కం లో పాల్గొన్న భువనగిరి ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొని రేవంత్‌కు అనుకూలంగా నినాదలుచేసి స్వీట్లు పంచుకున్నారు.

## తెలుగు భాషకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వానికి ఆర్‌యుపిపిటిజి-1927 విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** తెలుగు భాషకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ (ఆర్‌యుపిపిటిజి)-1927 డిమాండ్ చేసింది. ఆర్‌యుపిపిటిజి-1927 రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో రాష్ట్ర అధ్య క్షుడు మహ్మద్ అబ్దుల్లా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ, కోశాధికారి నాగుల భిక్షపతి, ఉపాధ్యక్షురాలు పద్మజారాణి, అదనపు ప్రధాన కార్యదర్శి గంట్యాల ప్రసాద్, రాష్ట్ర బాధ్యులు శర్మ, లక్ష్మీనారాయణ తదితరులతోపాటు వివిధ జిల్లాల అధ్యక్షకార్యదర్శులు పాల్గొన్నారు. కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతి కృష్ణ తెలిపారు. తెలుగు భాషకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. భాషాపండితులకు పదోన్నతులు కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో ఇబిసి కమిషన్ ఏర్పాటు చేయాలి

### సిఎంకు వినతిపత్రం అందించిన రవీందర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈబిసి కమిషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఈబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి కోరారు. ఈమేరకు శనివారం ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం అందించారు. ఇబిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు, ఈబిసిల అభివృ ద్ధికి మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని సిఎంకు ఇచ్చిన లేఖలో కోరారు.

## సినీనటి కల్పికగణేశ్‌పై మరో కేసు నమోదు



నటి కల్పికాగణేశ్ (ఫైల్)

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** సినీనటి కల్పికగణేశ్‌పై మరో కేసు నమో దైంది. ఇన్‌స్టాలో అసభ్యపదజాలంతో కామెంటు పెట్టడంతో బాధితురాలు కీర్తన శనివారం హైదరాబాద్‌లోని సిసిఎస్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఆమె ఇన్‌బాక్సుకు పంపించిన కామెంట్లను స్క్రీన్‌షాట్ తీసి పోలీసులకు అందజేశారు. మానసికంగా వేధింపులకు పాల్పడుతుందని వివరించారు. గతంలో రెండు, మూడు సినిమాల్లో క్యారెక్టర్ పాత్రలుచేసి సెలబ్రెటీగా పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత ఆమెకు అవకాశాలు లేవని సమాచారం.

## రేపు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

### రెండేళ్ల ఫలితాలు వెల్లడించనున్న ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మే 22 నుంచి జూన్ 3 వరకు జరిగిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను రేపు(సోమవారం) విడుదల చేయనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆన్‌లైన్‌లో ఫలితాలను విడుదల చేయనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం మే 29 నుంచే ప్రారంభం కాగా.. రెండో విడత మూల్యాంకనం మే 31న ప్రారంభమైంది. మొదటి విడతలో మే 29 నుంచి సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్ మూల్యాంకనాన్ని ప్రారంభించగా.. రెండో విడతలో మే 31 నుంచి బొటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, కామర్స్, హిస్టరీ జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుంచి జూన్ 3 వరకు కొనసాగాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు .. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగాయి. మార్చిలో జరిగిన ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల్లో 2,89,907 మంది ఫీజు చెల్లించినట్టు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. అలాగే ఇంప్రూవ్‌మెంట్ కోసం 1,23,647 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు 90 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 10 నాటికే మూల్యాంకనం ప్రక్రియ ముగియగా.. అనంతరం ఇతర పనులను పూర్తి చేసి సోమవారం ఫలితాలను విడుదల ఇంటర్ బోర్డు విడుదల చేయనుంది.

# దేశంలోని ఒబిసిలంతా సంఘటితం కావాలి

### మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.నరహరి

### బిసిలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి: పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

### సమాజహితం కోసం ఒబిసిల పోరుబాట: ఎంపి ఈటల



ఒబిసిల పోరుబాటను ఆవిష్కరిస్తున్న ఈటల, మహేష్ కుమార్‌గౌడ్, నరహరి, దయాకర్, చక్రపాణి, చిరంజీవి, ప్రకాష్, వకుళాభరణం, శ్రీనివాస్‌గౌడ్, పూర్ణచంద్రరావు తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 14, ప్రభాతవార్త:** దేశంలోని ఒబిసిలంతా సంఘటితమై ఏకతాటిపై నిలబడి అధికారాన్ని చేజిక్కించుకోవాలని, ఆ తర్వాత సామాజిక న్యాయం దానంతట అదే జరుగుతుందని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఎఎస్ అధికారి పి.నరహరి పిలుపునిచ్చారు.

సామాజికంగా, ఆర్థికంగా కొంత లబ్ధి జరిగినా ఒబిసిలు రాజకీయంగా వెనుక బడే ఉన్నారని ఆవేదన వ్యక్త పరిచారు. శనివారం ఉదయం నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యా ల యంలో ప్రముఖ ఐఎ ఎస్ అధికారి నరహరి, హైకోర్టు న్యాయవాది పృథ్వీ రాజ్‌సింగ్‌లు రచిం చిన ఒబిసిల పోరుబాట పుస్తకాన్ని ముఖ్య అతి థులు విచ్చేసిన ఎంపి ఈటల రాజేందర్, పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, ఏఐ బీసీస్పీ జాతీయ కన్వీనర్, మాజీ డిజిపి డా. జె.పూర్ణచంద్రరావు, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్, టిజిఎండిసి చైర్మన్ అనిల్‌కుమార్, డా. వకుళా భరణం కృష్ణమోహన్‌రావు, ఘంటా చక్రపాణి, వి.ప్రకాష్, చిరంజీవులు, పూర్ణచంద్రరావు, జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులతో కలిసి ఒబిసిల పోరుబాట పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. దేశంలోని 80 కోట్ల ఒబిసిల ఆశ యాలు, ఆశలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై ఈ పుస్తకాన్ని వ్రాయాడం జరిగిందన్నారు. కేంద్రం జనగణనలో కులగణనపై నిర్ణయం తీసుకోవడం శుభపరిణామనని, కులగణన ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్లు పేర్కొన్నారు. జనాభా ప్రకారం బిసిలకు రాజకీయ రిజర్వే షన్లు అమలుచేస్తే అధికారంతోపాటు సామాజికన్యాయం సాధ్యమని స్పష్టం చేశారు. బిసిలంతా కులాలు పక్కనపెట్టి హక్కులు రాజ్యాధికారం కోసం ఉద్యమిం చాలని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. యువత పుస్తకాలు చదివి గత చరిత్ర తెలుసుకోవాలని, అప్పుడే భవిష్యత్తుకు ముందడుగు పడుతుందన్నారు. సమాజహితం కోరుతూ ఐఎఎస్ అధికారి నరహరి ఒబిసిల పోరుబాట పుస్తకం రాయడం హర్షదాయకమని, తెలంగాణ సమాజానికి ఈ పుస్తకం స్ఫూర్తి దాయకమన్నారు.

బిసిల్లో చైతన్యం, సామా జిక స్పృహ వచ్చినా తానున్నానంటూ భరోసా కల్పించే నాయకత్వం రావాలని ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యా ధికారం దక్కాలంటే ఉద్యమించాల్సి తరుణం ఆసన్న మైందని ఏఐబీఎస్పీ జాతీయ కన్వీనర్, మాజీ డిజిపి డా. జె.పూర్ణచంద్రరావు అభిప్రాయపడ్డారు. ఒబిసిల హక్కులు, సామాజిక న్యాయం, చైతన్యం, రాజ్యాంగ హామీలు వంటి అంశాలను ఈ పుస్తకంలో సమగ్రంగా ఆవిష్కరించారని, ముఖ్యంగా ఓబిసిలు ఎదుర్కొం టున్న సవాళ్లు, చేస్తున్న పోరాటాలు, సాధించిన విజయాలు అన్నింటినీ వివరించారని వక్తలు తమ ప్రసంగాల్లో విశదీకరించారు.

# అనంతపురంలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా

### యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలి: - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



యోగాలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, తదితరులు

**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలో దివ్యాంగులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. యోగాంధ్రలో భాగంగా అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్, తదితరులచేత యోగ మాస్టర్ ట్రైనర్స్ యోగాసనాలు వేయించారు. దివ్యాంగులు, పింఛన్ దారులు, వృద్ధులు ఏ విధంగా యోగా చేయాలన్నది యోగా మాస్టర్ ట్రైనర్లు ఆసనాలు వేసి చూపించారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ కూడా ఆసనాలు వేసి దివ్యాంగులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుగా పెట్టుకుందామన్నారు. ప్రతి ఒక్కరికి యోగా ఉపయోగంగా ఉంటుందన్నారు.

అనంతలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమం చక్కటి అవగాహనతో ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రస్థాయిలో కార్యక్రమాన్ని అనంతపురంలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగులు, వికలాంగులు, పింఛన్ దారులు మొత్తం 2300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. శిక్షణ ఇచ్చిన టీచర్లు, వెల్ఫేర్ అధికా రులు అందరూ పెద్ద ఎత్తున ఇక్కడ పాల్గొని విజయవంతం చేశారన్నారు. దివ్యాం గులు ఎవరెవరు ఎలాంటి ఆసనాలు చేయగలుగుతారో వాటిపై సూచనలు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 21న వరల్డ్ రికార్డ్ లో భాగంగా యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ముందస్తుగానే సన్నాహాలు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్ర మంలో ప్రతి పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా ఈరోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతర్జాతీ య యోగా దినోత్స వం సందర్భంగా 21వ తేదీన విశాఖపట్నంలో దాదాపు 3 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నాయుడు ఆదేశాల మేరకు కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు.

## 7,400కి పెరిగిన కరోనా కేసులు

### 24 గంటల్లోనే తొమ్మిది మంది మృతి



**న్యూఢిల్లీ, జూన్ 15:** దేశంలో కరోనా కేసులు మళ్లీపెరిగిపోతున్నాయి. దేశ వ్యాప్తంగా ఇప్పటివరకూ 7400 మందికి వైరస్ పాజిటివ్ నిర్ధారణ అయింది. 24 గంటల్లోనే 249 కొత్తకేసులు నమోదయ్యాయి. అలాగే తొమ్మిది మంది మృతి చెందారు. జనవరి నుంచి ఇప్పటి వరకూ భారత్‌లో 11,967 కేసులు నమోదు అయ్యాయి. అలాగే మొత్తం మరణాలు కూడా 87 నమోద యినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. కేరళ, మహారాష్ట్ర, రాజస్తాన్, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోనే కొవిడ్ వైరస్ కారణంగానే మృతి చెందినట్లు తెలింది. కొవిడ్‌తోపాటే ఇతరత్రా శారీరక రుగ్మతలు కూడా ఉన్నాయని, వయోభారం కూడా ఇందుకు తోడవుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. దేశంలో పెరుగుతున్న కొవిడ్‌కేసులు దృష్ట్యా ప్రజలు కరోనా ప్రామాణికాలు పాటించాలని ఆదేశాలు జారీచేసారు. మాస్క్‌ల ధారణ తప్పనిసరి చేస్తున్నట్లు వెల్లడించింది.

## సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు

### కెటిఆర్‌పై సైబర్‌క్రైం పిఎస్‌లో కేసు నమోదు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన అభియోగాలకు సంబంధించి మాజీ మంత్రి కెటిఆర్‌పై హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో శనివారం నాడు కేసు నమోదయ్యింది. కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి బల్మూరి వెంకట్ చేసిన ఫిర్యాదు మేరకు కెటిఆర్‌పై బిఎన్ఎస్ సెక్షన్ 353 (2), 352 కింద కేసు నమోదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ ఘోష్ కమిషన్ ఎదుట కెసిఆర్ హాజరైన సమయంలో సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కెటిఆర్ మీడియా సమావేశంలో అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడం సరికా దని ఆయన తెలిపారు. కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, శాంతికి భంగం కలిగించే ప్రమాదం వుందని బల్మూరి వెంకట్ తన ఫిర్యాదులో తెలిపారు. తన ఫిర్యాదుకు బలం చేకూరేలా సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులను వెంకట్ ఆధారాలుగా పోలీసులకు సమర్పించారు.

## నూనె శ్రీధర్‌ను కస్టడీ కోరుతూ

## కోర్టులో ఎసిబి పిటిషన్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను కస్టడీలోకి తీసుకుని విచారించాలని ఎసిబి అధికారులు నిర్ణయించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నీటి పారుదల శాఖలో పనిచేస్తున్న శ్రీధర్ వద్ద 200 కోట్ల రూపాయలకుపైగా ఆస్తులు లభించడం తెలిసిందే. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇతనికి స్థిరచరాస్తులతోపాటు భారీగా నగలు ఉండడం ఎసిబి అధికారులను షాక్‌కు గురిచేసింది. ఈ కేసులో శ్రీధర్‌ను అరెస్టు చేసి నిబంధనల మేరకు రిమాండుకు పంపిన ఎసిబి అధికారులు అత ని గోల్‌మాల్ వ్యవహారాలపై మరింత లోతుగా విచారించేందుకు వీలుగా వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు నిర్ణయించారు. సోమవారం ఈ పిటిషన్ దాఖలుచేసే వీలుంది.

## రూ. 4 వేల కోట్ల రుణానికి ఇండెంట్

### 17న సెక్యూరిటీ బాండ్ల వేలంలో సేకరణ

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మరో రూ.4,000 కోట్ల రుణాన్ని సమీకరించేందుకు ఇండెంట్ పెట్టింది. రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో ఈ నెల 17న నిర్వహించే బహిరంగ వేలంలో అప్పు తీసుకునేందుకు ఇండెంట్ పెట్టింది. ఇందుకు గాను నాలుగు ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. వీటిలో 33 ఏండ్ల కాలానికి రూ.1,000 కోట్లు, 34 ఏండ్ల కాలానికి మరో రూ.1,000 కోట్లు, 35 ఏండ్ల కాలానికి ఇంకో రూ.1,000 కోట్లు, 36 ఏండ్ల కాల పరిమితితో మరోసారి రూ.1000 కోట్లు తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్లు పెట్టినట్టు రిజర్వు బ్యాంకు వెల్లడించింది. ఇక ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ రూ.14 వేల కోట్ల రుణం కోసం రిజర్వ్ బ్యాంక్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించింది. కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద రూ.64,539 కోట్లు సమీకరిస్తామని 2025-26 వార్షిక అంచనా బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించింది.

## ప్రశాంతంగా ముగిసిన పిఇ సెట్ ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు

### 11 నుంచి 14 వరకు కొనసాగిన టెస్టులు

### 2,608 మందికిగాను 1,752 మంది హాజరు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో బిపిఇడి, డిపిఇడి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్(పిఈ) సెట్-2025కి సంబంధించిన ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 11 నుంచి 14 వరకు నిర్వహించినట్టు పిఈ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలను ఈ నెల 11 నుంచి 14 వరకు మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించినట్టు తెలిపారు. 11న 732 మందికిగాను 517 మంది హాజరయ్యారని అలాగే 12న 775 మందిగాను 515 మంది, 13న 535 మందిగానూ 323 మంది, చివరి రోజైన 14న 566 మందికిగానూ 397 మంది హాజరయ్యారు. మొత్తంగా 1507 మంది పురుషులకు గానూ 1032 మంది పరీక్షలకి హాజరుకాగా.. 1101 మంది మహిళలకు గానూ 720 మంది హాజరయ్యారు. పిఈ సెట్‌లో 2608 మంది ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలకు హాజరు కావల్సి ఉండగా.. 1752 మంది హాజరయ్యారు.

# అంతరిక్ష శక్తిగా ఎదిగిన భారత్

### వాయుసేన అత్యున్నత సామర్థ్యానికి 'సిందూర్' నిదర్శనం

### ఎయిర్ చీఫ్‌మార్షల్ ఎపి సింగ్

### దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ పెరేడ్



గౌరవవందనం స్వీకరిస్తున్న ఎయిర్ చీఫ్‌మార్షల్ ఎపి సింగ్

**హైదరాబాద్ (అల్వాల్), జూన్ 14, ప్రభాతవార్త:** శత్రువుపై కచ్చితమైన నిర్ణ యాత్మక దాడులకు ఆపరేషన్ సిందూర్ సజీవ సాక్ష్యమని భారతయ వాయుసేన చీఫ్ ఎయిర్‌మార్షల్ ఎపి సింగ్ పేర్కొన్నారు. సాంకేతికతతో కూడా వైమానిక యుద్ధంలో పూర్తిస్థాయిలో పైచేయి సాధించామని తెలిపారు. భవిష్యత్తు యుద్ధాల తీరుతెన్నులను విశ్లేషించుకుని ఆ దిశగా యువ అధికా రులు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం నగర శివారు దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో జరిగిన గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు వాయు చీఫ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. శిక్షణ పూర్తిచేసుకున్న 254 మంది ఫ్లైట్ కేడెట్స్ నుంచి ఆయన గౌరవవందన స్వీకరించి వింగ్స్ ప్రదానం చేశారు. వాయుసేనతోపాటుగా ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్ విభాగాలకు చెందిన అధికా రులు శిక్షణ పూర్తి చేశారు. వాయుసేన చీఫ్ ట్రైనింగ్ కమాండెంట్ ఎయిర్ మార్షల్ తేజిందర్‌సింగ్ యువ అధికారులుచే ప్రతిజ్ఞ చేయించారు, శిక్షణలో అసాధారణ ప్రతిభ కనపరిచిన ఫ్లయింగ్ విభాగానికి చెందిన ఫ్లయింగ్ రోహన్ కృష్ణమూర్తి రాష్ట్రపతి ఫ్లాక్‌తోపాటుగా స్వోర్డ్ ఆఫ్ హానర్‌ను అందుకున్నారు. పెరేడ్ సందర్భంగా నిర్వహించిన కవాతు, వైమానిక విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సిడబ్ల్యుసి బృందం

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాన్ని శనివారం కేంద్ర జలసంఘం బృందం సందర్శించింది. జలసంఘం సభ్యుడు యోగేష్ పైథాంకర్ చీఫ్ ఇంజనీర్ హెచ్ ఎస్ సెనేగర్, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ రమేష్ కుమార్లతో కూడిన బృందం ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతన్న తీరును పరిశీలించారు. పోలవరం ప్రాజెక్ట్ లో జరుగుతున్న డయాఫ్రమ్ వాల్, బాట్రస్ డామ్, గ్యాప్ 1 పనులు, ఎగువ, దిగువ కాఫర్ డామ్, స్పిల్ వే నిర్మాణం డిపిఆర్‌కు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అనే అంశాలను వారు మదింపు చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వంటి అంశాలపై కూడా వారు క్షేత్రస్థాయి ఇంజనీర్లతో చర్చించారు. బట్రస్ డామ్, డయాఫ్రమ్ వాల్ నిర్మాణ తీరు గురించి జలవనరుల శాఖ అధికారులు కేంద్ర బృందానికి వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులను వారు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనులు చేస్తున్నాయని జలవరుల శాఖ అధికారులు వివరించారు. ఈ బృందం వెంట పోలవరం ఇఎన్‌సి కే నరసింహమూర్తి, ఈఈలు డి శ్రీనివాస్, కే బాలకృష్ణ, డిఈలు అనీల్ కుమార్, శ్రీరాం పటేల్, మల్లికార్జున్, ఏఈఈలు అనీల్ కుమార్, పద్మ కుమార్, సురేష్, అరుణ్, కుమారస్వామి, పోలవరం ప్రాజెక్టు ఎం ఈ ఐ ఎల్ జిఎం గంగాధర్, డిజిఎం మురళి పమ్మి, పాండే, వెంకటేష్ ఉన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) ప్రచారం చేయాలని నిర్ణయించింది. మాదకద్రవ్యాల రహిత తెలంగాణను సృష్టించేదిశగా జరుగుతున్న కార్యక్రమంలో అసోసియేషన్ భాగస్వామ్యమైంది. ఇప్పటకే ఈ మాదకద్రవ్యాల ముప్పును ఎదుర్కోవడానికి ఆపరేషన్ సంకల్ప్ ప్రారంభించబడింది. ఈ ఆపరేషన్ సంకల్ప్‌లో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ భాగస్వామ్యమవుతోంది. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్, సివిల్ ఫోర్స్ ట్రస్టులతో కలిసి తెలంగాణ యాంటీనార్కోటిక్స్ బ్యూరో కలిసి ఇటీవలే అధికారి కంగా ఆపరేషన్ సంకల్ప్‌ను ప్రారంభించింది. మాదకద్రవ్యాల వియోగాన్ని ఎదుర్కోవడానికి యువతలో అవగాహనను వ్యాప్తి చేయడానికి రాష్ట్రం చేస్తున్న యత్నాల్లో అసోసియేషన్ తన వంతు సహకారాన్ని అందించనుంది.

## ఎయిరిండియా చరిత్రలోనే అత్యంత విషాదకర దుర్ఘటన

### టాటా సన్స్, ఎయిరిండియా ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్




**అహ్మదాబాద్, జూన్ 14:** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం టాటాస్ చరిత్రలోనే అత్యంత ఘోరమైన దుర్ఘటన అని టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేకరన్ ప్రకటించారు. ఈ క్షణంలో మేం అనుభవిస్తున్న దుఃఖాన్ని మాటల్లో వర్ణించలేమని ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు, గాయపడిన వారికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు, వారి కుటుంబాలకు తమ గ్రూప్ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. మేము ఈ గ్రూప్‌ను నమ్మకం, బాధ్యత పునాదులపై నిర్మించాం. ఇది చాలా కష్టమైన సమయం. కానీ, మా బాధ్యతగా బాధితులకు సహాయం చేయడం నుంచి మేం వెనక్కి తగ్గేది లేదు. ఈ నష్టాన్ని మేం భరిస్తాం. దీన్ని మేం ఎప్పటికీ మర్చిపోమని చంద్రశేఖరన్ స్పష్టం చేశారు. తక్షణ సహాయ చర్యగా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని టాటా గ్రూప్ ప్రకటించింది. ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన వారి వైద్య ఖర్చులను కూడా కంపెనీయే భరించనుంది. అలాగే ప్రమాదం వల్ల ధ్వంసం అయిన బీజే మెడికల్ కాలేజీలోని హాస్టల్ పునర్నిర్మాణానికి కూడా సహాయం అందించ నున్నట్లు తెలిపింది. వాస్తవాలు నిర్ధారించుకున్న తర్వాత ఈ విషాదం ఎలా జరిగిందనే దానిపై మేం పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తాం. ఎంతో మంది నమ్మకాన్ని చూరగొన్న గ్రూప్‌గా, ఎయిర్ ఇండియాను స్వాధీనం చేసుకున్నప్పుడు ప్రయాణికుల భద్రతకు భరోసా ఇవ్వడమే మా ప్రథమ ప్రాధాన్యత. అందులో ఎలాంటి రాజీ లేదని చంద్రశేఖరన్ తెలిపారు. ఈ ప్రమాదం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై విస్తృత తనిఖీలకు ఆదేశించింది. బాధిత కుటుంబాలకు సమాచారం అందించడానికి, సహాయం చేయడానికి ఎమర్జెన్సీ హాట్‌లైన్‌లు, సహాయక బృందాలను ఏర్పాటు చేసినట్లు టాటా గ్రూప్ వెల్లడించింది. దర్యాప్తు కొనసాగుతున్న తరుణంలో సంక్షోభ నిర్వహణలో కారుణ్యం, పారదర్శకతలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది.

## పాలస్తీనాపై ఇజ్రాయెల్ మారణహోమాన్ని వెంటనే ఆపాలి

### 19న పాలస్తీనా సంఘీభావ దినోత్సవం: వామపక్ష పార్టీల నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణ హోమాన్ని ఆపాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ నెల 19న పాలస్తీనా సంఘీభావ దినోత్సవాన్ని నిర్వహిం చాలని వామపక్ష పార్టీలు నిర్ణ యించాయి. శనివారం సిపిఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశానికి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అధ్యక్షత వహించగా.. సిపిఐ నుండి పశ్య పద్మ, సిపిఎం నుండి జూలకంటి రంగారెడ్డి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమెక్రసీ వేముల పల్లి వెంకట్రామయ్య, గోవర్దన్, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రమేష్‌రాజా, ఎస్‌యుసిఐ (సి) మురహరి పాల్గొన్నారు. సమావేశంలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని వామపక్ష పార్టీలు మీడియాకు ప్రకటన రూపంలో విడుదల చేశాయి. గత 20 నెలలుగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతూ, మారణహోమాన్ని సృష్టిస్తూ యుద్ధానికి పూనుకున్నదని వామపక్షాలు మండిపడ్డాయి. ఇప్పటికే దాదాపు 50వేల మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశాయి. మౌలిక సదు పాయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మహిళలు, పిల్లలు, శరణార్థుల ఆశ్ర యాలను లక్ష్యంగా చేసుకుని వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నదని.. కనీసం ఆహారాన్ని అందించడానికి కూడా ఆటంకాలు కల్పిస్తుందని మండిపడ్డాయి. ఐక్యరాజ్య సమితితో పాటు, ప్రపంచ వ్యాపితంగా ఈ దుశ్చర్యను వ్యతిరేకిస్తున్నా, అమెరికా దాని కొన్ని మిత్రదేశాల మద్ధతుతో ఇజ్రాయిల్ దాడులను కొనసాగిస్తుందని.. దాంతోపాటు ఇటీవల ఇరాన్‌పై కూడా యుద్ధాన్ని ప్రకటించి బీభత్సం సృష్టించిందని విమర్శించాయి. అంతర్జాతీయ చట్టం, మానవహక్కులు కాలరాస్తూ.. సృష్టిస్తున్న దురహంకార మారణ హోమ యుద్ధాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలి పాయి. భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలని, ఇజ్రా యెల్‌తో అన్ని సైనిక, భద్రతా సహకారాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశాయి. పాలస్తీనాకు సంఘీభావంగా కార్యక్రమాలు నిర్వహించాలని అఖిలభారత వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపు మేరకు వామ పక్ష పార్టీలు, ప్రపంచశాంతిని కోరుకునే ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల పిలుపు మేరకు దేశవ్యాపితంగా ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని శనివారం నిర్వ హించిన వామపక్ష పార్టీల సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్దఎత్తున పాల్గొని మద్దతు తెలియజేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

## నీట్-2025 ఫలితాల్లో రికార్డులతో కొనసాగిన నారాయణ విజయపరంపర!




### తెలుగు రాష్ట్రాల్లో 1 ర్యాంక్(ఓపెన్ కేటగిరీ)నారాయణ క్లాస్‌రూమ్ విద్యార్థిదే!

### ఆల్ కేటగిరిలో టాప్ 10లోపు 8 ర్యాంకులు నారాయణవే!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్13:** వైద్యవిద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2025 ఆలిండియా ఆల్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో మృణాల్ కిషోర్ ఝా(హెచ్‌టి నెం. 2313103182) 4వ ర్యాంక్, కేశవ్ మిట్టల్(హెచ్‌టినెం. 250410409767) 7వ ర్యాంక్, సౌమ్యశర్మ (హెచ్‌టి నెం. 250410231562) 14వ ర్యాంక్, కె.జీవన్ సాయికుమార్(హెచ్‌టినెం.250410773906) 18వ ర్యాంక్, రూపయన్ పాల్ (హెచ్‌టినెం. 2504100 13768) 20వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకున్నారు.

వీటితోపాటు 35,47,49,59, 66,70, 71,73,75,77,80,87,93,94,95 వంటి 100 లోపు22 ర్యాంకులు, 1000లోపు 85 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1,2,3,3,4,4,7,10 వంటి 10 లోపు 8 ర్యాంకులు,100 లోపు 65 ర్యాంకులు,1000 లోపు 216 ర్యాంకులు సాధింపజేసే సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డా.సి.సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా.పి.సింధూర నారాయణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఓపెన్ కేటగిరీల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించటం తెలుగు వారికి ఎంతో గర్వకారణమన్నారు.

విశిష్టమైన ప్రణాళికలతో రూపొందించిన స్టార్ సీఓ బ్యాచ్,ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకుల సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సీబీఎస్‌ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. సీబీఎస్‌ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా,ఫిజిక్స్ కెమిస్ట్రీలలో సిబీఎస్‌ఈ వారు తాయరు చేసే ప్రశ్నా పత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్స్ బేస్‌డ్ విద్యావిధానాన్ని పరిగణనలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు.

శరణినారాయణ మాట్లాడుతూ జాతీయ స్థాయి నీట్‌లో నారాయణ జైత్రయాత్ర నిర్విరామంగా కొనసాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. గత 46 సంవత్సరాలుగా పోటీ పరీక్షలన్నింటా విజయ ప్రస్థానాన్ని నారాయణ విద్యాసంస్థదే అని గుర్తు చేశారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు,అధ్యాపకులకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలియజేశారు.

## బహిరంగ ప్రదేశాల్లో ఫ్రీ వైఫై వాడడంపై పోలీసు హెచ్చరిక

### జాగ్రత్తలు తీసుకోకుంటే వ్యక్తిగత వివరాలు చోరీ

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లతో పాటు అనేక బహిరంగ ప్రదేశాలలో ఉచితంగా లభించే వైఫైని ప్రజలు ఎక్కువగా వాడుతుండడంపై తెలంగాణ పోలీసు శాఖ హెచ్చరికలు చేసింది. బహిరంగ ప్రదేశాలలో లభించే వైఫై వల్ల ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా వున్నాయని టి.పోలీ సు విభాగం పేర్కొంది. ఈ మేరకు శనివారం నాడు ఒక వీడియో విడుదల చేసిన పోలీసు శాఖ బహిరంగ ప్రదేశాలలో ఉచితంగా లభించే వైఫై వాడే సమయం లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత వివరాలు తస్కరించే ప్రమాదం వుందని వెల్లడించింది. ఫ్రీ వైఫై నెట్ వర్క్‌తో ఆన్లైన్ పేమె ంట్స్ చేయొద్దని పోలీసు శాఖ సూచించింది. జాగ్రత్తలు తీసుకోకుంటే లాగిన్ వివరాలతో పాటు బ్యాంక్ ఖాతా సమాచారం వంటి సున్నితమైన డేటా కోల్పోయే ప్రమాదం వుందని హెచ్చరించింది. ఇటీవల దేశవ్యాప్తంగా పలుచోట్ల సైబర్ నేరగాళ్లు ఫ్రీ వైఫై కేంద్రాల వద్ద కొందరి డేటా చోరీ చేసినట్లు ఫిర్యాదులు అందాయని టి.పోలీసు శాఖ పేర్కొంది.




## డ్రగ్ టెస్ట్ విషయంలో సిఎం చాలెంజ్‌పై కెటిఆర్ వెనక్కి ఎందుకెళ్లాడు?

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్,జూన్ 14,ప్రభాతవార్త:** డ్రగ్స్ కేసులో డ్రగ్ టెస్ట్ చేసుకోమని రేవంత్‌రెడ్డి ఆ రోజు ఛాలెంజ్ విసిరితే కేటిఆర్ ఎందుకు వెనక్కి పోయిండు అని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. గాంధీభవన్‌లో శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ట్విటర్ టిల్లు కేటిఆర్ కు ఇంగ్లీష్ ఫుల్, సబ్జెక్ట్ నిల్ అని ఎద్దేవా చేశారు. ఫార్ములా ఇ-కార్ రేసులో నోటీసులు ఇవ్వ డంతో ఫ్రస్టేషన్‌తో లై డిటెక్టర్ చేయించుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఛాలెంజ్ చేస్తున్నాడని అన్నారు. మీరు లై డిటెక్టర్ పెట్టుకుంటే కోర్టులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ఓవర్ యాక్షన్ తోనే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని విమర్శించారు. ఇ-కార్ రేసులో పాలనా అనుమ తులు లేకుండా 44 కోట్లు ఎట్లా తరలించారు అని ఎసిబి కెటిఆర్‌ను అడుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలు విచారణ చేయడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌ది కక్షసాధింపు రాజకీయాలు అని కేటిఆర్ అంటున్నారు కాంగ్రెస్ అలాంటి అనైతికంగా వ్యవహరించదు మాది ప్రజా పాలన అన్నారు. మొన్న మా నాన్న చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న కవిత నే తెలిపిందని మీ పాలన అలాంటి రుగ్మతలు ఉండేవని గుర్తుచేశారు. దేవాలయం లాంటి అసెంబ్లీకి ప్రతిపక్ష నాయకుడుగా రావాలనే ఆలోచన లేదని ప్రతిపక్షనే బాధ్యతలు మరిచారని ఆయన అన్నారు.

## మేడిగడ్డ ఎంపిక ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే

### మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 14 ప్రభాతవార్త:** తుమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే, ప్రజల్ని మోసం చేసినవారిని వదిలిపెట్టేది లేదని మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పిసి ఘోష్ కమిషన్ విచారణ పూర్తయినట్టు వార్తలు వచ్చాయని, కమిషన్ కాలపరిమితి పొడిగింపుల అనంతరం తుది విచారణ పూర్తయిందని, నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందించబోతున్నట్టు ప్రకటించారని అన్నారు. ఈ తుది విచారణలో పాల్గొన్న వారంతా "క్యాబినెట్ నిర్ణయమే" అంటుండటం గమనార్హం. సాంకేతిక విషయాలు తమకు తెలియవని, నిపుణుల సూచనల ప్రకారమే జరిగిందని పేర్కొన్నారు. ఇది పూర్తిగా క్యాబినెట్ ఉపసంఘం తీసుకున్న నిర్ణయం ఆధారంగా జరిగిందన్న వాదన వల్ల తప్పిదానికి బాధ్యత ఎవరిదన్నది ప్రజలకు స్పష్టంగా తెలియకుండానే మిగిలిపోతుందని అన్నారు. మధ్య మధ్యలో సిడబ్ల్యుసి పేరు ఎత్తుతూ తప్పించుకోవడానికి కబుర్లు చెప్పినట్టు కనిపిస్తుందని అన్నారు. చేసిన తప్పును అంగీకరించి ప్రజల ముందు బహిరంగంగా నివేదించి ఉంటే నైతికత కలిగిన నాయకత్వంగా గుర్తింపు పొందేది. కానీ 'అనారోగ్యం' అనే కారణంతో బహిరంగ విచారణకు రావడం మానుకుంటూ, ఏకాంతంగా మాట్లాడతాను అని చెప్పిన తీరు ప్రజల్లో అనుమానాలకే దారి తీస్తుందని అన్నారు. ఈ దశలో అసలు ఎవరు ఏం చెప్పాలనుకుంటున్నారు? ఏమి దాచాలనుకుంటున్నారు?కాళేశ్వరం పనులు ప్రారంభమైనప్పటి నుంచే సిఏజి వార్షిక నివేదికల ద్వారా ఈ ప్రాజెక్టు ఫీజబుల్ కాదని, వ్యయప్రయోజన సంబంధం లేదు అని, కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించారని స్పష్టంగా పేర్కొంటూ వచ్చిందని అన్నారు.

## సింగరేణిలో ప్రతీ అడుగు పచ్చదనం

### సంస్థ సిఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణిలో ప్రతీ అడుగు పచ్చదనం నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ తెలిపారు. హైదరాబాద్‌లోని సంస్థ ప్రధానకార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 675 హెక్టార్లలో 45 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. నీటి బిందువు జలసింధువులో భాగంగా 62 మినీ చెరువుల నిర్మాణంలో ఇప్పటికే 60 చెరువులు పూర్తయ్యాయని, మిగిలిన చెరువులు కూడా మరో వారం లోపు పూర్తి చేయాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా సమీప గ్రామాల్లో 43 చెరువుల్లో మట్టి పూడికలు తీయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. వీటిలో ఇప్పటికి కేవలం నాలుగు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే నాణ్యమైన బొగ్గు అందించడం కోసం ఇకపై సింగరేణి సంస్థ నుండి జి 14, జి 15 గ్రేడు గల బొగ్గు రవాణాను పూర్తిగా నిలిపివేయాలని, దానికి బదులు జి 13 గ్రేడ్ బొగ్గును సరఫరా చేయటానికి తగు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. చిన్న తరహా పరిశ్రమల సౌకర్యం కోసం హైదరాబాద్‌కు సమీపంలో ఒక బొగ్గు విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు.

## గృహరుణాల వడ్డీరేట్లు సవరించిన ఎస్‌బిఐ!

**న్యూఢిల్లీ, జూన్ 14:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంకు రుణగ్రహీతలకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఆర్బీఐ రెపోరేటును తగ్గించినేపత్యంలో హోమ్‌లోన్‌లపై వడ్డీని తగ్గించింది. బాహ్య బెంచ్‌మార్క్ ఆధారిత లెండింగ్‌రేట్(ఇబిఎల్ఆర్)రేటులో 50 బేసిస్‌పాయింట్లమేర కోతపెట్టింది. సవరించిన వడ్డీరేట్లు జూన్ 15నుంచి అమలులోకి రానున్నాయి. ఆర్‌బిఐ ప్రకటననేపథ్యంలో ఇప్పటికే పలు ప్రభుత్వ ప్రైవేటు రంగ బ్యాంకులు వడ్డీరేట్ల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించాయి. రిజర్వుబ్యాంకు తాజాగా 50 బేసిస్‌పాయింట్లు తగ్గించింది. దీనితో రెపోరేటు 5.50శాతానికి దిగివచ్చింది. ఈక్రమంలోనే రుణరేట్లను ఎస్బీఐ సవరించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ 8.65శాతం నుంచి 8.15శాతానికి తగ్గించింది.హోమ్‌లోన్, ఎంఎస్ఎంఇ, రిజర్వుబ్యాంకు సూచించిన కొన్ని రుణాలకు ఇబిఎల్ఆర్ వర్తిస్తుంది. రుణగ్రహీత సిబిల్ స్కోరు ఆధారంగా హోమ్‌లోన్ 7.50నుంచి 8.45శాతంమధ్య లభిస్తాయి. ఇప్పటికే రుణాలు తీసుకున్నవారితోపాటు కొత్తరుణాలుతీసుకునేవారికి కూడా ఈ తగ్గింపుప్రయోజనం ఉంటుంది. గృహరుణాలకు రెపోరేటును అనుసంధానంచేసేందుకు ఇబిఎల్ఆర్ విధానం 2019 అక్టోబరు ఒకటవతేదీనుంచి ఎస్‌బిఐ కొనసాగిస్తోంది.

# దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలం

## ఇజ్రాయెల్ రక్షణమంత్రి హెచ్చరిక

**టెల్‌అవీవ్, జూన్ 14:** ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్ అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు చేస్తోంది. తొలుత భారీసంఖ్యలో డ్రోన్లను టెల్ అవీవ్‌పైకి పంపిన టెహ్రాన్ ఆ తర్వాత వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఆగ్రహానికి గురైన ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ ఇరాన్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఇరాన్ తమ దేశంపై క్షిపణులను ప్రయోగించడం కొనసా గిస్తే టెహ్రాన్ తగలబడిపోతుందని హెచ్చరించారు. పౌర నివాసాలపై దాడులు చేసి వారికి హాని తలపెట్టాలని చూస్తే ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఖమేనీ తన చర్యలతో తన దేశంలోని ప్రజలను ప్రమాదం లోకి నెట్టేస్తున్నారని అన్నారు.

**టెహ్రాన్‌పై దాడులకు వైమానిక దళం సిద్ధం : ఐడీఎఫ్** ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై తిరిగి దాడులు చేయడానికి తమ దేశ వైమానిక దళం సిద్ధంగా ఉందని ఐడీఎఫ్ తెలిపింది. ఈ మేరకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్, ఇజ్రాయెల్ వైమానిక దళ చీఫ్ మేజర్ జనరల్ టోమర్ బార్ పరిస్థితులను అంచనా వేస్తున్నట్లు సమాచారం. కాగా టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ చేస్తున్న దాడుల్లో



ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

**అమెరికా, ఫ్రాన్స్, యుకె స్థావరాలపై దాడులు చేస్తాం : ఇరాన్:** తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యుకె, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే పశ్చిమాసియాలోని ఆయా దేశాల స్థావరాలను, నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. తమపై దాడులకు పాల్పడుతున్న టెల్‌అవీవ్‌కు వాషింగ్టన్ మద్దతునిస్తుందని ఇప్పటికే ఇరాన్ అధికారులు ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా అవన్నీ తప్పుడు ప్రచారాలని అగ్రరాజ్యం కొట్టిపడేసింది.

ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ గురువారం అర్థరాత్రి భీకరమైన దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలు కీలక మిలిటరీ అధికారులు, అణుశాస్త్రవేత్తలు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా భారీ దాడులకు దిగింది. శుక్రవారం అర్థరాత్రి టెల్‌అవీవ్, జెరూసలేం లక్ష్యంగా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఆయా ప్రాంతాల్లో డజన్ల కొద్దీ క్షిపణి దాడులు చేసింది. శనివారం ఇరుదేశాలు మళ్లీ ఒకదానిపై ఒకటి డ్రోన్లతో విరుచుకుపడ్డాయి.

**అయతుల్లా ఖమేనీ నివాస సమీపంలో వైమానిక దాడులు:** ఇజ్రా యెల్-ఇరాన్ మధ్య నెలకొన్న భీకర యుద్ధంలో పశ్చిమాసియా భగ్గుమంది. మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా శుక్రవారం రాత్రి ఇరు దేశాలు పరస్పర దాడులకు దిగాయి. ఈ క్రమంలో



ఓ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీఖమేనీ నివాస సమీపం లోనూ వైమానిక దాడులు జరిగినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. టెహ్రాన్‌లోని మోనిరియాలో ఈ వైమానిక దాడులు జరిగాయి. అక్కడే ఖమేనీ నివాసంతో పాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉంది. ఈ క్రమంలోనే అక్కడ దాడులు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. స్థానిక మీడియా దీనికి సంబంధించిన విడియోను విడుదల చేసింది.

**మిలిటరీ చీఫ్‌గా అమీర్ హతామీ:** ఇదిలా ఉండగా ఇరాన్ మిలిటరీ చీఫ్‌గా అమీర్ హతామీని నియమించినట్లు ఖమేనీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతి చెందిన విషయం తెలిసిందే. 2013 నుంచి 2023 వరకు హతామీ దేశ రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో గురువారం అర్థరాత్రి నుంచి ఇరాన్‌పై ఇజ్రాయెల్ పెద్దఎత్తున దాడులకు దిగింది. ఈ దాడిలో టెహ్రాన్ పలు కీలకమైన మిలిటరీ అధికారులను, అణుశాస్త్రవేత్తలను కోల్పోయింది. దీనికి టెహ్రాన్ ప్రతిదాడులను కూడా చేసింది. టెల్‌అవీవ్ చేసిన దాడుల్లో 78 మంది ఇరాన్ పౌరులు మృతి చెందగా, 329 మంది గాయపడ్డారు.



# అసోంలో ఉద్రిక్తత

## ధుబ్రిలో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు

**గువాహతి, జూన్ 14:** మతపరమైన ఉద్రిక్తతలు మరింతపెరగడంతో ధుబ్రి ప్రాంతంలో ఇప్పటి వరకూ 38 మందిని అరెస్టు చేసారని, పరిస్థితులను నియంత్రించేందుకు ఆప్రాంతంలో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు కూడా జారీచేసామని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ చెప్పారు. ఇప్పటికే ఆజిల్లా సీనియర్ ఎస్పీ నవీన్‌సింగ్‌ను బదలీచేసామని, హైలా కండి ఎస్ఎస్‌పి లీనా డోలేను ఆయన స్థానంలో నియమించినట్లు చెప్పారు. గొడ్డుమాంసం తల కనిపించిన వివాదానికి సంబంధించి ధుబ్రిలో తీవ్ర స్థాయిలో మతవిద్వేషాలు పెరిగిపోయాయి. ఈద్ సందర్భంగా గొడ్డుమాంసం గోవధ జరిగిందన్న అనుమానాలతో ఘర్షణలు చెలరేగాయి. మరుసటిరోజే ఒక దేవాలయం ముందు గోవు తలను ఉంచడంపై ఘర్షణలు పైకిలేచాయి. ఈనెల 9వ తేదీనుంచి నిషేధపుటుత్తర్వులు అమలులో ఉన్నాయని, మరుసటిరోజు సడలించామని, శాంతిభద్రతలు కొంతమేర మెరుగుపడినట్లు చెప్పారు. ధుబ్రి పర్యటనలో శర్మ మాట్లాడుతూ ఎక్కడయినా సరే నిందితులు ఆందోళన కారులు మళ్లీ ఘర్షణలకు పాల్పడితే కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు.

ధుబ్రిజిల్లా బంగ్లాదేశ్‌కు సరిహద్దులో ఉండటంతో ఘర్షణలకు ఎక్కువ అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు. నబిన్ బంగ్లా పేరిట ఒక సంస్థ ఇప్పటికే జిల్లాలో పోస్టర్లు వేసిందని, ధుబ్రి జిల్లాను బంగ్లాదేశ్‌లో విలీనంచేయాలని డిమాండ్‌తో ఈ పోస్టర్లు వెలిసాయన్నారు.

# చైనా పర్యటనకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,జూన్ 14:** చైనా భారత్‌ల మధ్య అన్ని రంగాల్లోను పరస్పర సహకారం మరింత పెంపొందించుకోవడంతోపాటు రక్షణరంగంలో మరింతగా బలపడేవిధంగా భారత్ ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులోభాగంగానే రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈనెల 24,25 తేదీల్లో చైనాలో పర్యటించనున్నారు. 2020లో తూర్పు లడక్‌లో తీవ్రస్థాయిలో జరిగిన సైనికప్రతిష్టంభన తర్వాత మొట్టమొదటిసారి ఉన్నతస్థాయి కేంద్ర మంత్రిత్వప్రతినిధి బృందం చైనాలో పర్యటిస్తోంది. షాంఘై సహకారసంస్థ రక్షణరంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు రాజ్‌నాథ్‌సింగ్ వెలుతున్నారు. ఇందులో భాగంగానే చైనా రక్షణమంత్రి అడ్మిరల్ డాంగ్‌ఝున్‌తో చర్చలు జరుపుతారు. గతంలో రాజ్‌నాథ్ అడ్మిరల్ డాంగ్‌ను వియంటియేన్ లావో పిడిఆర్‌లో కలుసుకున్నారు. గత ఏడాది నవంబరులో ఆసియా రక్షణ మంత్రుల సమావేశంలో లావోపిడిఆర్‌లోనే వీరిమధ్య చర్చలుజరిగాయి. గత ఏడాది అక్టోబరులో ప్రధాని నరేంద్రమోడీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన




అవగాహన భేటీ అనంతరం ఈ బంధం మరింత బలపడుతుందని రక్షణరంగ నిపుణులు పేర్కొంటున్నారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చైనా ఉపవిదేశాంగమంత్రి సన్ వీడాంగ్‌తో చర్చలుజరిపారు. రెండువైపులా కూడా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టంచేసుకోవాలనే నిర్ణయాన్ని వెల్లడించారు. ప్రజామోద యోగ్యమైన సంబంధాలు మరింత పటిష్టంచేసుకోవాలని ఈ భేటీలోనే ఇరుదేశాలు నిర్ణయించాయి. ఇందుకు తోడు ఎస్‌సిఒ సదస్సుకు వెళుతున్న రాజ్‌నాథ్ పర్యటనతో ఈ బంధం మరింత బలపడుతుందని అంచనా.

# యేళ్లతరబడి చేసిన గూఢచర్యంతోనే విజయం

## అణుస్థావరాలు, శాస్త్రవేత్తల హత్యలపై ఇజ్రాయెల్ సైన్యం

**జెరూసెలెం, జూన్ 14:** ఇరాన్ అణు కార్యక్రమానికి చెందిన కీలక వ్యక్తులపై ఇజ్రాయెల్ ఏళ్ల తరబడి రహస్యంగా నిఘా పెట్టింది. డజన్ల కొద్దీ ఇంటెలిజెన్స్ పరిశోధకులు అత్యంత రహస్యంగా సాగించిన ఈ ఆపరేషన్‌లో భాగంగా, ఇరాన్ అణు శాస్త్రవేత్తలను ట్రాక్ చేసి, వారిలో తొమ్మిది మందిని హతమార్చినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) శనివారం ప్రకటించింది. ఇరాన్ అణు కార్యక్రమం లక్ష్యంగా శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభించిన సైనిక చర్య తొలి దశలోనే ఈ కీలక విజయం సాధించినట్లు వెల్లడించింది. ఈ ఆపరేషన్ వివరాలను వెల్లడిస్తూ, ఇరాన్ అణు ఆశయాలకు ఇది చాలా పెద్ద దెబ్బ అని ఐడీఎఫ్ వివరించింది. హతమైన తొమ్మిది మంది శాస్త్రవేత్తలు ఇరాన్ అణుబాంబు తయారీలో అత్యంత కీలక పాత్ర పోషించారని,



చంపబడిన శాస్త్రవేత్తలు, నిపుణులు అందరూ ఇరాన్ అణు ప్రాజెక్టులో ముఖ్యమైన జ్ఞాన వనరులు. వీరికి అణ్వాయుధాల అభివృద్ధిలో దశాబ్దాల అనుభవం ఉందని సైన్యం తెలిపింది. ఈ దాడుల్లో మరణించిన వారిలో అణు ఇంజనీరింగ్ నిపుణుడు ఫెరీదూన్ అబ్బాసీ, భౌతిక శాస్త్రవేత్త మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, రసాయన ఇంజనీరింగ్ నిపుణుడు అక్బర్ మొతలేబి జాదే, మెటీరియల్స్ ఇంజనీరింగ్ నిపుణుడు సయీద్ బర్జీ, భౌతిక శాస్త్రవేత్త అమీర్ హసన్ ఫఖాహీ, రియాక్టర్ ఫిజిక్స్ నిపుణుడు అబ్ద్ అల్‌హమీద్ మినోషెహ్ర్, భౌతిక శాస్త్రవేత్త మన్సూర్ అస్గరీ, అణు ఇంజనీర్ అహ్మద్ రెజా జోల్ఫాఘరీ దర్యానీ, మెకానికల్ నిపుణుడు అలీ బఖౌయీ కతిరిమీ ఉన్నట్లు గుర్తించారు. వీరిలో చాలా మంది, 2020లో హత్యకు గురైన ఇరాన్ అణు ప్రాజెక్టు పితామహుడుగా పరిగణించబడే దివంగత అణు శాస్త్రవేత్త మొహ్సెన్ ఫక్రిజాదేకు వీరంతా వారసులని ఐడీఎఫ్ పేర్కొంది. శుక్రవారం ఉదయం టెహ్రాన్‌పై జరిపిన వైమానిక దాడుల్లో ఈ శాస్త్రవేత్తలను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఇదే దాడుల్లో ఆరుగురు ఉన్నత స్థాయి అధికారులతో సహా డజన్ల కొద్దీ సీనియర్ సైనిక కమాండర్లు కూడా మరణించినట్లు పేర్కొంది. ఇరాన్ అగ్రశ్రేణి అణు శాస్త్రవేత్తలపై ఏళ్ల తరబడి సాగించిన రహస్య గూఢచర్య సమాచార సేకరణ ఫలితంగానే ఈ దాడులు సాధ్యమయ్యాయని ఐడీఎఫ్ వెల్లడించింది. వర్గీకరించిన, రహస్య ఐడీఎఫ్ ప్రణాళికలో భాగంగా గత ఏడాది కాలంలో మరింత తీవ్రతరం చేసిన లోతైన ఇంటెలిజెన్స్ పరిశోధనల అనంతరమే ఈ శాస్త్రవేత్తల నిర్మూలన సాధ్యమైందని ఐడీఎఫ్ తెలిపింది. డజన్ల కొద్దీ ఇంటెలిజెన్స్ పరిశోధకులు ఇరాన్ అణు వ్యవస్థలోని కీలక వ్యక్తులను ట్రాక్ చేస్తూ సంవత్సరాల తరబడి ఈ రహస్య ఆపరేషన్‌పై పనిచేశారని పేర్కొంది.

# ఎయిరిండియా పరిహారం రూ.25 లక్షలు

## ఒక్కో ప్రయాణీకుడి కుటుంబానికి తక్షణ చెల్లింపులు

**న్యూఢిల్లీ,జూన్ 14:** అహ్మదాబాద్‌లో కుప్పకూలిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానంలో మృతులకు ఎయిరిండియా ప్రత్యేకించి 25 లక్షల రూపాయలు చొప్పున పరిహారం ప్రకటించింది. టాటాగ్రూప్ అందించే కోటిరూపాయల పరిహారానికి అదనంగా ఈ 25 లక్షలు చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మొత్తం తక్షణ ఉపశమనంగా చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. దీనితో ఇపుడు ప్రతి ప్యాసింజర్‌కుటుంబం 1.25 కోట్లపరిహారానికి అర్హులు అవుతారు. అయితే అంతర్జాతీయంగా మాంట్రియల్ ఒప్పందం మేరకు ఎయిరిండియా టాటాసన్స్‌కానీ మొత్తం 1.8 కోట్లరూపాయలమేర పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. స్పెషల్‌డ్రాయింగ్‌రైట్స్ ప్రకారంచూస్తే ఒక్కో ఎస్ఇడిఆర్‌రూ.120 వంతున లెక్కిస్తారు. ఈపరిహారం మొత్తం మృతిచెందిన ప్రతి ప్రయాణీకుడి కుటుంబానికి చెల్లిస్తారు. టాటాగ్రూప్ ఒక్కో మృతునికి రూ.కోటిరూపాయలుచొప్పున ప్రకటించింది. పరిహారం మొత్తం ఇపుడు 400 కోట్లు దాటుతుంది. అంతర్జాతీయ మాంట్రియల్ ఒప్పందం నరపకారంచూస్తే ఎయిర్‌ఇండియా 377 కోట్లు చెల్లించాలి. క్రూసిబ్బందిని కూడా కలుపుకుంటే పరిహారం మొత్తం 412 కోట్లు దాటుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. మృతుల కుటుంబాల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా ముందు ఈ పరిహారం ఎలాంటి జాపనయంలేకుండా చెల్లిస్తారు. అడ్వాన్సు చెల్లింపులు 16వేల ఎస్‌డిఆర్‌లు లేదా 18 లక్షలకు తగ్గకుండా ఒక్కో ప్రయాణీకుడి కుటుంబానికి చెల్లిస్తారు. కొనుగోలు సమయంలో విమానం ధరలు 125 మిలియన్ డాలర్లనుంచి 175 మిలియన్ డాలర్లవరకూ ఉంటుంది. భారత కరెన్సీలో చూస్తే 1040 కోట్లనుంచి 1450 కోట్లవరకూ ఉంటుందని అంచనా. ఎయిర్ ఇండియా ప్రస్తుతం 30 డ్రీమ్‌లైనర్లను నడుపుతోంది. 2012 నాటి విమానాలనుంచి ఆధునిక వెర్షన్లవరకూ అన్నింటినీ నడుపుతున్నట్లు



తేలింది. ఇపుడు విమానం పూర్తిగా ధ్వంసం కావడంతో సుమారు 130 మిలియన్ డాలర్లవరకూ నష్టం చేకూరింది. విమానం ఒక్కటే 80 మిలియన్ డాలర్లు అయితే ఆ విమానం కొనుగోలుకోసంచేసిన అప్పులు కూడా 50 మిలియన్ డాలర్లవరకూ ఉంటాయని బీమారంగ నిపుణులు చెపుతున్నారు.

**274కు పెరిగిన మృతులు:** ఎయిరిండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్‌ప్రమాదంలో మృతుల సంఖ్య మొత్తంగా 274కి పెరిగింది. వీరిలో 241 మంది విమానప్రయాణీకులు సిబ్బంది కాగా, నివాస సముదాయంలోని ప్రజలు కొందరు మరణించారు. రెండురోజులక్రితం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్‌నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం బిజె మెడికల్‌కళాశాల భవనంపై కూలిపోయిన సంగతి తెలిసిందే. దుర్ఘటన సమయంలో విమానంలో 230 మంది ప్రయాణీకులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్కడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. 241మంది చనిపోయారు. విమానం కూలిన ప్రాంతంలోని బిజె వైద్యకళాశాల మెడికోల వసతిగృహం సముదాయం ధ్వంసం అయింది. తొలుత 24 మంది మృతిచెందారు. ఇపుడు ఆసంఖ్య 33కి పెరిగింది. దీనితో ఈ దుర్ఘటనలో మొత్తం మృతుల సంఖ్య 274కి చేరింది.

# ఎయిర్ ఇండియా విమానాల్లో తనిఖీలు

## భద్రతా ఆడిట్ నిర్వహణకు ఆదేశం!

**న్యూఢిల్లీ, జూన్ 14:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైంది. ఎయిరిండియాకు చెందిన అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండిషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సిఇఒ సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారికి సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఎఐ-171 విమానం ఇటీవల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘానినగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

### ఇరాన్, ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో

# అంతర్జాతీయ విమానసర్వీసుల దారిమళ్లింపు

## సూచనలు జారీచేసిన ఇండిగో, ఎయిరిండియా

**న్యూఢిల్లీ,జూన్ 14:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్రమవుతున్న ఉద్రిక్తతలు విమాన ప్రయాణాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా ఇరాన్ తన గగనతలాన్ని మూసివేయడంతో పొరుగున ఉన్న కొన్ని ప్రాంతాలలో కూడా విమాన రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్‌కు చెందిన ప్రముఖ విమానయాన సంస్థలు ఎయిర్ ఇండియా, ఇండిగో తమ ప్రయాణికుల కోసం కీలకమైన సూచనలు జారీ చేశాయి. ఇరాన్ సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడం, దానికి ప్రతిగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడులకు దిగడంతో ఇరు దేశాల మధ్య సంఘర్షణ తీవ్రస్థాయికి చేరింది. ఫలితంగా ఇరాన్, ఇరాక్, జోర్డాన్, ఇజ్రాయెల్ మీదుగా ఉన్న గగనతలాలను మూసివేయాల్సి వచ్చింది. ఇది ఆసియా, యూరప్ మధ్య నడిచే కీలకమైన సుదూర విమాన మార్గాలను ప్రభావితం చేస్తోంది. దీంతో భారత్ నుంచి



పశ్చిమ దేశాలకు వెళ్లే విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా అమెరికా, ఉత్తర అమెరికా, యూరప్ వెళ్లే పలు విమానాలను ఎయిర్ ఇండియా దారి మళ్లించింది. గగనతల మూసివేత కారణంగా భద్రతా పరమైన ఆందోళనలతో విమానాలను దారి మళ్లించడం లేదా అవి బయలుదేరిన ప్రాంతానికే తిరిగి వచ్చే అవకాశం ఉందని తెలిపింది. లండన్ హీత్రో నుంచి ముంబయి వస్తున్న విమానాన్ని వియన్నాకు మళ్లించినట్లు సమాచారం. మరో వైపు, ఇండిగో కూడా ప్రయాణికులకు ఒక సూచన జారీ చేసింది. విమానాల మార్గాలను సర్దుబాటు చేయడం వల్ల ప్రయాణ సమయం పెరగవచ్చని, కొన్ని విమానాలు ఆలస్యం కావచ్చని పేర్కొంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ విమాన ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు విమానయాన సంస్థల వెబ్‌సైట్లు లేదా మొబైల్ యాప్‌లలో తనిఖీ చేసుకోవాలని రెండు సంస్థలూ కోరాయి. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, అవసరమైనప్పుడు తదుపరి సూచనలను జారీ చేస్తామని అధికారులు తెలిపారు. ముఖ్యంగా మధ్యప్రాచ్యం మీదుగా భారత్ నుంచి యూరప్ వెళ్లే ప్రయాణికులపై విమానాల దారి మళ్లింపు, ప్రయాణ సమయం పెరగడం వంటివి గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నాయి. ఉద్రిక్తతలు మరింత పెరిగితే, విమానయాన సంస్థలు, ప్రయాణికులు మరిన్ని అంతరాయాలకు సిద్ధంగా ఉండాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇరాన్‌ఇజ్రాయెల్ సంఘర్షణ విమాన ప్రయాణాలకు సవాళ్లను విసురుతుండగా ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి ఎయిర్ ఇండియా, ఇండిగో ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, తమ విమానయాన సంస్థల నుంచి వచ్చే తాజా సమాచారాన్ని గమనిస్తూ ఉండాలని సూచించాయి.

# విమాన దుర్ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్న కేంద్రమంత్రి

## నా తండ్రి ప్రమాదంలోనే మరణించారు: రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ, జూన్ 14:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌరవిమానయానశాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే అయిదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంతమంది



సభ్యులను బృందంలో చేరుస్తాం. ఘటనాస్థలిలో బ్లాక్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుంది. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించామని రామ్మో హన్ నాయుడు మీడియాకు తెలిపారు.

# మణిపూర్‌లో భారీగా ఆయుధాలు, సామాగ్రి రికవరీ

**ఇంపాల్,జూన్ 14:** మణిపూర్‌పోలీసులు, భద్రతా దళాలు సుమారుగా 300 తుపాకులు, భారీ ఎత్తున ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇంపాల్ లోయలోని ఐదు జిల్లాల్లో ఏకకాలంలో జరిపిన దాడులు, తనిఖీల్లో భారీ ఎత్తున మందుగుండు సామగ్రి లభించింది. మొత్తం 328 తుపాకులు రికవరీచేసారు. వీటిలో ఎస్ఎల్ఆర్ 151, ఇన్సాస్65 తుపా కులు, ఇతరత్రా 73, కార్బైన్లుఐదు, ఎంపి5 రైఫిల్స్ రెండు, ఎల్ఎంజి12, ఎకె సిరీస్ రైఫిల్స్ ఆరు, ఆమోఘ్ రైఫిల్స్ రెండు, మోర్టార్ ఒకటి, పిస్టళ్లు ఆరు, బ్యారెల్స్ రెండు, ఎఆర్15 తుపాకి ఒకటి ఫ్లేర్‌గన్స్ రెండు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర అదనపు డిజిపి లహరి దోర్జీ లాతో మాట్లాడుతూ ఇంటెలిజెన్స్ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి స్వాధీనం చేసుకోగలిగారన్నారు.

# మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఎన్ఐఎ విస్తృత సోదాలు!

**న్యూఢిల్లీ,జూన్ 14:** మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ దాడులు ముమ్మరం చేసింది. నిషేధితసంస్థ హిజబ్ ఉత్ తహ్రీర్(హెచ్‌యుటి) కార్యకలాపాలు ముమ్మరంగా సాగిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు ముమ్మరం చేసింది. అంతేకాకుండా ముస్లిం యువతను ఉగ్రవాదంవైపు మళ్లిస్తోందన్న ఆరోపణలున్నాయి. భోపాల్‌లోని రెండుప్రాంతాల్లోను, రాజస్థాన్‌లోని ఝలావార్‌లోను దాడులు నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఇలాంటి ఉగ్రకార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలను కట్టడిచేసే లక్ష్యంతోనే గతనెలలో కొన్ని అనుమానాస్పద సంస్థలపై కేసులు నమోదుచేసి దాడులు సోదాలు ప్రారంభించింది. భారత్‌లోప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని హింసద్వారా కూలదోయాలన్న బలమైన సిద్ధాంతంతో ఉగ్రవాదాన్ని విస్తృత ప్రచారం చేస్తున్న ఇలాంటి సంస్థలపైనే చర్యలు తీసుకునేందుకు ఎన్ఐఎకు ప్రత్యేక అధికారాలున్నాయి. షరియాలా అధ్వర్యంలోని ఇస్లామిక్ రాజ్య స్థాపన కావాలన్న ఉగ్రవాద సిద్ధాంతాలను సమూ లంగా నిర్మూలించే లక్ష్యంతో ఈ దాడులు జరుపుతున్నారు.

# ఉచిత ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్ 14:** ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఉపశమనం కలిగించింది. ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగించింది. ఈ ఉచిత సేవలకు వాస్తవానికి శనివారంతో గడువు ముగియాల్సి ఉండగా, దానిని మరో ఏడాది పాటు, అంటే 2026 జూన్ 14వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు యూఐడీఏఐ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఆధార్‌ను అప్‌డేట్‌గా ఉంచేందుకు డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని మరోసారి కల్పిస్తున్నామని, దీనివల్ల లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని యూఐడీఏఐ వెల్లడించింది. ఆధార్ కార్డులోని వివరాలను ఎప్పటికప్పుడు తాజాగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం గుర్తింపు ధృవీకరణ పత్రం (పీఓఐ), చిరునామా ధృవీకరణ పత్రం (పీఓఏ)లను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తోంది. వివాహం, ఉన్నత చదువులు లేదా ఉద్యోగ రీత్యా నివాసం మారిన వారికి ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే, ఆధార్ కార్డు పొంది పదేళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని యూఐడీఏఐ గతంలోనే స్పష్టం చేసింది. ఈ ఉచిత అప్‌డేట్ సేవలను 'మై ఆధార్' పోర్టల్ ద్వారా పొందవచ్చు. గతంలో ఆధార్ కేంద్రాలకు వెళ్లి వివరాలను మార్చుకోవాలంటే రూ. 50 రుసుము చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఎటువంటి ఖర్చు లేకుండానే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ముందుగా యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి, మీ ఆధార్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి లాగిన్ అయిన తర్వాత, మీ ప్రస్తుత వివరాలు తెరపై కనిపిస్తాయి. వాటిని ఒకసారి సరిచూసుకుని, ఏవైనా మార్పులు ఉంటే వాటిని సరిచేయాలి. లేదా అన్నీ సరిగ్గా ఉంటే, ఆ వివరాలను ధృవీకరించి 'నెక్స్ట్' బటన్‌పై క్లిక్ చేయాలి. ఆ




తర్వాత, అవసరమైన డాక్యుమెంట్లను డ్రాప్‌డౌన్ జాబితా నుంచి ఎంచుకోవాలి. వాటి స్కాన్ చేసిన కాపీలను అప్‌లోడ్ చేసి, 'సబ్మిట్' బటన్‌పై క్లిక్ చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మీకు 14 అంకెల 'అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్' (యూఆర్ఎన్) వస్తుంది. ఈ నంబర్‌తో మీ అప్లికేషన్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

# వద్దనుకున్న సీటే కాపాడింది

## బోయింగ్ 11ఎ సీటుపై ఆసక్తికర చర్చ

**అహ్మదాబాద్,జూన్ 14:** సాధారణంగా విమాన ప్రయాణాల్లో సౌకర్యవంతమైన సీటు కోసం అదనంగా డబ్బు చెల్లించడానికి కూడా ప్రయాణికులు సిద్ధపడతారు. బోయింగ్ విమానాల్లో ప్రయాణించే చాలా మంది 11ఏ సీటును అంతగా ఇష్టపడరు. అయితే, అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం ఈ సీటుపై ఉన్న అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేసింది. బోయింగ్ విమానాల్లో 11ఏ సీటును ఇష్టపడకపోవడానికి మూఢనమ్మకమేమీ కారణం కాదు ఈ సీటు విమానం బాడీకి పక్కనే ఉంటుంది కానీ విండో ఉండదు. సరిగ్గా దీని వెనక ఉండే 12ఏ సీటుకు విండో ఉంటుంది. బోయింగ్ 737, 787 వంటి విమానాల్లో క్యాబిన్ ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థకు సంబంధించిన డక్ట్ సరిగ్గా 11ఏ సీటు పక్కగా వెళ్తుంది. దీనివల్ల అక్కడ కిటికీ ఏర్పాటు చేయడానికి వీలుండదు. ఇది ఎమర్జెన్సీ మార్గం పక్కన ఉండే సీటే అయినప్పటికీ, ప్రయాణ సమయంలో చిన్న బ్యాగులను కాళ్ల దగ్గర ఉంచుకోవడానికి వీలుకాకపోవడం కూడా కొందరికి అసౌకర్యంగా అనిపిస్తుంది. వస్తువులు తీసుకోవడానికి పదేపదే లేచి నిలబడాల్సి వస్తుంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ప్రయాణికులు అందరూ మరణించినా 11ఏ సీటులో కూర్చున్న బ్రిటన్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేశ్ మాత్రమే అద్భుత రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు. దీనిపై విమానయాన విశ్లేషకుడు గై లీచ్ అభిప్రాయం ప్రకారం ప్రమాద సమయంలో 11ఏ సీటు విమానం నుంచి బయటకు విసిరేయబడి ఉండవచ్చని, అందుకే రమేశ్‌కు తీవ్ర గాయాలు కాలేదన్నారు.

ఈ ఘటనతో ఒకప్పుడు ఎవరూ వద్దనుకున్న 11ఏ సీటు, ఇప్పుడు ఒక అదృష్టానికి ప్రతీకగా మారిందనే చర్చ మొదలైంది.

ఆట

### ఆసియా జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో..

# ప్రణతికి కాంస్యం



**న్యూఢిల్లీ:** ఆసియా ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారతకు చెందిన ప్రణతి నాయక్ వాల్ట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది దక్షిణ కొరియాలోని జెచియోన్ జిమ్నాసియంలో శనివారం జరిగిన ఈ ఈవెంట్‌లో చైనాకు చెందిన యుహాన్ జాంగ్ మొదటి స్థానంలోను, వియత్నాంకు చెందిన న్గుయెన్ థి క్విన్హ్ రెండో స్థానంలో నిలిచింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రణతి అవరేజ్ మొత్తం 13.466 స్కోరు సాధించి మూడో ప్లేస్ దక్కించుకుంది. దీంతో ప్రణతికి ఆసియా ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మూడో కాంస్య పతకం లభించింది.ఈ పోటీలో ఉన్న మరో భారతీయ క్రీడాకారిణి ప్రొతిష్ఠ సమంత మొత్తం 13.016 స్కోరుతో నాల్గవ స్థానంలో నిలిచి పోడియం స్థానాలకు చేరుకోలేక పోయింది. కాగా ఈ ఈవెంట్‌లో ప్రణతి కాంస్య పతకాన్ని సాధించడంతో, కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పతకాలు సాధించిన భారతీయురాలిగా నిలిచింది. 2016 రియోడి జనీరో ఒలింపిక్స్ స్టార్ దీపా కర్మాకర్ రెండు పతకాలు గెలుచుకున్న రికార్డును అధిగమించింది. గత సంవత్సరం 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించలేక పోయిన ప్రణతి ఈ సంవత్సరం మంచి ఫామ్‌లో ఉంది. ఫిబ్రవరిలో టర్కీలోని అంటాల్యాలో జరిగిన 2025 ఎఫ్‌ఐజీ ప్రపంచ కప్‌లో ఆమె మూడవ స్థానంలో నిలిచింది.

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌గా దక్షిణాఫ్రికా

### 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2023-25 విజేతగా నిలిచింది. ఫైనల్‌లో ఆస్ట్రేలియా అందించిన 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన సౌతాఫ్రికా, ఎట్టకేలకు ఐసీసీ ట్రోఫీల్లో బ్యాడ్ లక్ ముద్రను చెరిపేసుకుంది. ఈ క్రమంలో తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్‌ను దక్షిణాఫ్రికా సొంతం చేసుకుంది. శనివారం సౌతాఫ్రికా డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో సౌతాఫ్రికా 27 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అంతకుముందు సౌతాఫ్రికా జట్టు 1998లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో 282 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. సఫారీ బ్యాటర్లలో ఐడెన్ మార్క్రమ్ (136) పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ టెంబా బవుమా (66) హాఫ్ సెంచరీ బాదగా, డేవిడ్ బెడింగ్ హామ్ (21 నాటౌట్) రాణించాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీశాడు. పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్‌లు చెరో ఓ వికెట్ తీశారు.

282 పరుగుల లక్ష్య ఛేదనలో మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా రెండు వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. మార్క్రమ్ (102), బవుమా(65) క్రీజులో ఉన్నారు. దక్షిణాఫ్రికా విజయానికి మరో 69 పరుగులు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో విజయమే లక్ష్యంగా నాలుగో రోజు ఆటను 213/2 స్కోరు వద్ద కొనసాగించిన దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓవర్ నైట్ స్కోరుకు మరో పరుగు మాత్రమే జత చేసిన కెప్టెన్ టెంబా బవుమా కమిన్స్ బౌలింగ్‌లో అలెక్స్ కేరీ క్యాచ్ అందుకోవడంతో పెవిలియన్‌కు చేరుకున్నాడు. జట్టు విజయానికి మరో 6 పరుగులు అవసరమైన దశలో మార్క్రమ్, హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ క్యాచ్ అందుకోవడంతో ఔట్ అయ్యాడు. మార్క్రమ్, డేవిడ్ బెడింగ్‌హామ్ జోడి ఐదో వికెట్‌కు 35 పరుగులు జోడించారు. వికెట్ కీపర్ కైల్ వెర్రెయిన్ (7 నాటౌట్) జతగా డేవిడ్ బెడింగ్‌హామ్ జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ఆ తరువాత దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్‌కు 74 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులకు ఆసీస్ ఆలౌట్ కాగా, సఫారీల ముందు 282 లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ఛేదించి డబ్ల్యూటీసీ విజేతగా నిలిచింది.

# మహిళల హాకీ ప్రో లీగ్‌లో ఆస్ట్రేలియా గెలుపు

### 2-3 తేడాతో భారత్ మహిళా జట్టు ఓటమి



న్యూఢిల్లీ: ఎన్ఐహెచ్ మహిళల ప్రో లీగ్‌లో భారత్ మహిళా హాకీ జట్టు ఓటమి పాలైంది. భారత్ జట్టు ఆస్ట్రేలియాపై ధైర్యంగా పోరాడినా ఫలితం లేకుండా పోయింది. ఈ లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 2-3 తేడాతో పరాజయం చెందింది. లండన్‌లో శనివారం జరిగిన మ్యాచ్‌లో కోర్ట్నీ స్కోనెల్ (16వ నిముషం), లెక్సీ పికరింగ్ (26వ నిముషం) ఫీల్డ్ గోల్స్, టాటమ్ స్టీవర్ట్ (35వ నిముషం) పెనాల్టీ స్ట్రోక్ కన్వర్షన్ ద్వారా ఆస్ట్రేలియా 3-0 ఆధిక్యంలో నిలిచింది. అయితే దీపిక, నేహా రెండు పెనాల్టీ కార్నర్ గోల్స్ చేయడం ద్వారా ఎండ్స్ మారిన తర్వాత భారత్ తిరిగి పుంజుకుంది. భారత్ ప్లేయర్లు ప్రారంభంలోనే గోల్స్ మార్చిడికి ప్రయత్నించినప్పటికీ దృఢమైన ఆస్ట్రేలియన్ రక్షణను ఛేదించడంలో విఫలమైంది. 9వ నిముషంలో ఆస్ట్రేలియాకు తొలి పెనాల్టీ కార్నర్ లభించినా, కానీ భారత్ దాన్ని గట్టిగా అడ్డుకుంది. 13వ నిముషంలో ఆస్ట్రేలియా కీపర్ అలీషా పవర్ చేసిన అద్భుతమైన డబుల్ సేవ్ ద్వారా భారత్ గోల్ చేయడంలో వెనుకబడింది. రెండవ క్వార్టర్ ప్రారంభమైన ఒక నిముషంలో భారత్ చేసిన డిఫెన్సివ్ లాప్ తర్వాత స్కోనెల్ గోల్ చేశాడు. 6 నిముషాల తర్వాత పికరింగ్ గోల్ చేయడంతో ఆసిస్ ఆధిక్యం రెట్టింపైంది. మొదటి, రెండు క్వార్టర్లలో ఆసిస్ 2-0తో ఆధిక్యాన్ని పొందింది. మూడో క్వార్టర్ ప్రారంభమైన 5 నిముషాల్లో ఆస్ట్రేలియా పెనాల్టీ కార్నర్‌ను సాధించడంతో స్కోరు 3-0కు చేరింది. అయితే చివరి క్వార్టర్‌లో భారత్‌కు చెందిన దీపిక ఆస్ట్రేలియాపై తీవ్రంగా వత్తిడి తెచ్చి, వారి మొదటి పెనాల్టీ కార్నర్ నుండి ఆధిక్యాన్ని తగ్గించింది. చివరిగా గోల్ చేసిన 8 నిముషాల తర్వాత భారత్‌కు మరో పెనాల్టీ కార్నర్ లభించడంతో 3-2కు స్కోరు చేసింది. ఈసారి నేహా రీబౌండ్ ద్వారా గోల్ చేసింది. సమయానికి 2 నిముషాల ముందు పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్‌ను సమం చేసే గొప్ప అవకాశం వచ్చినా భారత్ దాన్ని వృధా చేసుకుంది.

### పురుషుల హాకీ ప్రో లీగ్‌లో వరుసగా ఐదోసారి

# భారత్ ఓటమి

### 2-3 తేడాతో ఆస్ట్రేలియా గెలుపు



**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్ 2024-25 యూరోపియన్ లెగ్ తొలి మ్యాచ్‌లో వరుసగా ఐదోసారి భారత్ ఓటమి చెందింది. బెల్జియంలోని అంట్వెర్ప్ వేదికగా శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ పురుషుల జట్టు 2-3 తేడాతో తన చిరకాల ప్రత్యర్థి ఆస్ట్రేలియా చేతిలో పరాభం చెందింది. అంతకు ముందు వరుసగా నాలుగు పరాజయాలు మూటగట్టుకున్న టీమిండియా తాజాగా మరోసారి ఓటమి పాలైంది. మ్యాచ్ ప్రారంభంలో ఆస్ట్రేలియామొదటి 5 నిమిషాల్లోనే ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.మొదటిక్వార్టర్‌లో ఆస్ట్రేలియా దూకుడుగా కనిపించినప్పటికీ, భారత డిఫెన్స్ మంచి మ్యాన్‌మార్కింగ్‌ను ప్రదర్శించి, ప్రత్యర్థికి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. 8వ నిముషంలో 1-0తో భారత్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. రెండు జట్ల నుండి ఎండ్ టు ఎండ్ దాడితో భారత్ స్వల్ప ఆధిక్యంతో మొదటి అర్ధభాగం ముగిసింది. 35వ నిముషంలో అభిషేక్ బ్రేస్ గోల్స్‌తో భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేయడంతో 2-0 స్కోరు నమోదైంది. అయితే 42వ నిముషంలో నాథన్ ఎఫ్రామస్ సులభంగా గోల్ చేసి లోటును 1కి తగ్గించడంతో మూడో క్వార్టర్ ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 2-1కి చేరుకుంది. 55వ నిముషంలో జో రింటాలా సూరజ్‌పై శక్తివంతమైన డ్రాగ్‌ఫ్లిక్ కొట్టడంతో ఆస్ట్రేలియా తన ఆరో ప్రయత్నంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చుకోవడంతో స్కోరు 2-2తో సమమైంది. ఇదే స్ఫూర్తితో 60వ నిముషంలో హేవార్డ్ పెనాల్టీ కార్నర్‌లో టామ్ క్రెయింగ్ చైసిన కీలకమైన డిఫ్లెక్షన్ సూరజ్ కార్కెరాను ఔట్ చేసి, చివరి నిముషంలో ఆస్ట్రేలియాకు 2-3తో ఆధిక్యాన్ని అందించాడు.

# తొలిసారి జైపూర్ విజయం

### 8-7 తేడాతో ఢిల్లీ ఓటమి.. హైదరాబాద్ అమ్మాయి శ్రీజ అద్భుత ప్రదర్శన



**న్యూఢిల్లీ:** దబాంగ్ ఢిల్లీని ఓడించి జైపూర్ పేట్రియాట్స్ తొలిసారిగా అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ గ్రాండ్ ఫైనల్‌కు చేరుకుంది. శనివారం జరిగిన చివరి గేమ్‌లో హైదరాబాద్ అమ్మాయి అకుల శ్రీజ అద్భుతమైన ప్రదర్శన చేయడంతో జైపూర్ విజయం సాధించింది. భారత స్టార్ శ్రీజ తన అజేయంగా ఆటను కొనసాగించగా, రైజింగ్ స్టార్ యశాంష్ మాలిక్ ఢిల్లీ కెప్టెన్ సత్యన్ జ్ఞానశేఖరన్‌ను దెబ్బతీశాడు. ఫలితంగా జైపూర్ పేట్రియాట్స్ దబాంగ్ ఢిల్లీ టీటీసీపై 8-7 తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ సీజన్ 6 గ్రాండ్ ఫైనల్‌కు చేరుకుంది. కాగా యషాన్ష్ ఢిల్లీ కెప్టెన్ సత్యన్‌పై 2-1 తేడాతో విజయం సాధించి అతిపెద్ద సంచ లనాన్ని సృష్టించగా, శ్రీజ చివరి మ్యాచ్‌లో దియా చిటాలేపై స్వల్ప తేడాతో విజయాన్ని నమోదు చేసింది. సెమీఫైనల్‌లో జైపూర్ పేట్రియాట్స్ తొలి రౌండ్‌ను గెలుచుకుంది. కనక్ ఝా 2-1 తేడాతో ఇజాక్ క్వెక్‌పై విజయం సాధించి, తన తొలి రోజు ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నాడు. క్వెక్ తొలి ఆటను 11-7తో కైవసం చేసుకుని ఆరంభ వేగాన్ని నియంత్రించాడు. కానీ ఝా గోల్డెన్ పాయింట్‌లో ఫోర్‌హ్యాండ్ విజేతతో ఉత్కంఠభరితమైన రెండవ గేమ్‌ను సాధించి, నిర్ణయాత్మక ఆటను పూర్తి చేశాడు. ఫామ్‌లో ఉన్న బ్రిట్ ఈర్లాండ్ ఇచ్చిన బలమైన ఆరంభాన్ని అధిగమించి 2-1 తేడాతో గెలిచిన మరియా జియావో ద్వారా ఢిల్లీ త్వరగా సమం చేసింది. ఆ తర్వాత ఢిల్లీ ద్వయం సత్యన్ మరియు జియావో జీత్ చంద్ర మరియు ఈర్లాండ్‌లను ఓడించి తమ జట్టును ముందుకు తీసుకెళ్లే యత్నం చేశాడు. గోల్డెన్ పాయింట్‌పై గెలిచేందుకు ఓపెనర్‌లో మూడు గేమ్ పాయింట్లను సేవ్ చేసిన తర్వాత, రెండవ గేమ్‌లో మళ్ళీ వెనుకబడి 11-9 తేడాతో ఆ జట్టును కైవసం చేసుకున్నాడు. మూడవ గేమ్‌లో సత్యన్ 11-6 తేడాతో విజయం సాధించి, టైను 6-6తో సమం చేశాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో, దియా 1-5 తేడాతో వెనుకబడినప్పటికీ, శ్రీజ తొలి గేమ్‌ను 11-9 తేడాతో కైవసం చేసుకుంది. దబాంగ్ ఢిల్లీ టీటీసీ ఆశలు సజావుగా సాగుతుండగా, దియా 2వ గేమ్‌లో 11-6 తేడాతో బలమైన విజయం సాధించింది. చివరి గేమ్ హోరాహోరీగా సాగింది, ఇద్దరు ప్యాడర్లు 8-8తో సమంగా నిలిచారు, ఆ తర్వాత శ్రీజ జైపూర్‌ను ఫైనల్‌కు చేరుకునేలా చేసింది.

# తగ్గేదేలే అంటున్న పసిడి ధరలు..

**ముంబై, జూన్ 14:** ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల మధ్య బంగారం ధరలు పెరిగాయి. గత మూడు నాలుగు రోజులుగా ఎగబాకుతున్నాయి బంగారం ధరలు. శనివారం ధరలు కూడా పెరుగుతూనే ఉన్నాయి. జూన్ 13న ఉన్న ధరలతో పోలిస్తే జూన్ 14న ఉదయం6 గంటల సమయానికి దాదాపు తులం బంగారంపై ఏకంగా 2 వేల రూపాయలకునే పెరిగింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైనిక దాడి తర్వాత పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య దేశ రాజధానిలో బంగారం రూ.2,200 పెరిగి రికార్డు స్థాయిలో 10 గ్రాములకు రూ. 1,01,680కి చేరుకుంది. 10 గ్రాములకు రూ. లక్ష దాటిన తర్వాత ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, రాబోయే 12నెలల్లో బంగారం 1.25లక్షలకు పెరుగుతుందా లేదా అంతకంటే ఎక్కువ ఉంటుందా? 12 నెలల్లో బంగారం ధర ఎంత ఉంటుందో బులియన్ మార్కెట్ నిపుణుల ద్వారా తెలుసుకుందాం. దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధరలు చారిత్రాత్మక రికార్డును సృష్టించాయి. మొదటిసారిగా బంగారం 10 గ్రాములకు రూ.1,00,000 స్థాయిని దాటింది. ఇది ఇప్పటివరకు అత్యంత వేగవంతమైన,అతిపెద్ద పెరుగుదలగా పరిగణిస్తున్నారు నిపుణులు. ఈ పెరుగుదల వెనుక అంతర్జాతీయ పరిణామాలు, ఆర్థిక సూచికలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. ముఖ్యంగా ఇరాన్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి తర్వాత మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ మార్కెట్లలో చాలా అనిశ్చితి నెలకొంది. అటువంటి సమయాల్లో పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడి ఎంపికల వైపు మొగ్గ చూపుతారు.బంగారాన్ని ఎల్లప్పుడూ సురక్షితమైన స్వర్గ ధామంగా పరిగణిస్తారు. దీని కారణంగా బంగారం డిమాండ్‌లో అకస్మాత్తుగా పెరుగుదల కనిపించింది. ఇది ధరల పెరుగుదలకు దారితీసింది. దీనితో పాటు అమెరికాలో విడుదలైన తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు ఊహించిన దానికంటే తక్కువగా ఉన్నాయి. దీని వలన ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్తులో వడ్డీ రేట్లను తగ్గించవచ్చనే ఊహాగానాలు వచ్చాయి. వడ్డీ రేట్లలో కోత డాలర్‌ను బలహీనపరుస్తుంది.



# ఐఆర్‌సిటిసి ఖాతాకు ఆధార్ లింక్ చేయాల్సిందే..

**ముంబై, జూన్ 14:** మీరు ఐఆర్‌సిటిసి నుండి రైలు టిక్కెట్లు బుక్ చేసుకుంటే ఈ వార్త మీకు చాలా ముఖ్యమైనది. తత్కాల్ టికెట్ బుకింగ్ విషయంలో రైల్వేలు పెద్ద మార్పులు చేశాయి. రైల్వే ప్రతినిధి దిలీప్ కుమార్ మాట్లాడుతూ, ఇప్పుడు ఐఆర్‌సిటిసి ఖాతాను ఆధార్‌తో అనుసంధానించి ధృవీకరించిన ప్రయాణికులు మాత్రమే తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.జూలై 1, 2025 నుండి తత్కాల్ టిక్కెట్లను ఆధార్ ధృవీకరించబడిన ఖాతాల నుండి మాత్రమే బుక్ చేసుకోవచ్చు. జూలై 15 నుండి బుకింగ్ సమయంలో ఓటిపి ఆధారిత వ్యవస్థ అమలు చేస్తారు. మీ ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఒటిపిని సిస్టమ్‌లోకి నమోదు చేసినప్పుడు మాత్రమే టికెట్ బుక్ ఉత్పత్తి అవుతుంది. టికెట్ కౌంటర్లలో కూడా ఇదే ఒటిపి ధృవీకరణ వ్యవస్థ అమలు చేయనున్నారు. కౌంటర్ నుండి టికెట్ కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఒటిపి అందుతుంది. మీ ఆధార్ నంబర్‌ను మీ ఐఆర్‌సిటిసి ఖాతాకు ఎలా లింక్ చేయాలో దశలవారీగా తెలుసుకుందాం. ముందుగా ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ ఓపెన్ చేసి మీ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌ను నమోదు చేయడం ద్వారా లాగిన్ అవ్వండి. మీ ప్రొఫైల్ లేదా ఖాతా విభాగంలో మై అకౌంట్ ఆప్షన్‌ను ఎంచుకోండి. మై అకౌంట్‌లోకి వెళ్లి లింక్ యువర్ ఆధార్ లేదా ఆథంటికేట్ యూజర్ ఆప్షన్ పై క్లిక్ చేయండి. మీరు ఆధార్ నంబర్ లేదా వర్చువల్ ఐడి, పేరు (ఆధార్ లో ఉన్నట్లు) నమోదు చేయవలసిన చోట కొత్త పేజీ తెరుచుకుంటుంది. తత్కాల్ టికెట్ బుకింగ్ మరొక నియమం మార్చింది. ఎసి క్లాస్ బుకింగ్ ఉదయం 10 గంటలకు ప్రారంభమైతే, ఏ ఏజెంట్ కూడా మొదటి 30 నిమిషాలు (అంటే 10:00 నుండి 10:30 వరకు)టిక్కెట్లు బుక్ చేసుకోలేరు. ఈ సమయం సాధారణ ప్రయాణికులకు మాత్రమే. గతంలో ఈ సమయం 10 నిమిషాలు మాత్రమే ఉండేది. అదేవిధంగా ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే నాన్‌ఏసీ క్లాస్ బుకింగ్‌లో 11:00 నుండి 11:30 వరకు సమయం వ్యక్తిగత ప్రయాణికులకు మాత్రమే కేటాయిస్తారు. ఈ సమయంలో ఏజెంట్లు టిక్కెట్లు బుక్ చేసుకోలేరు.



# బంగారం బాటలోనే వెండి..

**ముంబై, జూన్ 14:** వెండి ధర ఇటీవల 13 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకుంది. 2025లో ఇప్పటివరకు పెట్టుబడిదారులకు ఊహించని రాబడిని అందించింది. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, సురకితమైన ఆకర్షణ, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు వంటి అనేక అంశాలు ఈ పెరుగుదలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో వెండి కొంతవరకు బంగారంతో పాటు సురక్షితమైన పెట్టుబడికి ఎంపికగా ఉంటుంది. ప్రస్తుతం బంగారం కూడా రికార్డు స్థాయికి చేరుకుంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష మార్కును తాకింది. ఇటీవల వెండి ధరల పెరుగుదల రిటైల్ పెట్టుబడిదారులను ఆకర్షించిందని, అలాగే వెండి నిధులలోకి పెట్టుబడులు పెరిగాయని నిపుణులు చెబుతున్నారు. సిల్వర్ ఈటీఎఫ్‌లు, సిల్వర్ ఎఫ్ఓఎఫ్‌లు వంటి నిధులు భౌతిక యాజమాన్యం లేకుండా వెండిలో పెట్టుబడి పెట్టడానికి అనుకూలమైన మార్గాన్ని అందిస్తున్నాయని చెబుతున్నారు. ముంబైలో వెండి ధర కిలోకు రూ.1,08,900గా ఉంది. గత రెండు వారాల్లో వెండి ధర దాదాపు 9శాతం పెరిగి, కిలోకు రూ.1 లక్ష నుంచి రూ.1.09 లక్షలకు చేరుకుంది. అలాగే వెండి ఫ్యూచర్స్ 36 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. ముఖ్యంగా సౌరశక్తి, ఎలక్ట్రానిక్స్‌లో బలమైన పారిశ్రామిక డిమాండ్, నిరంతర సరఫరా లోటు, ప్రపంచ అనిశ్చితుల మధ్య విలువైన లోహాల వైపు పెట్టుబడిదారుల మనోభావాలు మారడం వంటి అంశాల కలయిక వల్ల రేట్లు పెరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ కాలంలో పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ప్రస్తుత వెండి ధరలు 13 సంవత్సరాల గరిష్ట స్థాయిలో ఉన్నాయని ఈ స్థాయిల్లో పెట్టుబడి పెట్టడం వల్ల అవకాశా లు, నష్టాలు రెండూ ఉంటాయనే గమనించాలని సూచిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ వాతావరణం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డిమాండ్ సరఫరా పరిమితులు, పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, ద్రవ్యోల్బణ ఆందోళనలు, దీర్ఘకాలంలో వెండి ధరల పెరుగు దలకు మద్దతు ఇస్తాయని నిపుణులు చెబుతు న్నారు. అంచనాలు సాను కూలంగా ఉన్నా లాభాల విషయంలో జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని వివరిస్తున్నారు.



# మార్కెట్‌కు కొత్త 'ఇవి' స్కూటర్లు..


**ముంబై, జూన్ 14:** కొత్త ఎలక్ట్రిక్ స్టార్టప్‌లు మాత్రమే కాదు.. పెద్ద ఆటో కంపెనీలు కూడా కొత్త మోడళ్లతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో సందడి చేస్తున్నాయి. ఒకటి లేదా రెండు కాదు, నాలుగు కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు త్వరలో భారత మార్కెట్లోకి ప్రవేశించబోతున్నాయి. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతున్న నేపథ్యంలో కంపెనీలు సరికొత్త మోడళ్లతో ఈవీలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ఈ మోడల్స్ ఏవి, అవి ఎప్పుడు మార్కెట్లోకి విడుదల అవుతాయని తెలుసుకుందాం. హోండా తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను లాంచ్ చేసినప్పుడు సుజుకి ఎలా వెనుకబడి ఉంటుంది. అందుకే సుజుకి కూడా ఒక అడుగు ముందుకేసింది. ఇది కాకుండా ఈ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 71 కి.మీ. హీరో మోటోకార్ప్ ఈ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ వచ్చే నెల జూలై 1న లాంచ్ కానుంది. ఈ స్కూటర్‌ను చిన్న గినీగి డిస్‌ప్లే, 12 అంగుళాల చక్రాలతో లాంచ్ చేయవచ్చు. ఈ స్కూటర్ వి2 మోడల్ మాదిరిగానే బ్యాటరీ ఎంపికను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. కానీ ప్రస్తుతం కంపెనీ దీనిని ఎలాంటి వివరాలు ధృవీకరించలేదు. బజాజ్ చేతక్ చౌక వేరియంట్ నివేదికల ప్రకారం.. బజాజ్ త్వరలో భారత దేశంలో కస్టమర్ల కోసం సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ రాబోయే స్కూటర్ 3503 వేరియంట్ కంటే చౌకగా ఉండవచ్చు. ఈ కొత్త స్కూటర్ కంపెనీ బెస్ట్ సెల్లింగ్ వేరియంట్ అయిన చేతక్ 2903 ఆధారంగా ఉండవచ్చని తెలుస్తోంది. స్కూటర్ కస్టమర్లలో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు కంపెనీ ఈ మోడల్ కంటే చౌకైన స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ రాబోయే స్కూటర్ పేరు ఆర్బిటర్ కావచ్చు.



## వాణిజ్యం

# వరల్డ్ బిలియనీర్లలో రెండోస్థానం కోల్పోయిన జెఫ్ బెజోస్

**వాషింగ్టన్, జూన్ 14:** అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానాన్ని కోల్పోయారు. ఆ స్థానాన్ని ఒరాకిల్ సహ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ సొంతం చేసుకున్నారు. 243 బిలియన్ డాలర్ల సంపదతో ఎల్లిసన్ రెండో ధనవంతుడిగా నిలిచారు. ఈ విషయాన్ని ఫోర్బ్స్ వరల్డ్ బిలియనీర్స్ జాబితాలో తెలిపింది. మేతో ముగిసిన త్రైమాసికంలో ఒరాకిల్ అంచనాలను మించి ఆదాయం, లాభాలు సాధించింది. మెరుగైన వృద్ధిని సొంతం చేసుకుంది. దీంతో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి. గురువారం ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 13 శాతం పెరిగి, మొదటి సారిగా 200 డాలర్లకు చేరాయి. ఒక్క రోజులో ఎల్లిసన్ సంపద 26 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో ఆయన మొత్తం సంపద 243 బిలియన్ డాలర్లకు చేరింది. ఫోర్బ్స్ వరల్డ్ బిలియనీర్స్ జాబితా ప్రకారం.. బెజోస్ సంపద 228 బిలియన్ డాలర్లు, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సంపద 239 బిలియన్ డాలర్లుగా ఉంది. వీరిని అధిగమించి ఎల్లిసన్ రెండో స్థానం సొంతం చేసుకున్నారు. ఈ జాబితాలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 407 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.



# ఈక్విటీ మార్కెట్లో ఐపిఒల సందడి

**ముంబై, జూన్ 14:** దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల సందడి కొనసాగుతోంది. స్టాక్ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు వచ్చే వారంలో ఆరు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వస్తున్నాయి. ప్రధాన బోర్డు నుంచి ఒక కంపెనీ, ఎస్ఎంఈ విభాగం నుంచి ఐదు సంస్థలురానున్నాయి. ఇక ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఐదు కంపెనీలు వచ్చే వారంలో లిస్ట్ కానున్నాయి. అరిస్‌ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ ప్రధాన బోర్డు నుంచి అరిస్‌ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 18న ప్రారంభమైన 20న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.2102.22గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.499.60 కోట్లు సమీకరించాలని భావి స్తోంది. జేఎం ఫైనాన్షి యల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీ సెస్, నువామా వెల్త్ మేనేజ్ మెంట్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. పాటిల్ ఆటోమేషన్ ఎస్ఎంఈ విభాగం నుంచి పాటిల్ ఆటోమేషన్ ఐపీఓకు వస్తోంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.69.61 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ మొత్తం తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనుంది. 58 లక్షల షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.114-120గా నిర్ణయించారు. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 16న ప్రారంభమై 18న ముగియనుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.